

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం


విజయనగరం

శుక్రవారం 09-01-2026 పేజీలు : 20

# ఎంపీ సీటుపై మొదలైన రచ్చ?

2వ పేజీలో

➪ వచ్చే ఎన్నికలలో తానే పోటీ చేస్తానని ప్రకటించిన సిట్టింగ్ ఎంపీ శ్రీ భరత్ ➪ విశాఖ ఎంపీ సీటు పై గట్టి ప్రయత్నాలు చేస్తున్న బిజెపి నేత జివిఎల్ నరసింహరావు ?



➪ తాను కూడా రేసులో ఉన్నట్లు సూచాయగా తెలిసిన ఎమ్మెల్యే గంటా ?
➪ ఎంపీ సీటుపై పునరాలోచనలో జనసేన ! ➪ ఎంపీ సీటు చుట్టూ తిరుగుతున్న రాజకీయాలు ➪ కూటమి పెద్దలకు తప్పని తలపోటు!!




# విశాఖ అవినీతి కేసులకు మళ్లీ జీవం..!

➤ సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మళ్లీ పట్టాలెక్కనున్న దర్యాప్తు
➤ అవినీతి కేసులలో హైకోర్టు తీర్పు చెల్లదు ➤ స్పష్టం చేసిన సుప్రీంకోర్టు
➤ ఆరు నెలల్లో తుది నివేదికలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశాలు



6వ పేజీలో

## సాగర్ నగర్ లో ఇస్కాన్ మందిరం ఆధ్యాత్మిక శోభ

మహా సమ్మేళనంతో భక్తి పరవశమైన ప్రాంగణం



2వ పేజీలో

## ఆయుర్వేద కల్తీ మందుల పై వెలుగు చూస్తున్న నిజాలు..!

2వ పేజీలో

● బట్టబయలు చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు ● ఆయుష్ అధికారులు తనిఖీలు ● సుద్ద ముక్క పౌడర్ తో బాధితుల కు అమ్మకాలు ● నకిలీ మందుల మాఫియా పై పూర్తిస్థాయిలో నిఘా ● ఇప్పటికే ఐదుగురు సభ్యులను అరెస్టు చేసిన పోలీసులు



వైభవంగా ముగిసిన

## సింహాచలం 'రాపత్తు' ఉత్సవాలు

3 లో



# ఎంపీ సీటు పై మొదలైన రచ్చ ..!!

**(విశాఖపట్నం : మేజర్ న్యూస్)**

విశాఖ పార్లమెంటు స్థానంపై అప్పుడే రచ్చ మొదలైంది. కూటమి పార్టీలు ఈ సీటుపై దృష్టి సారించాయి. వచ్చే ఎన్నికలలో మళ్లీ తాను ఎంపీగా పోటీ చేస్తానని ఇప్పటికే సిట్టింగ్ ఎంపీ శ్రీ భరత్ ప్రకటించడం జరిగింది. అయితే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా సూచాయిగా ఆకాశం వస్తే తాను కూడా ఎంపీగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. మురపక్క బీజేపీ సీనియర్ నేత జివిఎల్ నరసింహారావు కూడా ఈ రేసులో ఉన్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం జనసేన పార్టీ కూడా విశాఖ ఎంపీ సీటు పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అయితే ఏపీలో భారతీయ జనతా పార్టీకి పట్టున్న ప్రాంతాల్లో విశాఖ ఒకటి అని చెప్పొచ్చు. మొన్నటి ఎన్నికల్లో విశాఖ పార్లమెంటు స్థానం పొత్తులో భాగంగా బిజెపికి కేటాయిస్తారని ప్రచారం నడిచిం. ముఖ్యంగా పార్టీ సీనియర్ నాయకుడు జీవీఎల్ నరసింహారావు పోటీ చేసేందుకు అన్ని రకాల సన్నాహాలు చేసుకున్నారు. దీంతో ఆయన ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడం ఖాయమని అంచనాలు వచ్చాయి. కానీ 2019లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీ భరత్ కు మరోసారి ఛాన్స్ కల్పించారు. బిజెపికి అనకాపల్లి పార్లమెంట్ స్థానాన్ని కేటాయించారు. కడప జిల్లాకు చెందిన సీఎం రమేష్ అక్కడ నుంచి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అయితే జివిఎల్ నరసింహారావు విశాఖపట్నం పార్లమెంట్ స్థానం విషయంలో పట్టువదలని విక్రమార్కుడిలా ప్రయత్నిస్తూనే ఉన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా సరే విశాఖ ఎంపీ సీటు సాధించి ఇక్కడ నుంచి పోటీ చేయాలన్నది ఆయన ఆలోచన. ఇప్పటికే క్షేత్రస్థాయిలో తన ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలుస్తుంది. వచ్చే ఎన్నికలలో మాత్రం ఈ సీటు కేటాయింపు పై కూటమి పార్టీలకు విషమ పరీక్షగా మారనుంది. రాజకీయాల్లోకి తొలి రోజుల్లో స్వాతంత్ర్య సమరయోధులు, అభ్యుదయవాదులు, పోరాట యోధులు వచ్చేవారు. విశాఖ పార్లమెంట్ సీటు విషయంలో కూడా అదే జరిగింది. అందుకే అప్పట్లో పార్టీలతో సంబంధం లేకుడా ఇండిపెండెంట్ అభ్యర్థులుగా బరిలో దిగి విజయాలు సాధించారు. అలా విజయాలు సాధించిన వారిలో లంక సుందరం, గాము మల్లుదొర, పీజీజీ రాజు, తెన్నేటి విశ్వనాథం, ద్రోణంరాజు సత్యనారాయణ, కొమ్మూరి అప్పలస్వామి, భాట్టం శ్రీరామమూర్తి వంటి వారు ఉన్నారు. 1952-1984 వరకు దాదాపు స్థానికులే విశాఖ ఎంపీ స్థానం నుంచి బరిలో దిగారు. ఆ తర్వాత నుంచి ఇక్కడ పరిస్థితి మారింది. ఎంవీవీఎస్ మూర్తి, ఉమా గజపతిరాజు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేసిన నేదురుమల్లి జనార్ధన రెడ్డి, పురంధేశ్వరి, కంభంపాటి హరిబాబు, ఎంవీవీ సత్యనారాయణ,శ్రీ భరత్ విశాఖ ఎంపీగా పోటీ చేసి గెలవడం జరిగింది.ప్రస్తుతం టిడిపి నుంచి శ్రీ భరత్ సిట్టింగ్ ఎంపీగా కొనసాగుతున్నారు.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కు విశాఖపట్నం ఎంతో కీలకంగా మారింది.ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖ పై అన్ని రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి,గత వైసిపి ప్రభుత్వం అయితే విశాఖపట్నం ఆర్థిక రాజధానిగా చేస్తున్నట్లు ప్రకటించడం కూడా జరిగింది.నేడు కూటమి ప్రభుత్వం కూడా విశాఖ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వస్తుంది.ఈ క్రమంలోనే విశాఖ ఎంపీ సీటు అన్ని పార్టీలకు చాలా కీలకమైంది.ఇక్కడ ఎంపీగా పోటీ చేయాలని చాలామంది అభ్యర్థులు తహతహలాడుతున్నారు. ఎంతో కష్టపడితే కానీ ఈ సీటు అనేది సాధారణంగా ఎవరికి దక్కే అవకాశం ఉండదు.గత ఎన్నికలలో మాత్రం బిజెపి సీనియర్ నాయకులు జివిఎల్ నరసింహారావు విశాఖ ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉన్నట్లు బాగా ప్రచారం జరిగింది.చాలాసార్లు మీడియా ముందు కూడా ఆయన అదే విషయాన్ని స్పష్టం చేశారు. తాను బిజెపి ఎంపీగా విశాఖ నుండి పోటీ చేస్తానని వెల్లడించారు. విశాఖలో ఉంటూ ఆయన విరివిగా చాలా కార్యక్రమాలలో పాల్గొంటూ ఉండేవారు. అటు పార్టీకి ఇటు ప్రజలకు అందుబాటులో ఉండేవారు. అయితే బిజెపి, టిడిపి, టిడిపి జనసేన పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికల బరిలోకి దిగాయి. పొత్తులో భాగంగా విశాఖ ఎంపీ సీటు టిడిపి అభ్యర్థి శ్రీ భరత్ కు కేటాయింపు జరిగింది. దీంతో బీజేపీ నేత జివిఎల్ నరసింహారావు ఆశలపై నీళు జల్లినట్లు అయ్యింది. శ్రీ భరత్ కూడా మెజార్టీ ఓట్లతో గెలుపొందడం జరిగింది. చేతుల వరకు వచ్చి ఎంపీ సీటు చేయి జారిపోవడంతో వచ్చే ఎన్నికలపై జీవీఎల్ నరసింహారావు ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో తన ప్రయత్నాలను కూడా మొదలుపెట్టారు. అయితే ఊహించని విధంగా టిడిపి ఎంపీ శ్రీ భరత్ తాను మళ్లీ విశాఖ నుంచి ఎంపీగా పోటీ చేసే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈసారి వెనక్కి తగ్గకుండా ఢిల్లీ పెద్దలను ఒప్పించి విశాఖ ఎంపీ సీటు దక్కించుకోవాలని చాలా గట్టిగా ప్రయత్నం చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఇదిలా ఉండగా భీమిలి ఎమ్మెల్యే కూడా ఈ రేసులోకి వచ్చారు. సిట్టింగ్ ఎంపీ శ్రీ భరత్ వచ్చే ఎన్నికలలో ఎంపీగా పోటీ చేయకుండా ఎమ్మెల్యేగా పోటీ చేస్తే మాత్రం తన కచ్చితంగా పోటీ చేస్తానని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. విశాఖ ఎంపీ సీటు ప్రాధాన్యత నేపథ్యంలో జనసేన పార్టీ కూడా దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈసారి పొత్తులో భాగంగా విశాఖ ఎంపీ సీటు తమ పార్టీకి కేటాయించాలని డిమాండ్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ఎంపీ సీటు చుట్టూ రాజకీయాలు తిరుగుతూ ఉండటంతో ప్రజలు మాత్రం అంతా ఆసక్తిగా గమనిస్తూ ఉన్నారు. అయితే వచ్చే ఎన్నికలకు చాలా సమయం ఉండటంతో అప్పటి పరిస్థితులు ఎలా ఉంటాయో ఎవరు స్పష్టంగా చెప్పలేరు. రాజకీయ సమీకరణలో భాగంగా కూటమి పార్టీ పెద్దలు అప్పటికప్పుడు ఎంపీ సీటు పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## ఆయుర్వేద కల్తీ మందుల పై వెలుగు చూస్తున్న నిజాలు..!



**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

విశాఖలో కల్తీ మందుల మాఫియా రెచ్చిపోతుంది. ప్రజల అవసరాలను అనుకూలంగా మార్చుకొని అడ్డగోలు వ్యాపారం చేస్తూ, భారీ మొత్తంలో అక్రమార్జన చేస్తుంది. ఈ మాఫియా నకిలీ ఆయుర్వేద మందులు అమ్ముతూ ప్రజలను మోసగిస్తుంది. జేబులు నింపుకుంటుంది. ఆయుర్వేద మూలికా వైద్యం పేరుతో కూడా ప్రజలు నెత్తిన శఠగోపం పెడుతున్నారు. వృద్ధులు, కీళ్ల నొప్పులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారిని టార్గెట్ చేస్తూ నకిలీ ఆయుర్వేద మందులను విక్రయిస్తున్నారు. బస్టాండ్లలో,జన సంవత్సరము ఎక్కువ ఉన్న ప్రాంతాలలో ఈ ముఠా సభ్యులు సంచారం చేస్తూ మాటల్లో మాట కలిపి మాయ చేసి ముంచేస్తున్నారు. ఇటువంటి రోగమైన నొప్పి లేకుండా నివారిస్తామని ప్రజలను నమ్మబలికి కల్తి మందులను అంటగడుతున్నారు. విశాఖ టాస్క్ ఫోర్స్ పోలీసులు తమకు అందిన సమాచారం మేరకు నిర్వహించిన నిర్వహించిన తనిఖీలలో ఆయుర్వేద నకిలీ మందులు విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టయింది.రామా టాకీస్ ప్రాంతంలో ప్రకృతి ఆయుర్వేద సెంటర్లో ఈ వ్యవహారం నడుస్తున్నట్లు గుర్తించడం జరిగింది. లైసెన్స్ లేకుండా నకిలీ తైలాలు, చూర్ణాలు, మూలికలతో వైద్యం నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ చేయడం జరిగింది. ఆరు నెలలలో పక్కా రిజల్ట్ వస్తుందని ప్రజలను మోసం చేసి బోల్తా కొట్టిస్తున్నారు. పైగా నయుం కాకపోతే 70 శాతం ఫీజు వాపస్ అంటూ ఆఫర్ ఇస్తున్నారు. టాస్క్ ఫోర్సు దాడులలో నకిలీ ఆయుర్వేద మందుల ముఠాకు చెందిన ఐదుగురిని అరెస్టు చేయడం జరిగింది. నిందితుల నుంచి భారీగా నకిలీ తైలాలు, చూర్ణాలు, మూలికలు పోలీసులు స్వాధీనం. ప్రధాన నిందితుడు సోమప్ప పై వేర్వేరు రాష్ట్రాలలో పలు కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించడం జరిగింది. ఈ ముఠా విక్రయిస్తున్న ఆయుర్వేద మందులు అన్ని చాక్ పౌడర్ లుగా పోలీసులు నిర్ధారించారు. ఈ ముఠా గుట్టు కరెక్ట్ కావడంతో పోలీసులు నగరంలో మరిన్ని దాడులు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. ప్రజలను మోసగిస్తూ వారికి నకిలీ మందులు అంటగడుతూ సొమ్ము చేసుకుంటున్న వారిపై ఉక్కు పాదం మోపేందుకు పోలీసులు సన్నద్ధమయ్యారు.

## పద్మనాభం లో కోడిపందాలు,పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

- **పద్మనాభం ప్రాంతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదు**
- **పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ శ్రీధర్**



**పద్మనాభం, జనవరి 08, మేజర్‌న్యూస్:** పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పద్మనాభం సర్కిల్ ఇన్స్పెక్టర్ సి హెచ్ శ్రీధర్ పందెం రాయులకు హెచ్చరికలు జారీ చేశారు.అంతేకాకుండా బహిరంగంగా పేకాట, గుల్లాట వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే ఉపేక్షించేది లేదని ఆయన పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా బహిరంగంగా మద్యం సేవించి, రోడ్లపై ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పద్మనాభం ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజలు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా మంచి వాతావరణం లో పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు. మద్యం సేవించి గోస్తనీ నదిలోకి, చుట్టుపక్కల ఉన్న బావిల లోకి స్నానానికి దిగకూడదని తెలిపారు. అంతేకాకుండా పద్మనాభం మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే సిపి ఆదేశాలు మేరకు పండగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా స్పెషల్ గా టీమ్ లు కూడా వేయడం జరిగిందని తెలియజేశారు.

## సాగర్ నగర్ లో ఇస్కాన్ మందిరం ఆధ్యాత్మిక శోభ



**సాగర్ నగర్, జనవరి 8, మేజర్‌న్యూస్:** విశాఖ సాగర్ నగర్ లో ఇస్కాన్ మందిరం ఆధ్యాత్మిక వైభవంతో వెలిగిపోయింది. ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక మహా సమ్మేళనం సందర్భంగా మందిర పరిసరాలు భక్తి వాతావరణంతో నిండిపోయాయి. గురువారం ఉత్సవ మూర్తులకు చేసిన ప్రత్యేక అలంకరణలు భక్తులను ఆకట్టుకుని, మందిరం అంతటా దివ్యశోభను సంతరించాయి. మందిరంలోని శ్రీ రాధాకృష్ణులు, సుభద్రా సమేత బలభద్రఉజగన్నాథస్వామి విగ్రహాలను పుష్పాలు, రంగురంగుల వస్త్రాలతో విశేషంగా అలంకరించారు. ఇస్కాన్ వ్యవస్థాపకులు భక్తివేదాంత స్వామి ప్రభుపాదుల విగ్రహాన్ని కూడా ఘనంగా అలంకరించగా, భక్తులు దర్శనానికి తరలివచ్చారు. ఉత్సవ మూర్తుల దర్శనంతో భక్తులు పరవశించగా, హరినామ సంకీర్తనలతో మందిరం మార్మోగింది. ఈ ఆధ్యాత్మిక మహా సమ్మేళనంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇస్కాన్ సంస్థల నిర్వాహకులు, సుమారు వంద మంది ఆధ్యాత్మిక గురువులు పాల్గొన్నారు. వారు భగవద్గీత, భాగవత తత్త్వాలపై ప్రవచనాలు అందిస్తూ, మానవ జీవితంలో భక్తి, శాంతి, సద్గుణాల ప్రాముఖ్యతను వివరించారు. భజనలు, కీర్తనలు, నామస్మరణ కార్యక్రమాలతో భక్తుల్లో ఆధ్యాత్మిక చైతన్యం వెల్లివిరిసింది. ఇస్కాన్ విశాఖ అధ్యక్షుడు సాంబాదాస్ మాట్లాడుతూ, సమాజంలో ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడమే ఈ మహా సమ్మేళన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా యువతలో సన్మార్గ భావన పెరుగుతుందని, ప్రజల జీవితాల్లో శాంతి, సమతుల్యత నెలకొంటుందని ఆయన పేర్కొన్నారు. భక్తుల భారీ హాజరుతో ఈ మహా సమ్మేళనం విజయవంతంగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు

# స్కూలు పిల్లల ప్రాణాలతో చెలగాటం..

● స్కూల్ పక్కనే భారీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ●ఆ పక్కనే డస్ట్ బిన్ ● తరచుగా ట్రాన్స్ఫార్మర్ పై మంటలు ? ● డస్ట్ బిన్ వల్ల వచ్చే దుర్వాసనతో ఇబ్బందులు ● అనారోగ్యం బారిన పడుతున్న విద్యార్థులు ● తగు చర్యలు తీసుకోవాలంటూ విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి








**పూర్ణమార్కెట్, జనవరి 8, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 24వ వార్డు, చెంగల రావు పేట లో గల శ్రీరామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. స్కూలు సమీపంలోనే ఓ భారీ ట్రాన్స్ఫార్మర్, అక్కడే ఉన్న పెద్ద డస్ట్ బిన్ వలన అక్కడ విద్యార్థులతోపాటు అధ్యాపకులు కూడా ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు విద్యాసంస్థల పుణ్యమా అని ప్రభుత్వ పాఠశాలలో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గుతూ వస్తూ ఉంది.గతంలో మూడంకెల దాటిన విద్యార్థుల సంఖ్య నేడు రెండు అంకెల వరకు చేరుకుంది. సుమారు 4మంది విద్యార్థులు అక్కడ ఉంటున్నారు. అలాగే అదే పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడీకి సుమారు 33 మంది చిన్నారులు వస్తున్నారు. పాఠశాల గోడకు సమీపంలో ఉన్న భారీ ట్రాన్స్ఫార్మర్ పై అప్పుడప్పుడు మంటలు చెలరేగుతూ వస్తూ ఉంటాయని స్థానికులు చెబుతున్నారు.ఏదైనా జరగరానిది జరిగితే ఆ పాఠశాలలో ఉన్న విద్యార్థుల పరిస్థితి ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. అలాగే స్కూలు గోడ పక్కనే ఒక పెద్ద డస్ట్ బిన్ జీవీఎంసీ సిబ్బంది ఉంచడంతో చుట్టుపక్కల ఉన్న వారందరూ అలాగే స్థానిక దుకాణదారులు తమ చెత్తను అంతే తీసుకెళ్లి ఆ డస్ట్ బిన్ లో వేస్తూ ఉండటం జరుగుతుంది. ఆ డస్ట్ బిన్ చెత్తతో పూర్తిగా నిండిన సరే ఆ చెత్తను అక్కడి నుంచి తొలగించకుండా జీవీఎంసీ సిబ్బంది అలాగే ఉంచేస్తున్నారు.దీంతో ఆ చుట్టూ దోమలతో పాటు ఈగలు వృద్ధి చెంది స్కూలు పిల్లలను భయానికి గురి చేస్తున్నాయి.ఇప్పటికే కొందరు విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు స్థానికులు చెబుతున్నారు.చాలాసార్లు అధ్యాపకులు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడ ఉన్న డస్ట్ బిన్ ని తీసి వేరే చోట పెట్టాలని అధికారులకు విన్నవించుకున్న సరే ఎవరూ పట్టించుకోలేదు. చెంగల రావు పేటలో గల ఆ స్కూలు రోడ్డులో మొత్తం మూడు డస్ట్ బిన్ లను జివిఎంసి సిబ్బంది ఏర్పాటు చేశారు.ఆ చివర క్యాటరింగ్ దుకాణం వద్ద అలాగే ఈ చివర జంక్షన్ లో అదేవిధంగా స్కూలు గోడ పక్కన ఈ డస్ట్ బిన్ లు ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఆ చివర ఈ చివర ఉన్న డస్ట్ బిన్లు జీవీఎంసీ సిబ్బంది తొలగించడం జరిగింది. అక్కడ స్థానికులు ఒత్తిడి మేరకు జీవీఎంసీ సిబ్బంది ఈ నిర్ణయం తీసుకున్నారు.కానీ స్కూల్ దగ్గర ఉన్న డస్ట్ బిన్ మాత్రం అక్కడి నుంచి తొలగించలేదు. ఎవరు కూడా గట్టిగా అడగకపోవడంతో దానిని అక్కడే ఉంచేశారు. అధ్యాపకులు అలాగే పిల్లల తల్లిదండ్రులు మాత్రం పలుమార్లు అధికారులకు అలాగే పారిశుధ్య సిబ్బందికి విన్నవించినప్పటికీ కూడా పట్టించుకోలేదు. క్కడ డస్ట్ బిన్ ఉండటంవల్ల ఆ చుట్టూ పరిసర ప్రాంతాలు దుర్గంధం వెదజల్లుతూ స్థానికులను కూడా ఇబ్బంది పెడుతూ ఉండటం జరుగుతుంది. ముఖ్యంగా పిల్లలపై ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంది. దుర్వాసన వలన అలాగే ఈగలు, దోమలు వృద్ధి చెందడం వలన అక్కడి విద్యార్థులు అనారోగ్యం బారిన పడుతున్నారు. పిల్లలను దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి సమస్య తలెత్తకుండా జీవీఎంసీ అధికారులు తక్షణమే స్కూల్ దగ్గర ఉంచిన డస్ట్ బిన్ అక్కడి నుంచి వేరే చోట తరలించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే అక్కడే ఉన్న భారీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వలన కూడా పిల్లలు ఒక ప్రమాదం పొంచి ఉందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా షార్ట్ సర్క్యూట్ జరిగి పెద్ద ప్రమాదం సంభవిస్తే పిల్లల ప్రాణాలకు ముప్పు రావచ్చు అని భయపడుతున్నారు. స్థానిక నాయకులు అలాగే ఆ వార్డు కార్పొరేటర్ దృష్టికి ఈ సమస్యలు వెళ్లినప్పటికీ కూడా ఆయన దీనిపై సీరియస్ గా స్పందించడం లేదని స్థానికులు అంటున్నారు. పిల్లల ప్రాణాల కోసం ఎవరు ఆలోచించడం లేదని పేర్కొంటున్నారు. ప్రభుత్వ స్కూలు కావడంతో, ఎవరు అడగరనే ఉద్దేశంతో అక్కడ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అలాగే డస్ట్ బిన్ పెట్టడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.

### కార్పొరేటర్ అలాగే అధికారులు తక్షణమే స్పందించాలి..

విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అలాగే డస్ట్ బిన్ వల్ల ఈ స్కూల్ విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని సోషల్ వర్కర్ సయ్యద్ సిద్ధిక్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్కూలు అధ్యాపకులు విద్యార్థులకు మంచి విద్య బోధన చేస్తున్నారని అయితే ఆ స్కూలు చుట్టూ ఉన్న వాతావరణం మాత్రం ఇబ్బందికరంగా ఉందని పేర్కొంటున్నారు. స్థానికులు అలాగే స్కూలు అధ్యాపకులు వాళ్ళు మార్లు ఎక్కడ ఉంచిన డస్ట్ బిన్ వేరే చోట తరలించాలని విజ్ఞప్తి చేసిన ఎవరు పట్టించుకోలేదని అన్నారు. చిన్నపిల్లల జీవితాలతో ఎవరు ఆటలాడవద్దని చెబుతున్నారు. స్థానిక కార్పొరేటర్ అలాగే జీవీఎంసీ అధికారులు తక్షణమే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.

# వైభవంగా ముగిసిన సింహాచలం 'రాపత్తు' ఉత్సవాలు

● భక్తి పరవశంలో సింహాచలం

● పరమపదవాసులు అలంకారంలో భక్తులకు అభయమిచ్చిన సింహాద్రి అప్పన్న



**సింహాచలం, జనవరి 8, మేజర్‌న్యూస్:** దక్షణ భారతదేశంలోని ప్రఖ్యాత పుణ్యక్షత్రం శ్రీ వరాహలక్ష్మ నరసింహ స్వామి వారి దేవస్థానం, సింహాచలంలో గత 10 రోజులుగా భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవంతో నిర్వహించిన 'రాపత్తు' అధ్యయనోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి.ఉత్సవాల చివరి రోజున స్వామివారు అత్యంత దివ్యమైన పరమపదవాసులు వైకుంఠ నాథుడు అలంకారంలో దర్శనమిచ్చి భక్తుల హృదయాలను పరవశింపజేశారు. రాపత్తు ఉత్సవాల ముగింపు వేళ సింహాద్రి ఆలయం భక్తి శోభతో నిండిపోయింది. ధూపదీపాల సువాసన, వేద మంత్రాల నినాదాలతో ఆలయ ప్రాంగణం పరమపదాన్ని తలపించేలా మారింది. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ గారి పర్యవేక్షణలో ప్రధాన అర్చకులు గోడవర్తి శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు మరియు అర్చక బృందం ఉత్సవమూర్తి శ్రీ గోవిందరాజ స్వామివారిని వైకుంఠాధిపతిగా అద్భుతంగా అలంకరించారు. సమస్త లోకాలకు పాలకుడైన పరమపద నాథుని దర్శనం లభించడం అపూర్వ భాగ్యమని భక్తులు భావించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల మధుర నాదాల నడుమ స్వామివారికి ధూపదీప నైవేద్యాలు, షోడశోపచార పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించగా, భక్తులు భక్తి పరవశంతో నామస్మరణ చేశారు.సాయంత్రం వేళ ఆలయ మాడ వీధుల్లో జరిగిన స్వామివారి తిరువీధి ఉత్సవం కన్నుల పండువగా సాగింది. హరినామ సంకీర్తనలు, భజన బృందాల గానాలతో మాడ వీధులు మారుమోగాయి. పరమపదవాసుని అలంకారంలో స్వామివారిని దర్శించుకుని భక్తులు పులకించి,తమ జీవితాలు పునీతమైనట్లుగా అనుభూతి చెందారు.ఆలయ కార్యనిర్వహణ అధికారిణి ఎన్. సుజాత మార్గదర్శకత్వంలో, సహాయ కార్యనిర్వహణ అధికారి కె.తిరుమలేశ్వరరావు పర్యవేక్షణలో, పర్యవేక్షణ అధికారులు కె. వెంకటేశ్వరరావు, బి. సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో 10 పాటు నిర్వహించిన రాపత్తు ఉత్సవాలు భక్తుల సహకారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు,విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి తరించారు.

# మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా పోలీసుల అవగాహన కార్యక్రమాలు

## పెందుర్తి సీఐ సతీష్ ఆధ్వర్యంలో పోస్టర్ విడుదల

**పెందుర్తి, జనవరి 8, మేజర్‌న్యూస్:** సమాజాన్ని కబళిస్తున్న మత్తు పదార్థాల దుష్ప్రభావాన్ని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో విశాఖ నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చీ ఆదేశాల మేరకు,పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా పెందుర్తి పోలీసు స్టేషన్ పరిధిలోని పాఠశాలలు, కళాశాలలు, విద్యాసంస్థలలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే సూచికా పత్రాలను ఏర్పాటు చేసినట్లు పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ తెలిపారు.మత్తు పదార్థాల వ్యసనం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, దీనికి దూరంగా ఉండాలని ఈ సందేశాల ద్వారా తెలియజేస్తున్నారు.మత్తు




పదార్థాల విక్రయాలు, వినియోగం లేదా వాటి లభ్యతకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే ఎలాంటి భయం లేకుండా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. ఇందుకు ప్రత్యేక సహాయ నంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమాచారం అందించే వారి పేరు, వివరాలు పూర్తిగా రహస్యంగా ఉంచుతామని పోలీసు శాఖ భరోసా ఇచ్చింది. యువత ఆరోగ్యంగా, సమాజం సురక్షతంగా ఉండాలంటే మత్తు పదార్థాలకు దూరంగా ఉండటం అత్యంత అవసరమని, మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి పౌరుడు పోలీసు శాఖకు సహకరించాలని పెందుర్తి ఇన్స్పెక్టర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలకు 'వద్దు' అని చెప్పండి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామన్నారు.

# విద్యారంగ సంస్కరణలు అద్భుతం

### –ఏపీ ప్రభుత్వ పని తీరు భేష్



**విశాఖపట్నం, జనవరి 08, మేజర్‌న్యూస్:** చేపడుతున్న పలు సంస్కరణలు అద్భుతంగా ఉన్నాయని సీరియర్ జర్నలిస్టు నాయుడు కొనియాడారు. విశాఖ పర్యటనకు విచ్చేసిన ఏపీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను నాయుడు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా లోకేశ్‌కు నాయుడు నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. పుష్పగుచ్ఛమందజేసి అభినందించారు. రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సంబంధిత కీలక అంశాలపై వీరిద్దరి మధ్య కాసేపు చర్చ జరిగింది. విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్ని మంత్రి లోకేశ్ వివరించగా, ప్రజా సమస్యల్ని ప్రస్తావిస్తూ జర్నలిస్ట్ నాయుడు తన అభిప్రాయాల్ని తెలిపారు.




## డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**నెల్లిమర్ల, జనవరి 8, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం వేడుకగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి సంబరాలకు హాజరయ్యారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థుణులు ముగ్గులు వేశారు. అలాగే కళాశాలలో ప్రాంగణంలో భోగిపంట వేశారు. రైతులు పండించిన పంట సంక్రాంతికల్లా ఇంటికి చేరుతుందని ఈ సందర్భంగా పండగ నిర్వహిస్తారని ప్రిన్సిపాల్ కందుల రేఖ వెల్లడించారు. సంక్రాంతి పండగను మూడు రోజులు పాటు నిర్వహిస్తారని తెలిపారు. మొదటి రోజు భోగి మంట వేస్తారు. రెండో రోజు సంక్రాంతి పొంగలి, పిండివంటలతో పితృదేవతలు, దేవుళ్లను పూజిస్తారు. మూడో రోజు కనుమ సందర్భంగా గోవులను పూజిస్తారని చెప్పారు.

## సర్వేలో భూమి సమస్యలు పరిష్కారం : తహసీల్దార్



**చీపురుపల్లి జనవరి 8 మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రెండో విడత నిర్వహిస్తున్న భూసర్వేలో రైతులు వారి భూముల సమస్యలు పరిష్కరించుకోవాలని తహసీల్దార్ డి ధర్మరాజు రైతులకు సూచించారు. గురువారం రీసర్వే లో భాగంగా మండలంలోని చిననడిపల్లి గ్రామంలో జరుగుతున్న సర్వే పనులను ఆయన తన సిబ్బందితో పరిశీలించారు. ప్రధానంగా సర్వే ద్వారా భూముల హద్దులు నిర్ణయించడం జరుగుతుందని రైతులు సర్వేలో పాల్గొని వారి సమస్యలను అధికారులు దృష్టి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అనంతరం మండలంలోని అలజంగి, చీపురుపల్లి పట్టణంలోని పలు సచివాలయాలను తహసీల్దార్ పరిశీలించారు.

### ధనుర్మాసం సందర్భంగా వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**బొబ్బిలి, జనవరి 08: మేజర్ న్యూస్ :** ధనుర్మాసం సందర్భంగా గురువారం సింగారపు వీధిలో వెలసివన్న శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు అర్చనలు ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ధనుర్మాస పూజలు ఘనంగా జరుగుతున్నాయి. శంకు చక్రాలతో ఆలయం చెట్టు ప్రదక్షణలు స్వామివారు ప్రత్యేక అలంకరణతో దర్శనమిస్తున్నారు. ప్రతిరోజు అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమాలకు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని ప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

# పారిశ్రామిక వృద్ధికి కృషి చేయండి

## – ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయనగరం, జనవరి 8 : మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు, పారిశ్రామికాభివృద్ధి మరియు పౌర సేవలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గురువారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పురోగతిని వేగవంతం చేయడంతో పాటు, ప్రభుత్వ పాలనపై ప్రజల్లో సానుకూల దృక్పథన్ని పెంపొందించడమే లక్ష్యంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశం జరిగింది. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 175 ఎంఎస్ఎంఈ పార్కుల్లో ఇంకా పనులు ప్రారంభం కావాల్సి ఉన్న 75 పార్కులపై సీఎస్ ప్రత్యేక దృష్టి సారించారు. వీటికి సంబంధించిన భూసేకరణ మరియు మౌలిక సదుపాయాల కల్పనను త్వరితగతిన పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా పనులు ప్రారంభించాలని, దీనివల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఆయన అధికారులను ఆదేశించారు. భాగస్వామ్య సదస్సులో కుదుర్చుకున్న పెట్టుబడుల ఒప్పందాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ పెట్టుబడిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా పారిశ్రామిక ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఇపిసి) సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, ప్రజలకు అందుతున్న సేవల్లో పారదర్శకత ఉండాలని, సమస్యల పరిష్కారంలో జాప్యం లేకుండా పౌర సేవలపై సానుకూల అభిప్రాయం పెంపొందించేలా పని చేయాలని ఆదేశించారు. 'ఏజెంట్ స్పేస్'కు సంబంధించిన డాక్యుమెంట్ అప్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని డిజిటల్ సేవల విభాగం అధికారులకు సూచించారు.





ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ కార్యక్రమాల పురోగతిని వివరించగా, జెసి సేథు మాధవన్, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మెంటాడ మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి మాణిక్యం నాయుడు పర్యటన





**మెంటాడ, మేజర్ న్యూస్ :** మండలాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ యు. మాణిక్యం నాయుడు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మండలంలోని ఆంధ్ర హైస్కూల్, జీ.టి.పేట హై స్కూల్ మరియు మెంటాడ హై స్కూల్ ను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలల్లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, స్కూల్ వాతావరణం, పరిశుభ్రత తదితర అంశాలను ఆయన పరిశీలించారు. అలాగే 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యా స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం, అలాగే 10వ తరగతి విద్యార్థుల కోసం రూపొందించిన 100 డేస్ యాక్షన్ ప్లాన్ అమలుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమావేశం నిర్వహించి, బోధనా విధానం, విద్యార్థుల హాజరు, ఫలితాల మెరుగుదల తదితర అంశాలపై చర్చించి అవసరమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి యు.వి.ఎస్.వి. వర్మ పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్రతో పాసుపుస్తకాలు

## – జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాల రమణ





**భోగాపురం, జనవరి 9: మేజర్ న్యూస్ :** రెవెన్యూ వ్యవస్థలో నూతన అధ్యాయాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టడం ఎంతో ఆనందదాయకమని జనసేన మండల పార్టీ అధ్యక్షులు వందనాలు రమణ తెలియజేశారు. భోగాపురం మండలం జగ్గయ్యపేట రెవెన్యూ గ్రామంలో గురువారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వందనాల రమణ మాట్లాడుతూ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన చిన్నచిన్న తప్పులను సవరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. జాయింట్ ఎల్పిఎంలు ఇవ్వడం వల్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని వీటిని తక్షణమే విడగొట్టి సబ్ డివిజన్ చేసి పాస్ పుస్తకాలను ఇవ్వాలని రీ సర్వే ఉప తాసిల్దార్ రవికుమార్‌ను సూచించారు.

# రెవిన్యూ అధికారుల తీరుపై బంగారాజు అసహనం





**పూసపాటి రేగ, జనవరి 8, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, రెవిన్యూ అధికారి సిబ్బంది నిర్లక్ష్యం రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజును ఆ సహనం తెప్పించినట్లు అయింది. అనుకున్న నిర్ణీత సమయానికి రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ నాయకులతో కలిసి లంకల పల్లిపాలెం వేదిక వద్ద చేరుకోగా అప్పటికి కూడా తాసిల్దారు గ్రామ సభకు చేరుకోలేదు. దీనితో తాసిల్దార్ ఎన్వి రమణ వచ్చేవరకు చైర్మన్ బంగారు రాజుతో పాటు నాయకులు నిరీక్షంచాల్సి వచ్చింది. అదే విధంగా గ్రామ సభకు అధిక మంది రైతులు చేరుకున్నప్పటికీ కనీస కుర్చీలు కూడా లేకపోవడంతో చాలామంది రైతులు సభ ప్రాంగణంలో నిలబడాల్సి వచ్చింది. ఇదే విషయాన్ని రాష్ట్ర చైర్మన్ బంగారు రాజు రెవెన్యూ అధికారులు తీరును తప్పు పట్టారు. రైతులకు అవసరమైన కుర్చీలు ఎందుకు ఏర్పాటు చేయలేదు అంటూ తాసిల్దారు రమణను బంగారు రాజు ప్రశ్నించడంతో మరికొన్ని కుర్చీలు తెప్పించి మిగిలినవారు గంటకు పైనే నిలబడాల్సి వచ్చింది. అదేవిధంగా రైతులు సమస్యలు చెప్పుకుందాం అన్నా, రైతుల కోసం చైర్మన్ బంగారాజు మాట్లాడుదాం అనుకున్నా ఎటువంటి మైక్ సదుపాయం కూడా కల్పించకపోవడంతో రైతులు ప్రభుత్వానికి సంబంధించిన విషయాలను చైర్మన్ చెప్పినప్పటికీ వినకపోవడంతో రైతులు చాలావరకు ఇబ్బందులు పడ్డారు. అయినప్పటికీ చైర్మన్ బంగారు రాజు రైతులను వేదిక వద్దకు పిలిపించి మరీ వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఎంత నిర్లక్ష్యం వహించిన రెవెన్యూ అధికారి సిబ్బందిపై పలువురు రైతులు కూడా అసహనం వ్యక్తం చేశారు.

## తుది ఓటరు జాబితా తయారీకి సహకరించాలి



**నెల్లిమర్ల, జనవరి 8, మేజరు న్యూస్ :** తుది ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని తహశీల్దార్ పి శ్రీకాంత్ కోరారు. నెల్లిమర్ల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం రాజకీయ పార్టీలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తుది ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీల నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తామని చెప్పారు. సమావేశంలో టిడిపి నాయకులు గేదెల రాజారావు, వైసిపి నాయకులు రేగాన శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు మొయిద పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల పున మంజూరుకు ప్రభుత్వం అనుమతి

**- ఫలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కృషి - ఆనందోత్సవాల్లో మండల కూటమి నేతలు**
**- కొత్త ఏడాదిలో విద్యార్థులకు అనూహ్య కానుక**
**- ఎన్నికల వేళ ఇచ్చిన హామీని నెరవేర్చిన మంత్రి**
**- ముఖ్యమంత్రికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన మంత్రి**





**కోటబొమ్మాళి, జనవరి 8, మేజర్‌న్యూస్:** కొత్త ఏడాది రాగానే కొత్త కానుక వచ్చింది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కోటబొమ్మాళి ప్రాంత విద్యార్థులకు ఓ గొప్ప వరం అందించింది కూటమి ప్రభుత్వం. ఆ..రోజు 2014 - 2019 మధ్య కాలంలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హయాంలో మంజూరయిన డిగ్రీ కళాశాలను తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం రద్దు చేసింది. ఈ ప్రాంత వైకాపా నాయకులు తీరు కారణంగా.. ఆరోజు నిర్దాక్షిణ్యంగా ముందూ వెనుకా చూడకుండా ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటు అవసరం లేదని, అప్పటి ఉన్నతాధికారులను తప్పుదోవపట్టిస్తూ, ఏకపక్షంగా మంజూరయినా కళాశాలను రద్దు చేయించారు. తరువాత 2024 ఎన్నికల్లో కూటమి అనూహ్య విజయంతో డిగ్రీ కళాశాల పునరుద్ధరణ చేసేందుకు (మళ్లీ మంజూరుకు) రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చేసిన కృషి ఫలించింది. ఆ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా అచ్చెన్న ఇచ్చిన హామీ నెరవేరింది. దీంతో కూటమి ప్రభుత్వంలో మరోసారి టెక్కలికి మంచి ప్రాధాన్యం లభించింది. ఉన్నత విద్యను నియోజక వర్గ విద్యార్థులు అందుకోనున్నారు.ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడుతూ ఎన్నో అభివృద్ధి పనులు చేపడుతున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్న వైనం తెలిసిందే. ఈ పరంపరకు కొనసాగింపు విద్యకు సమున్నత ప్రాధాన్యం ఇస్తూ.. కూటమి లక్ష్యాల నెరవేర్పులో భాగంగా ఈ ప్రాంతంలో డిగ్రీ కళాశాల ఏర్పాటుకు మళ్లీ అనుమతులు సాధించి ప్రతిపక్ష వర్గాలలో వణుకు పుట్టించారు. చదువు ప్రాధాన్యం తెలియని కొందరు విపక్ష నాయకుల స్వార్థ ప్రయోజనాలలో భాగంగా ఇక్కడ కళాశాల అవసరం లేదని చెబితే, మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఇందుకు భిన్నంగా స్థానిక ఆకాంక్షలకు పట్టంకడుతూ కోటబొమ్మాళి వాకిట డిగ్రీ కళాశాల ఏర్పాటు కలను సాకారం చేస్తూ, అందుకు తగ్గ అనుమతులు ప్రభుత్వం నుంచి తీసుకు వచ్చారు. విద్యార్థుల, తల్లిదండ్రుల మన్ననలు అందుకున్నారు. నియోజవవర్గ విద్యార్థుల కలలు నెరవేర్చారు: మంత్రి అచ్చెన్నాయుడునియోజవవర్గ విద్యార్థుల కలలు నెరవేర్చారు మంత్రి అచ్చెన్న. జగన్ ప్రభుత్వం అత్యంత దుర్మార్గంగా రద్దు చేసిన డిగ్రీ కళాశాలను తిరిగి ఇక్కడే ఏర్పాటు చేసేలా ఇందుకు తగ్గ సాంకేతిక అనుమతులు పాలన సంబంధ అనుమతులు సాధించారు మంత్రి అచ్చెన్న. ఆ రోజు ఇక్కడ కళాశాలే అక్కర్లేదు అని అన్నారు వైసీపీ నాయకులు. కానీ అంతకుమునుపే తమ హయాంలో 2014 - 19 మధ్య మంజూరయిన కాలేజీని ఎలా రద్దు చేస్తారని ఆ రోజు అచ్చెన్న ప్రశ్నించారు.ఇదే సందర్భంలో విద్యకు ముఖ్యంగా ఉన్నత విద్యకు పల్లె వాసులు దూరం కాకూడదు అందరికీ విద్య..అందరిదీ బాధ్యత అన్న నినాదంతో మంత్రి అచ్చెన్న చొరవ చూపి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి పరిష్కరించారు. ఆ..రోజువైకాపా ప్రభుత్వ పాలనలో ఏ ఆలోచనా లేకుండా మంజూరు అయిన కళాశాలను రద్దు చేయడం వల్ల స్థానిక విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర నిరాశకు గురయ్యారు. వీరంతా ఐదేళ్లూ ఎన్నో ఇబ్బందులు పడ్డారు. తరువాత కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ వీళ్లలో ఆశలు చిగురులెత్తాయి. తమ ప్రియతమ నేత అచ్చెన్నాయుడు తీసుకున్న ప్రత్యేక చొరవతో, కోటబొమ్మాళి డిగ్రీ కళాశాల పునరుద్ధరణకు(మంజూరు కావడంతో) ఈ ప్రాంత వాసులలో ఆనందోత్సాహాలు వెల్లువెత్తుతున్నాయి.ఆనందోత్సవాల్లో కూటమి నేతలుకూటమి ప్రభుత్వం బాధ్యతలు అందుకున్న రోజు నుంచి విద్యకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ, యువతకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది.అదే లక్ష్యంలో భాగంగా టెక్కలి నియోజకవర్గంలోని కోటబొమ్మాళి మండల వాసులకు ఓ గొప్ప వరం ఇచ్చింది. డిగ్రీ కళాశాల పునరుద్ధరణ కావడంతో త్వరలోనే ఇక్కడి విద్యార్థులకు తమ స్వస్థలంలోనే ఉన్నత విద్యను అభ్యసించే అవకాశం లభించనుంది. వారి ఆకాంక్షలు నెరవేరనున్నాయి. కూటమి ప్రభుత్వం వెలువరించిన తాజా నిర్ణయంతో నియోజకవర్గ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి దూరదృష్టి, విద్యాపరమైన ప్రాధాన్య విధానాల వల్లే కోటబొమ్మాళికి డిగ్రీ కళాశాల సాధ్యమైందని పేర్కొన్నారు.

# రథసప్తమి వేడుకలలో పార్కింగ్ ఇబ్బంది ఉండొద్దు



శ్రీకాకుళం, జనవరి 08 మేజర్ న్యూస్: రానున్న అరసవిల్లి రథసప్తమి వేడుకలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా, శాంతియుతంగా నిర్వహించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా గురువారం జిల్లా ఎస్పీ కే.వి. మహేశ్వర రెడ్డి, సంబంధిత అధికారులతో కలిసి వేడుకలు జరగనున్న పరిసర ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ,వాహనాల మళ్లింపు,ప్రసాద విక్రయాలు కౌంటర్ల ఏర్పాట్లను 80 అడుగులు రహదారి, మిల్లు జంక్షన్,అయల ప్రధాన రోడ్డు మార్గాలు పరిసరాల్లో పార్కింగ్ నకు అనుకూలంగా ఉండే ప్రదేశాలను క్షత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆలయ పరిసర ప్రాంతాలు, ప్రధాన రహదారులు, భక్తుల రాకపోకలకు అనువైన మార్గాలు, వాహనాల పార్కింగ్ ప్రదేశాలు,వీఐపీలు వచ్చే రహదారి మార్గాలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల మళ్లింపు ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా రద్దీ నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే, ఆలయ పరిసరాల్లో ప్రసాదం విక్రయాల కోసం ఏర్పాటు చేయనున్న కౌంటర్లు,భక్తులు పాదరక్షలు ఉంచుకునేందుకు ప్రత్యేకంగా కేటాయించిన స్థలాలు,క్యూలైన్ నిర్వహణ, భక్తుల సౌకర్యాలపై కూడా జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించారు. ఈ ఏర్పాట్లు సక్రమంగా ఉండేలా, రద్దీ ఏర్పడకుండా స్పష్టమైన ప్రణాళికతో నిర్వహించాలని సూచించారు. ప్రధాన మార్గాల్లో వాహనాల ప్రవేశాన్ని నియంత్రిస్తూ అవసరమైన చోట్ల వాహనాలను మళ్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, పార్కింగ్ ప్రదేశాల వద్ద తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.అత్యవసర సేవల వాహనాలకు ప్రత్యేక మార్గాలు, కేటాయించాలన్నారు. అదేవిధంగా, సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ నిఘా ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షంచాలని, పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూభక్తులకు అవసరమైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో శ్రీకాకుళం ఆర్డీఓ సాయి ప్రత్యూష, శ్రీకాకుళం టోన్ డీఎస్పీ వివేకానంద, ఎం.హెచ్.ఓ.(మున్సిపల్ ) సుధీర్, శ్రీకాకుళం రూరల్, రెండువ పట్టణ, ట్రాఫిక్, సీసీఎస్ సీఐలు పైడిపు నాయుడు , ఈశ్వర రావు, రామారావు, సూర్య చంద్ర మౌళి, సంబంధిత పోలీసు అధికారులు, ట్రాఫిక్ అధికారులు, రెవెన్యూ, ఆలయ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## పిఎసియస్ లకు ఎన్నికల యోచనలో ప్రభుత్వం?

**- జనవరి 31 తో కొన్ని సొసైటీ అధ్యక్షుల,ముగుస్తున్న కాలపరిమితి - కాలపరిమితి ముగిసిన అధ్యక్షులు స్థానంలో నామినేట్ చేయని ప్రభుత్వం - ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనలో ప్రభుత్వం?**



**కొత్తూరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** జిల్లాలో ప్రస్తుతం సహకార సొసైటీ అధ్యక్షులు (పి ఎ సి యస్) కాలపరిమితి జనవరి 31తో ముగియ నున్నది. వీరి కంటే మొదటి దపా లో నామినేట్ చేసిన సహకార సొసైటీ అధ్యక్షుల కాలపరిమితి ముగిసినా వారి స్థానం లో కూటమి ప్రభుత్వం ఇంత వరకు భర్తీ చేయలేదు. జిల్లాలో సొసైటీ అధ్యక్షులు గా కొనసాగుతున్న వారి కాలపరిమితి ఈ నెల 31 తో ముగియనున్నది. అయితే గతం లో కాలపరిమితి ముగిసిన వారి స్థానంలో కొత్త వారిని నామినేట్ చేయక పోవడం తో ఈ నెల 31 తో ముగియనున్న అధ్యక్షులు స్థానం లో కొత్త వారిని నియమిస్తారన్న నమ్మకం కన్పించడం లేదు. అయితే కూటమి ప్రభుత్వం సహకార సొసైటీ లకు ఎన్నికలు నిర్వహించాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు కన్పిస్తోంది. 2013 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించింది. అప్పట్లో సహకార సంఘాల కాలపరిమితి మూడునుండి ఐదు సంవత్సరాలకు పాలక ప్రభుత్వం పెంచింది. ఆ తర్వాత వచ్చిన టిడిపి ప్రభుత్వం 2018 లో స్థానిక సంస్థల ఎన్నికలు, సహకార ఎన్నికలు నిర్వహించ లేకపోయింది. దాని ప్రభావం 2019 లో నిర్వహించిన శాసన సభ ఎన్నికల్లో టిడిపి పై తీవ్ర ప్రభావం పడింది.ఆ తర్వాత అత్యధిక మెజార్టీ వచ్చిన వైసీపీ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి, సహకార ఎన్నికలకు వెనకడుగు వేసి త్రీ మెన్ కమిటీ పేరుతో ఆరు నెలకొకసారి సహకార సొసైటీ లకు నామినేట్ పద్ధతి చేపట్టింది. ఆ తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్న సహకార ఎన్నికలు జరప కుండా త్రీ మెన్ కమిటీ పద్ధతినే అనుసరిస్తోంది. రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం చేపట్టినప్పుడల్లా స్థానిక సంస్థలు, సహకార ఎన్నికలు సకాలంలో నిర్వహించింది.2014 లో అధికారం లోనికి వచ్చిన టిడిపి ప్రభుత్వం స్థానిక సంస్థలు, సహకార ఎన్నికలు నిర్వహించడానికి సాహసించలేక పోయింది. మళ్ళీ 2024 లో తెలుగుదేశం పార్టీ భాగస్వామ్యం తో వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా స్థానిక మరియు సహకార ఎన్నికలు నిర్వహించేందుకు సాహసించడం లేదా అన్న విమర్శలు సర్వత్రా విన్పిస్తున్నాయి. మరో కొద్దీ నెలల్లో స్థానిక సంస్థల కాలపరిమితి ముగియ నుండగా స్థానిక ఎన్నికల ఏర్పాట్లు కన్పించడం లేదు. ఒక ప్రక్కనుండి సహకార ఎన్నికలు నిర్వహించాలన్న డిమాండ్ రైతాంగం నుండి సర్వత్రా విన్పిస్తోంది.

## కొత్తూరు వెలుగు ఎపియం గా యస్ రవిరాజు



**కొత్తూరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల ఎపియం గా యస్ రవిరాజు ను నియమిస్తూ జిల్లా గ్రామీనాభివృద్ధి సంస్థ పిడి కిరణ్ కుమార్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పాతపట్నం ఎపియం గా పనిచేస్తున్న రవిరాజు కు కొత్తూరు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ పిడి జారీ చేసిన ఉత్తర్వు లలో పేర్కొన్నారు. ఎపియం గా రవిరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టానున్నారు. ఇంతవరకు వివాదాల్లో చిక్కుకొన్న ఎపియం లలితకుమారి ని కొత్తూరు ఎపియం బాధ్యలనుండి తప్పించారు. ఈమె పనిచేస్తున్న కాలం లో నిర్వహించిన మండల మహిళా సమైక్య ఎన్నికలు జిల్లాలో అధికార పార్టీలో వర్గ విభేదాలకు కారణమయ్యాయన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. ఈమె పనిచేసిన సమయం లో అనేక అక్రమాలు చోటు చేసుకొన్నాయని మండల మహిళా సమైక్య ప్రజా పిర్యాదుల విభాగం లో జిల్లా కలెక్టర్ కు పిర్యాదులు చేసిన సంగతి విదితమే.

# 3 కోట్ల మందిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే గేమ్ లక్ష్యం

● ఐదేళ్లలో 200 జిల్లాల్లో కార్యకలాపాల విస్తరణకు ప్రణాళికలు ● విశాఖలో ఆరు ప్రాజెక్టులకు శ్రీకారం
● పాడేరు, అరకులో కమ్యూనిటీ టూరిజం అభివృద్ధి
● ఆక్వా రంగంలో మహిళా వ్యాపారవేత్తలకు సహకారం
● ఫుడ్ ప్రాసెసింగ్, ఎంఎస్ఎంఈ, వెజిటేబుల్ క్లస్టర్స్ ప్రాజెక్టులపై దృష్టి



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలే కీలకమని, వచ్చే ఐదేళ్లలో 3 కోట్ల మందిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్(గేమ్) పనిచేస్తోందని గేమ్ వైజాగ్ డిస్ట్రిక్ట్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ మిషన్(డీఈఎం) ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.సుభాష్‌కిరణ్ తెలిపారు. గురువారం పార్క్ హోటల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉన్న వనరులను వినియోగించుకుంటూ పారిశ్రామికవేత్తలుగా అక్కడి యువతను ప్రోత్సహించాలన్న ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. అన్ని రంగాల పారిశ్రామికవేత్తలను ఒక తాటిపైకి తీసుకొచ్చి వారి ద్వారా ఔత్సాహికులకు పారిశ్రామిక, వ్యాపార మెళకువలు, మార్కెటింగ్, టెక్నాలజీ ఇలా అన్నింట్లోను ఉచితంగా సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే నాగాలాండ్, నాగ్‌పూర్‌లో ఈ ప్రోగ్రాంను ప్రారంభించగా.. మరో ఐదేళ్లలో 200 జిల్లాల్లో కార్యకలాపాలు విస్తరించాలన్న ఆలోచనలో ఉన్నట్లు వివరించారు. గతేడాది సెప్టెంబర్‌లో విశాఖ కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్)లో ప్రారంభమైన గేమ్ ద్వారా అనతి కాలంలోనే అద్భుత ఫలితాలు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు.

**విశాఖలో ఆరు ప్రాజెక్టులకు శ్రీకారం..**

విశాఖలో గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో యువత, మహిళలు, రైతులను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్న సంకల్పంతో ఆరు వినూత్న ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. పాడేరు, అర కు ప్రాంతాల్లో కమ్యూనిటీ టూరిజంను అభివృద్ధి చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఒక గ్రామం మొత్తాన్ని టూరిజం విలేజ్‌లా మార్చాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఈ గ్రామంలోనే హోం స్టేలు, కమ్యూనిటీ కిచెన్, ప్రతి ఇంట్లో వ్యక్తిని పర్యాటక ప్రాంతాలను చూపించే గైడ్‌లుగా.. ఇలా ఒక గ్రామంలో ఐదు రకాల వ్యాపారాలు చేసుకునేలా స్థానికులకు శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును ఐదు గ్రామాల్లో చేపట్టాలని ఆలోచన చేస్తుండగా.. ఇప్పటికే కిల్లోగూడ గ్రామంలో ప్రారంభించామన్నారు. పాడేరు, వంజంగి, ఇతర గ్రామాలను పరిశీలిస్తున్నామన్నారు. – ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎఫ్‌పీఓ)లతో ఒక ప్రాజెక్టును ప్రారంభించామన్నారు. రైతులు పండించే ప్రతి పంటలు.. ప్రధానంగా కాఫీ, పసుపు, మిల్లెట్స్ ఇలా.. అన్నింటినీ విదేశాలకు ఎగుమతి చేసేలా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. రైతు పండించిన పంటల విక్రయానికి వ్యాపారస్తుల కోసం వెతుక్కోకుండా, వారే వ్యాపారవేత్తలుగా ఎదిగేలా శిక్షణ ఇస్తున్నామన్నారు. కేంద్రం, అపెడా సహకారంతో కనీసం 20 ఎఫ్‌పీఓలును ఎగుమతుల కంపెనీలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 127 ఎఫ్‌పీఓలతో ఉన్న వారాహి ఫెడరేషన్ సహకారంతో 45 ఎఫ్‌పీలను గుర్తించడం జరిగిందన్నారు. వారిలో 20 మందికి రిజిస్ట్రేషన్ కమ్ మార్కెట్ మెంబర్‌షిప్ సర్టిఫికేషన్ ఇప్పించే ప్రక్రియ ప్రారంభమైందన్నారు. – అక్వా రంగంలో మహిళలకు సహకారం అందించే ప్రాజెక్టు చేపడుతున్నామన్నారు. మత్స్య ఉత్పత్తుల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో 30 శాతం ఉత్పత్తులు వ్యర్థంగా మారుతున్నాయన్నారు. బీ2బీ మార్కెట్‌లా కాకుండా బీ2సీ..ముఖ్యంగా మహిళలు చేసే రిటైల్, డ్రై ఫిష్ మార్కెటింగ్‌లో థర్మల్ ఇన్సులేటెడ్ బాక్సులు, సోలార్ డ్రయర్స్, ఐస్ అవసరం లేకుండా పీసీఎల్ ప్యానల్స్‌తో పోర్టబుల్ కోల్డ్ చైన్ సొల్యూషన్స్‌ను ప్రవేశపడుతున్నట్లు చెప్పారు. ముందు 200 మంది మహిళలు అనుకున్నప్పటికీ.. ప్రస్తుతం 70 మందితో ఈ కార్యక్రమంలో ప్రారంభమవుతోందన్నారు.

– ఫుడ్ ప్రాసెస్టింగ్‌పై దృష్టి పెడుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పండే పంట దగ్గరలోనే ప్రాసెస్ అయ్యేలా.. డీసెంట్రలైజింగ్ ప్రాసెసింగ్ ప్రమోట్ చెయ్యాలన్న ఉద్దేశంతో ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ, ఉద్యానవన శాఖలతో కలిసి శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 200 మంది శిక్షణకు హాజరయ్యారని, వీరిలో కనీసం 30 మందిని మార్చి లోగా వ్యాపారవేత్తలుగా మార్చాలన్న లక్ష్యం ఉందన్నారు.

# విశాఖ అవినీతి కేసులకు మళ్ళీ జీవం..!

● హైకోర్టు రద్దు చేసిన కేసులలో విశాఖకు సంబంధించినవే ఎక్కువ ● తాజా సుప్రీం తీర్పుతో అవినీతి అధికారులకు మొదలైన టెన్షన్ ● అన్ని శాఖల్లో గుబులు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



సుప్రీంకోర్టు తాజా ఆదేశాలు అవినీతి అధికారులకు నిద్రలేకుండా చేస్తున్నాయి.ఏసీబీ కేసులలో చిక్కుకున్న అధికారులకు హైకోర్టు లో కాస్త ఊరట లభించింది.సాంకేతిక కారణాలతో రద్దు చేసిన హైకోర్టు తీర్పు చెల్లదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తిరిగి మళ్ళీ విచారణ చేపట్టి ఆరు నెలలలో తుది నివేదిక అందజేయాలంటూ ఆదేశాలు జారీ చేసింది.దీంతో రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసులలో ఉన్న అవినీతి అధికారులకు టెన్షన్ మొదలైంది. ఊహించని విధంగా సుప్రీంకోర్టు తీర్పు రావడంతో ఈ కేసులలో ఎక్కువగా ఇరుక్కున్న విశాఖలో పనిచేసే అవినీతి అధికారులు ఇక తమ పని అయిపోయింది అన్నట్లుగా భావిస్తున్నారు.ఈ కేసుల్లో విశాఖపట్నానికి చెందిన మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, సర్వే శాఖ, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్, గాజువాక, భీమునిపట్నం, విజయనగరం పరిధుల్లో పనిచేసిన రెవెన్యూ అధికారులు, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖకు చెందిన ఇన్‌స్పెక్టర్ సహా పలువురు అధికారులు నిందితులుగా ఉన్నారు.హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల కారణంగా నిలిచిపోయిన ఈ కేసులు, సుప్రీంకోర్టు తాజా తీర్పుతో మళ్లీ దర్యాప్తు పట్టాలెక్కే అవకాశం ఉంది. 2025 ఆగస్టు 1న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను భారత సుప్రీంకోర్టు పూర్తిస్థాయిలో రద్దు చేసింది. ఈ కేసులకు సంబంధించి అవినీతి నిరోధక శాఖ దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో పలువురు ప్రభుత్వ అధికారులపై నమోదైన అవినీతి నిరోధక చట్టం కేసుల్లో కీలక మలుపు చోటుచేసుకుంది. ఆదాయ వనరులకు మించి ఆస్తులు కూడబెట్టిన ఆరోపణలపై విశాఖపట్నం సహా రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసులను సాంకేతిక కారణాలతో హైకోర్టు తీర్పు చెల్లదని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ కేసుల్లో ఆరు నెలల వ్యవధిలోపు తుది నివేదికలు దాఖలు చేయాలని ఏసీబీ అధికారులను అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. రాష్ట్ర విభజన అనంతరం అవినీతి నిరోధక శాఖలోని సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ సిఐయూ హైదరాబాద్ నుంచి పనిచేయగా, 2016లో విజయవాడకు మారింది. 2022 సెప్టెంబర్ 14న జీవో ఎం.ఎస్.నెం.137 ద్వారా సిఐయూ ను రాష్ట్రవ్యాప్తంగా అధికార పరిధి కలిగిన పోలీస్ స్టేషన్‌గా నోటిఫై చేయగా, ఆ తేదీకి ముందు నమోదైన కేసులు చెల్లవని వాదనతో నిందితులు కోర్టును ఆశ్రయించారు. ఈ వాదనను పూర్తిగా తోసిపుచ్చిన సుప్రీంకోర్టు, సాంకేతిక కారణాలతో అవినీతి కేసులను కొట్టివేయలేమని స్పష్టంగా పేర్కొంది. విజయవాడలోని ఏసీబీ ప్రధాన కార్యాలయం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లను సుప్రీంకోర్టు అనుమతిస్తూ, హైకోర్టు ఉత్తర్వులను పూర్తిగా రద్దు చేసింది. సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా నేతృత్వంలో ఏసీబీ తరఫున వాదనలు సాగాయి. ప్రజల్లో ఆశలు ఈ తీర్పుతో విశాఖపట్నం సహా రాష్ట్రవ్యాప్తంగా అవినీతి కేసులపై ప్రజల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, బాధ్యత పెరగాలంటే అవినీతిపై కఠిన చర్యలు తప్పవని న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసినట్లైంది.

**అవినీతి అధికారులలో మొదలైన టెన్షన్..**

వివిధ ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తున్న అధికారుల అవినీతి కేసులకు సంబంధించి విచారించి ఆ కేసులను హైకోర్టు రద్దు చేయడంతో కాస్త పోరాట చెందారు. కానీ ఆ అధికారుల సంతోషం ఎంతసేపు నిలవలేదు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలు వారికి నిద్రలేకుండా చేశాయి. హైకోర్టు ఇచ్చిన తీర్పు చెల్లదంటూ చెబుతూనే, మళ్లీ విచారణ చేపట్టి ఆరు నెలలలో తుది నివేదిక ఇవ్వాలని చెప్పడంతో అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. తాము ఒకటి అనుకుంటే మరొకటి జరగడంతో సదరు అధికారులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. విశాఖపట్నం కి చెందిన అధికారులే పైన ఈ కేసులు ఎక్కువగా ఉండటం విశేషం. సుమారు అన్ని ప్రభుత్వ విభాగాలను పనిచేసే అందరి పైన కూడా ఈ కేసులు ఉన్నాయి. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఇక వారు ఎటు తప్పించుకోలేని పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు. అయినా కూడా సదరు అధికారులు చట్టపరంగా పోరాటం చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. మొత్తానికైతే సుప్రీంకోర్టు ఆదేశాలు అవినీతి అధికారులకు కునుకు లేకుండా చేసింది.

## రెవిన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టిన గంటా



**ఆనందపురం, జనవరి 8, మేజర్‌న్యూస్:** ఆనందపురం ఎమ్మార్వో కార్యాలయంలో గురువారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. రెవిన్యూపై అత్యధిక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో త్వరితగతిన పరిష్కారం చూపించాలని చెప్పారు. రీ సర్వేలో దొర్లుతున్న తప్పుల విషయంలో సీఎం సీరియస్ గా ఉన్నారని.. ఎలాంటి తప్పులు లేకుండా రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను అందించాలన్నారు. మండలంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి ఫిర్యాదులను పరిశీలించి.. పరిష్కార మార్గాలను సూచించారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనుబాబు, ఎంపీడీఓ జానకి, కూటమి నాయకులు తాత్రాజు అప్పారావు, సర్పంచ్ బి.ఆర్.బి. నాయుడు, మహంతి శివాజీలొడగల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షునిగా నియమితులైన ఇల్లిపిల్లి వెంకట్



**అనందపురం, జనవరి 8, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) విశాఖపట్నం జిల్లాకు సంబంధించి ఓబిసి మోర్చా విభాగానికి నూతన కార్యవర్గాన్ని నియమించింది. ఈ కార్యవర్గంలో గంభీరం పంచాయతీకి చెందిన ఇల్లిపిల్లి వెంకట్ ( వర్షం వెంకట్) ని జిల్లా ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను జిల్లా అధ్యక్షులు పరశురామ రాజు, ఓబీసీ అధ్యక్షులు విజయచంద్రుడు మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఈ బాధ్యత అందించిన మన రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ అన్న కి, ఓబీసీ రాష్ట్ర అధ్యక్షులు గోపి శ్రీనివాస్ అన్నకి, రాష్ట్ర ఓబీసీ ఉపాఅధ్యక్షులు పల్లి శ్రీనివాస్ అన్నకి,రాష్ట్ర నగరాల డైరెక్టర్ పోతిన పైడిరాజు అన్నకి, జిల్లా ఉపాధ్యక్షులు కైలాష్ రెడ్డి మరియు ఆనందపురం మండల బీజేపీ పార్టీ నాయికులకు నా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## సెల్‌ఫోన్ల దొంగకు 14 నెలలు జైలు శిక్ష – 500రు జరిమాన



**మధురవాడ, జనవరి 08, మేజర్‌న్యూస్:** పీ.ఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిచిన రుషికొండ ప్రాంతంలోని ట్రెంచ్ మెరీనా అపార్ట్‌మెంట్‌లో చరవాణి (సెల్‌ఫోన్ల) దొంగతనానికి పాల్పడిన నిందితు డికి కోర్టు 14 నెలల జైలు శిక్ష మరియు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునిచ్చింది. 2024 సెప్టెంబర్‌లో సదరు అపార్ట్‌మెంట్‌లోకి ప్రవేశించిన ఎర్నింటి కృష్ణబాబు అనే వ్యక్తి ఐఫోన్, ఒప్పో, రెడ్‌మి, పోకో కంపెనీలకు చెందిన నాలుగు చరవాణిలు (సెల్ ఫోన్) దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పి.ఎమ్.పాలెం క్రైమ్ ఎస్ ఐ శ్రీనివాస్ దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్ట్ చేసారు. అతడి వద్ద దొంగిలించిన చరవాణిలు (సెల్ ఫోన్లు) రికవరీ చేశారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో 16వ ఏజేఎంఎఫ్ భీమిలి కోర్టు ఇన్‌చార్జ్ మెజిస్ట్రేట్ స్వాతి భవాని ముద్దాయికి శిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో సాక్షలను సకాలంలో ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కోర్టు కానిస్టేబుల్ కె.నాగేశ్వరరావును, ఎస్.ఐ శ్రీనివాస్‌ను, క్రైమ్ బృందాన్ని సీపీ, డీసీపీ (క్రైమ్), ఏసీపీ, సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# పరవాడ టీడీపీ లో అసంతృప్తి జ్వాలలు..?



## అధ్యక్షుడు మార్పు పైభగ్గుమన్న తెలుగు తమ్ముళ్లు

**- రాత్రికి రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు మార్పుపై నిరసనలు**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** పెందుర్తి నియోజకవర్గం లో ఉన్న పరవాడ మండలం అనకాపల్లి జిల్లాలో ఉండడంతో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు బుధవారం రాత్రి మండల పార్టీ అధ్యక్షుడు మార్పు పేరుతో లేఖ విడుదల చేయడం టిడిపి నాయకులు, శ్రేణిలో అలజడి నెలకొంది. ఇటీవలే పెందుర్తి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి ఆధ్వర్యంలో సబ్బవరం లో నిర్వహించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమావేశంలో పరవాడ మండల నూతన అధ్యక్షుడిగా కన్నూరు వెంకటరమణను ఎంపిక చేసి నియమించినట్లు ప్రకటనలు కూడా చేశారు. అయితే హఠాత్తుగా బుధవారం రాత్రి గతంలో మండల పార్టీ - తరువాయి పక్కన




అధ్యక్షుడిగా వ్యవహరించిన వియ్యపు చిన్నా నే తిరిగి మండల పార్టీ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడిగా తాతయ్య బాబు పేరుతో లేఖ విడుదల చేశారు. దీంతో మండలంలో తెలుగుదేశం పార్టీ రెండు ముక్కలుగా చీలిపోయింది. జిల్లా నాయకత్వం తొందరపడి స్థానిక నాయకులు కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకోకుండానే ఏకపక్షంగా మండల పార్టీ అధ్యక్షులు మార్పు చేయడంపై నాయకుల తీరు పై స్థానిక పార్టీ క్యాడర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు . మండల పార్టీ అధ్యక్షులు మార్పుపై నియోజకవర్గ ఇన్చార్జ్ గండి బాబ్జి కి కూడా తెలియకుండా వ్యవహారం నడిపేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై ముందుగా నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జిని నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి పార్టీ మండల అధ్యక్షని మార్పుపై ప్రశ్నించగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధినాయకత్వం నిర్వహించిన ఐవిఆర్ఎస్ కాల్స్ ఆధారంగానే మండల పార్టీ అధ్యక్షుడు మార్పు జరిగిందని జిల్లా రాష్ట్ర పార్టీ అధిష్టాన వర్గం సూచనల మేరకే కన్నూరు వెంకటరమణను మండల పార్టీ అధ్యక్షనిగా నియమించినట్లు ప్రకటన చేశామని అన్నారు. అయితే హఠాత్తుగా మండల పార్టీ అధ్యక్షుడు మార్పుపై తనకు కూడా సమాచారం లేదని దీని విషయమై పార్టీ అధిష్టానం దృష్టికి విషయాన్ని తీసుకువెళ్తా న ని అన్నారు. పెందుర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ బలోపేతమే తమ నిర్ణయమని అన్నారు. మండల పార్టీ అధ్యక్షని మార్పుపై జిల్లా అధ్యక్షులుగా లేఖ విడుదల చేసిన జిల్లా పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబును వివరణ కోరగా ఇటీవల నిర్వహించిన ఐవీఆర్ఎస్ కాల్స్ సర్వేలో మండల పార్టీ అధ్యక్షనిగా చిన్నాకు అత్యధిక మార్కులు రావడంతో ఆయనని ఎంపిక చేస్తూ లేఖ విడుదల చేశామని అన్నారు. మరోవైపు తమ పార్టీలో కన్నూరు వెంకటరమణకు కూడా సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ఏది అయితే ఏమైతేనేమి నియోజకవర్గం ఇన్చార్జికి తెలియకుండా మండల పార్టీ అధ్యక్షని మార్పు చేయడంతో పెందుర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీలో మరో మారు వర్గ విభేదాలు ఉన్నట్లు బహిర్గతం అయింది. దీనిపై రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే. హఠాత్తుగా మండల పార్టీ అధ్యక్షుడు మార్పుపై అధిష్టానం సక్రమమైన నిర్ణయం తీసుకుని పెందుర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు.

# అనకాపల్లి జోన్ అభివృద్ధికి ప్రాధాన్యతగా కార్యాచరణ

**- అనకాపల్లి జోన్ సమీక్ష సమావేశంలో వెల్లడించిన జీవీఎంసీ కమిషనర్**

**అనకాపల్లి ప్రతినిధి జనవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జోన్ అభివృద్ధికి ప్రాధాన్యత దిశగా కార్యాచరణ చేపట్టడం జరుగుతోందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ అన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ అనకాపల్లి గుండాల జంక్షన్ వద్ద ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో అనకాపల్లి జోన్ అభివృద్ధి పనులు, సమస్యలపై అనకాపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, అనకాపల్లి జోన్ కార్పొరేటర్లు కొణతాల నీలిమ, మండపాటి సునీత,జాజుల ప్రసన్నలక్ష్మి, మాదంశెట్టి చిన్నతల్లి, జీవీఎంసీ ఉన్నత,విభాగాధికారులు, అనకాపల్లి జోనల్ కమిషనర్ చక్రవర్తిలతో పాటు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సచివాలయం కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముందుగా అనకాపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు కొణతాల మాట్లాడుతూ జీవీఎంసీ లో పది జోనులుగా పునర్వ్యవస్థీకరించి వాటి అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టడంతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లతో జోనల్ వారీగా సమీక్షలు నిర్వహించడం అభినందనీయమని,తక్కువ కాలంలో ఎన్నో వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అవలంబిస్తున్న జివిఎంసి కమిషనర్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి నుండి విశాఖపట్నం చేరుకోవడానికి రెండు గంటలు సమయం పడుతుందని వాహనాలు రాకపోకలు, ప్రజలకు ఇబ్బందులు ప్రమాదాల గురవుతున్నందున రోడ్డు విస్తరణను చేపట్టాలన్నారు. పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థను , తాగునీటి సరఫరాను మెరుగుపరచాలని, ఎస్ టి పి ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచాలని, అంతర్గత కాలువల ను ప్రధాన కాలువులకు అనుసంధానం చేయాలని, కాలువలలో పూడుకతీతలకు అవసరమగు మిషనరీని ఏర్పాటు చేయాలన్నారు. అనకాపల్లికి నాలుగు లక్షల కోట్లు ఇన్వెస్ట్మెంట్స్ వస్తున్నందున శాటిలైట్ టౌన్షిప్ గా అభివృద్ధి చేయాలన్నారు. అన్ని మౌలిక సదుపాయాలతో రోడ్లు ,జంక్షన్లు, వాకింగ్ ట్రాక్ లు ,పిల్లల పార్కులు, నెహ్రూ చౌక్ ,ప్రముఖులు విగ్రహాల ప్రాంతాలు అభివృద్ధిపరిచి సుందరీకరణ పనులతో అనకాపల్లికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలన్నారు. అనకాపల్లి జోనల్ కార్యాలయ ప్రాంతంలో జీవీఎంసీకే ఆర్థిక అభివృద్ధి జరిగేటట్లుగా నూతనంగా వాణిజ్య సముదాయాన్ని నిర్మించి అందులో జోనల్ కార్యాలయాన్ని అన్ని విభాగాలతో ఏర్పాటు చేయాలన్నారు. జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాలలో ఖాళీలు భర్తీ చేయాలన్నారు. ఏఎంసీ కాలనీ ,అంజయ్య కాలనీ, విలీన ప్రాంతాలలో చాలా ఆస్తులకు




దస్తావేజులు లేనందున ప్రత్యేక కార్యాచరణ చేపట్టి పన్నులు విధించే ప్రక్రియ చేపట్టాలన్నారు. క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ రాజీవ్ గాంధీ, ఎన్టీఆర్ స్టేడియం, గెస్ట్ హౌస్ ను అభివృద్ధి పరచాలని, గార్బేజి ట్రాన్స్ఫర్ స్టేషన్, రైతు బజార్, వెండింగ్ జోన్ ఏర్పాటు చేయాలని, అనకాపల్లి ప్రధాన రోడ్డు, రింగ్ రోడ్డు, అంతర్గత రోడ్ల నుండి నేషనల్ హైవే వరకు, నూకంబిక దేవాలయం వరకు రోడ్లను అభివృద్ధిపరచాలన్నారు. అనకాపల్లి నుండి రాజుపాలెం వైపు ఇండస్ట్రియల్ పార్క్ వస్తుందని ఆ ప్రాంతం కూడా అభివృద్ధి పరచాలని కమిషనర్ కు శాసనసభ్యులు వివరిస్తూ అనకాపల్లి జోన్ అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ అన్ని జోన్లను అభివృద్ధిపరిచేలా ప్రభుత్వ సూచనల మేరకు పది జోన్లుగా పునర్వ్యవస్థీకరణ చేయడం జరిగిందని, అనకాపల్లి జోన్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపడతామన్నారు. శాసనసభ్యులు, కార్పొరేటర్లు సూచించిన వార్డులలో పలు సమస్యలు,అభివృద్ధి పనులను పరిగణల్లోనికి తీసుకొని కార్యచరణ చేపడతామన్నారు. అనకాపల్లి లో రాత్రి పారిశుధ్య పనులను కూడా ప్రారంభిస్తామన్నారు. రోడ్లు,జంక్షన్లు, కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, ఇంటింటికి నీటి సరఫరా కనెక్షన్లు, కాలువలలో పూడికతీతలు, వీధిలైట్లు, పార్కులు, యాన్యుటి మోడల్ లో రోడ్ల అభివృద్ధి , సుందరీకరణ పనులు,తదితర సమస్యలను పరిష్కరించి అనకాపల్లి జోన్ ను అభివృద్ధి చేస్తామన్నారు. అనకాపల్లిలో టిడ్కో గృహాలకు సంబంధించి సమగ్ర సర్వే నిర్వహించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరుపుతామన్నారు. కార్యాలయంలో అన్ని విభాగాలలో ఖాళీలను భర్తీ చేస్తామన్నారు. డ్రైన్ క్రాసింగ్ పైపులైన్లను సర్వే నిర్వహించి పైప్లైన్లను సరి చేస్తామన్నారు. పలు కాలనీలలో దస్తావేజులు పత్రాలు లేని వారి ఆస్తులకు సంబంధించి ఎమ్మార్వో సహకారంతో ఆస్తి పన్నులను విధించే ప్రక్రియను చేపడతామన్నారు.

# చోరీ కేసును సాంకేతిక పరిజ్ఞానంతో 24 గంటలలో చేదించిన కొత్తకోట పోలీసులు

**- బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా పట్టు బడిన దొంగ**

**: ఎస్పీ తుహిన్ సిన్హా అభినందనలు**



రావికమతం జనవరి 8 మేజర్ న్యూస్ : ఆటోలో చోరీకి గురైన ఐదు లక్షల రూపాయలు విలువైన బంగారు ఆభరణాన్ని సాంకేతిక పరిజ్ఞానంతో 24 గంటల లోపల దొంగను అదుపులోకి తీసుకున్న కొత్తకోట పోలీసులను అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా, సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు అభినందించారు. మండలంలో జెడ్ కొత్తపట్నం గ్రామానికి చెందిన పైలా వెంకటలక్ష్మి నర్సీపట్నం స్టేట్ బ్యాంకులో కుదవ పెట్టిన బంగారు ఆభరణాన్నిమంగళవారం విడిపించారు.ఈ ఆభరణం తో సహా కొత్తకోటకు ఆటోలో తిరుగు ప్రయాణం కట్టారు. ఆటో దిగిన తర్వాత ఆభరణం ఉన్న బ్యాగ్ కత్తిరించినట్టు ఉంది దీనిలో ఆభరణం కనబడలేదు. దీంతో ఆభరణం చోరీకి గురైన విషయాన్ని కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ కు ఫిర్యాదు చేశారు. ఈ కేసును చాలెంజిగా తీసుకున్న ఎస్సై నర్సీపట్నం నుంచి కొత్తకోట వచ్చేవరకు మార్గమధ్యంలో ఉన్న సీసీ కెమెరాలను తనిఖీ చేశారు. దీనిలో భాగంగా ఇద్దరు వ్యక్తులు బొడ్డేపల్లి వరకు బైక్ పై వచ్చి వెంకటలక్ష్మి ప్రయాణిస్తున్న ఆటో లో ఒక వ్యక్తి ఎక్కారు. ఇతను చెట్టుపల్లి లో ఆటో నుంచి దిగిపోయారు. ఇతని పై అనుమానం తో బొడ్డుపల్లి వరకు ఈ వ్యక్తి ప్రయాణించిన .ద్విచక్ర వాహనం ను సీసీ కెమెరాలో నిశితంగా. పరిశీలించారు దీనిలో భాగంగా బొడ్డుపల్లి లో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నేషన్ కెమెరా లో ద్విచక్ర వాహనం నెంబర్ ప్లేట్ క్లియర్ గా రికార్డు అయింది. దీని ద్వారా వాహన యజమాని పేరు సేకరించి వా బొడ్డుపల్లి లో బైక్ ఎక్కి చెట్టుపల్లి లో దిగిన వ్యక్తి వివరాలు తెలుసుకొని అదుపులోకి తీసుకున్నారు. ఇతను అభరణం చోరీ చేసినట్టు అంగీకరించి చోరీ చేసిన ఆభరణం కూడా పోలీసులకు స్వాధీనం చేశారు. బైక్ నెంబర్ ప్లేట్ ఆధారంగా చోరిని చేదించిన కొత్తకోట ఎస్ఐ బృందాన్ని అనకాపల్లి ఎస్పీ, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ అభినందించారు.




## ఎక్కడ ధాన్యం అక్కడే పండగ జరుపుకునే దెట్టా?



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గం పరిధిలో సుమారు 6200 టన్నుల ధాన్యం రైతుల కల్లాలలో మిల్లులకు తరలించడానికి గత పది పదిహేను రోజులుగా సిద్ధం చేసుకున్నప్పటికీ నేటి వరకు అతి లేదు గతి లేదని తక్షణమే స్థానిక మిల్లులకు తరలించడానికి తగిన చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు. చింతాడ గ్రామ రైతులు సవిరిగానే రామకృష్ణ,నేతేటి కృష్ణగొర్ల రమేష్,పోరెడ్డి దుర్గారావు,పో రెడ్డి రాంబాబు,పోరెడ్డి లక్ష్మణరావు అంపావళి కృష్ణ,మజ్జి బాబురావు,పల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సుప్రీం కార్యకర్తలే!

**మండల స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశంలో గ్రామ స్థాయి పార్టీ బలోపేతంపై దిశ నిర్దేశం : మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**





**పార్వతీపురం, జనవరి 8, మేజర్ న్యూస్ :** పార్వతీపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు అధ్యక్షతన పార్వతీపురం మండల స్థాయి పార్టీ సంస్థాగత నిర్మాణ సమావేశం గురువారం చినబొండపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షలు బొమ్మి రమేష్ సారధ్యంలో నిర్వహించడం జరిగినది. సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జోగారావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షలు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలోనే ప్రప్రథమంగా పార్వతీపురం నియోజకవర్గ పరిధిలో మన పార్వతీపురం మండలంలో పార్టీ సంస్థ గదా నిర్మాణ సమావేశం నిర్వహించుకోవడం జరుగుతుందని గ్రామస్థాయిలో పార్టీ బలోపేతంపై దృష్టి సారిస్తూ కమిటీలను ఏర్పాటు చేసుకొని భవిష్యత్తులో మరింత పటిష్టంగా ఉండేందుకు గ్రామస్థాయిలో 15 మంది సభ్యులతో ప్రధాన కమిటీ మరియు ఏడు ముఖ్య అనుబంధ విభాగాలలో ఒక్కో విభాగానికి చొప్పున 9 మంది సభ్యులతో కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, పార్టీ భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహించుకోవడంతోపాటు భవిష్యత్ ఎన్నికల్లో వైసీపీ విజయమే లక్ష్యంగా ఇప్పటినుంచే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీను మరింత పటిష్ట పరుస్తూ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మీరందరూ కూడా విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త కూడా ఒక సైనికులు వలె గ్రామస్థాయిలో నిలిచి పోరాడి పార్టీని మరింత బలపరచుకునే దిశగా అందరూ కష్టపడాలని తప్పక వచ్చేది వైసిపి ప్రభుత్వం కనుక మీ అందరికీ తగిన గుర్తింపుతో పాటు గౌరవం లభిస్తుందని పార్టీ అధిష్టానం ఇప్పటికే స్పష్టం చేయడంతో పాటు భవిష్యత్తులో మీ అందరి మాట పైనే గ్రామస్థాయిలో నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని తెలుపుతూ మాజీ ఎమ్మెల్యే కమిటీల నిర్మాణం వాటి నిర్వహణ తదితర అంశాలపై వారికి దిశానిర్దేశం చేస్తూ నేడు మండల స్థాయిలో జరుపుకున్న ఈ సమావేశం భవిష్యత్ కార్యాచరణతో ఆయా గ్రామాల వారీగా కూడా నిర్వహించుకోవడం జరుగుతుందని అందుకు రెండు గ్రామాలకు ఒక పరిశీలకుడు చొప్పున పార్టీ నియమించుకోవడం జరిగిందని రేపు ఆ పరిశీలకలు ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షలతో సమన్వయం చేసుకొని కమిటీల ఏర్పాటును త్వరితగసన పూర్తి చేసుకుని పార్టీకి వెన్నదన్నగా నిలిచే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపునిస్తూ వారందరిని కలుపుకొని ముందుకు సాగాలని ఆయన పార్టీ ముఖ్యులు అందరికీ దిశా నిర్దేశం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పార్టీ ఉపాధ్యక్షలు బలగ శ్రీరాములు నాయుడు, పార్టీ ప్రధాన కార్యదర్శి పోల సత్యనారాయణ కార్యక్రమంలో మాట్లాడుతూ ఇటీవలనే మాకు రాష్ట్ర పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల సారధ్యంలో కమిటీల ఏర్పాటుపై సమీక్ష సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగిందని కావున మనందరం కూడా మన గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధలై ముందుకు సాగాలని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం పాలనపై ప్రజలలో విశ్వాసం కోల్పోవడమే కాకుండా వారిపై తీవ్ర వ్యతిరేకం చూస్తున్న తరుణంలో ప్రధాన ప్రతిపక్షమైన మన వైసీపీ పార్టీ ప్రజల పక్షన పోరాడి వారికి అండగా నిలవాలని భవిష్యత్తు మనదే అన్న నమ్మకంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని మనందరికీ తప్పక మన పార్టీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో తగిన గుర్తింపు గౌరవం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల పార్టీ అధ్యక్షలు బొమ్మి రమేష్, ఎంపీపీ మజ్జి శోభారాణి, జడ్పిటిసి బలగ రేవతమ్మ, వైస్ ఎంపీపీలు సిద్దా జగన్నాథం, బంకురీ రవికుమార్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి మువ్వల సత్యం నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షలు కొండపల్లి బాలకృష్ణ, సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, మడక విశ్వనాథం, గండి శంకరరావు, ఎంద్రాపు తిరుపతిరావు, ధీళ్ల శివున్నాయుడు, మజ్జి శేఖర్ పెంద స్రవంతి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర మరియు నియోజకవర్గ అనుబంధ విభాగాల అధ్యక్షలు, ప్రధాన కార్యదర్శిలు, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**ఏపీఈపిడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.మల్లిఖార్జునరావు**



**సీతానగరం జనవరి 8 :** జిల్లాలోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నట్లు ఏపీఈపిడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ కె.మల్లిఖార్జునరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏపీఈపీడీసీఎల్ సీతానగరం సెక్షన్ కార్యాలయంలో సిజిఆర్ఎఫ్ చైర్ పర్సన్ డాక్టర్ బి.సత్యనారాయణ, మెంబర్ టెక్నికల్ శ్రీమతి సులేఖరాణి ఆధ్వర్యంలో 9వ తేదీ ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 01.30 వరకు సమస్యల పరిష్కార వేదిక నిర్వహించబడుతుందని తెలిపారు. కావున సీతానగరం మండలం మరియు పార్వతీపురం మన్యం జిల్లాలోని విద్యుత్ వినియోగ దారులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని విద్యుత్ సమస్య లను పరిష్కరించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## నేడు మన్యం కళావేదికగా నృత్య పోటీలు

**– హాజరుకానున్న రాష్ట్ర గిరిజన సంక్షమ శాఖ మంత్రి**

**– జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి**



**పార్వతీపురం, జనవరి 8 : మేజర్ న్యూస్ :** మన్యం కళావేదికగా నేడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉదయం 10:00 గం.లకు జిల్లా స్థాయి నృత్య పోటీలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మహిళా, శిశు సంక్షమ మరియు గిరిజన సంక్షమ శాఖ మంత్రి హాజరై పోటీలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. మండల స్థాయి పోటీలు బుధవారంతో ముగిసాయని, శుక్రవారం జిల్లా స్థాయి పోటీలు జరగనున్నట్లు చెప్పారు. సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ పోటీలు రెండు కేటగిరీలలో జరుగుతాయని 15 ఏళ్లు లోపు గల పిల్లలు ఒక విభాగం కాగా, 15 ఏళ్లు దాటిన వారు జనరల్ విభాగం కింద నిర్వహించ బడతాయని తెలిపారు. ఈ నృత్య పోటీల్లో గిరిజన,జానపద, దేశభక్తి నృత్యాలు మాత్రమే ప్రదర్శించవలసి ఉంటుందని, సినిమా నృత్యాలకు అనుమతి లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సంక్రాంతి సంబరాలు-2026' పురస్కరించుకొని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని కలెక్టర్ పిలుపు నిచ్చారు.

## బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం




**గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని కొమరాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి గొట్టాపు సుగుణకుమారి అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం బాల్య వివాహ ముక్తి భారత్ 100 రోజుల ప్రత్యేక కార్య క్రమంలో భాగంగా అంగన్వాడి వర్కర్ లు, వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కొమరాడ ఐసిడిఎస్ పిఓ సుగుణకుమారి మాట్లాడుతూ బాల్యవివాహరహిత మండలంగా గరుగుబిల్లి మండలంను తీర్చిదిద్దాల ని కోరారు.జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి ఏ సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తికాని బాలబాలికలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమన్నారు.అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని ఈసందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి సత్యనారాయణ హెచ్చరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచా రం అందించాలని పేర్కొన్నారు. కొమరాడ ఐ సి డి ఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి, రావివలస సెక్టార్ల సూపర్వైజర్ రౌతు లక్ష్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు అనర్థదాయకమని, చట్ట విరుద్ధమని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సభ్యులు ఎన్ ప్రసాదరావు, కౌన్సిలర్ జి తవిటినాయుడు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో ముగ్గుల పోటీలు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సంక్రాంతి సంబరాలు భాగంగా స్థానిక ఏరియా ఆసుపత్రిలో గురువారం ముగ్గులు పోటీలు మెడికల్ సూపరింటెండెంట్ డా.కె.చిరంజీవి ప్రారంభించారు. ఆర్ఎంఒ డా.రవి కుమార్ అన్ని విభాగాల మహిళ వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఆదానీ స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించడాన్ని తిరస్కరించండి : సిపిఎం




**బొబ్బిలి, జనవరి 08: మేజర్ న్యూస్ :** గతంలో వైసిపి ప్రభుత్వం ఆదాని స్మార్ట్ మీటర్లు ఒప్పందాన్ని వ్యతిరేకించండి ఆ స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రచారం చేసిన కూటమి ప్రభుత్వం అవే ఆదాని స్మార్ట్ మీటర్లు ఇళ్లకు బిగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. శంకర్రావు అన్నారు. కరెంటు చార్జీలు భారీగా పెరిగే ఈ స్మార్ట్ మీటర్లను తిరస్కరించాలి అని పిలుపునిచ్చారు. షాపులకి బిగించిన స్మార్ట్ మీటర్లు డబ్బులు పెట్టి రీఛార్జ్ చేసుకుంటే ఎప్పుడు ఆగిపోతాయో తెలియదు, యూనిట్ కి ఎంత రేటు పడుతుందో తెలియదు. ఈ స్మార్ట్ మీటరు ప్రజలకు ఎటువంటి సమాచారం చూపించదు వాడిన కరెంటుకు విపరీతంగా చార్జీలు పెంచి ప్రజలపై మోయలేనిభారం పడుతుందని అన్నారు. షాపులకు బిగించిన స్మార్ట్ మీటర్ల వలన షాపుల యాజమాన్యాలు గగ్గోలు పెడుతున్నారు ఒక్కో స్మార్ట్ మీటరు 10250 ఆదానికి ప్రజలు కట్టాల్సి ఉంటుంది. ప్రజలకు తీవ్రంగా నష్టం చేసే విద్యుత్తు ప్రైవేటీకరణ ఆదానితో చేసుకున్న ఒప్పందాన్ని కూటమి ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆదాని స్మార్ట్ మీటరు బిగించడానికి వస్తున్నారు ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు బలవంతంగా బిగించడానికి ప్రయత్నం చేస్తే సిపిఎం పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ ప్రెస్ మీట్ లో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ సింగిరెడ్డి గోపాలు పెన్షనర్స్ సంఘం నాయకులు వి. శేషగిరి పాల్గొన్నారు.

# డొంకిన వలస అంగన్వాడీ, సచివాలయం తనిఖీ

– ఎంపీడీవో ఎస్.రామకృష్ణ



**బాడంగి, జనవరి 8, మేజర్ న్యూస్ :** ఫీల్డ్ విజిట్‌లో భాగంగా డొంకిన వలస గ్రామ సచివాలయ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను ఎంపీడీఓ ఎస్. రామకృష్ణ గురు వారం సందర్శించారు. ఈ సంద ర్భంగా అంగన్వాడి సిబ్బంది పనితీరు, పిల్లల హాజరు, పౌష్టికాహార పంపిణీ, నిల్వలను పరిశీలించారు. పిల్లలకు, అర్హులైన గర్భిణీలుఉబాలింతలకు ప్రభుత్వం అందజేస్తున్న పోషకాహారం సక్రమంగా అందుతున్నదీ లేదీ అడిగి తెలుసుకున్నారు. తక్కువ బరువు పిల్లలు, ఎనీమియా అంశాలపై సమీక్ష చేసి ఆరోగ్యంపై తగు సూచనలు ఇచ్చారు. అనంతరం డొంకిన వలస, బాడంగి గ్రామ సచివాలయాలను పర్యవేక్షించి సిబ్బందికి సమయపాలన, ప్రజలతో మర్యాదగా వ్యవహరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు.

# పునరావాసం కల్పించకుండా పొమ్మంటే ఎలా?

– బైరెడ్డిపాలెం ప్రభుత్వ బడికి తప్పని కష్టాలు

– పాఠశాలను ఖాళీ చేయాలంటూ ఉన్నతాధికారుల ఆదేశాలు

– దిక్కుతోచని స్థితిలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు






**భోగాపురం, జనవరి 9: మేజర్ న్యూస్ :** విమానాశ్రయం రావడంతో ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే బైరెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలకు మాత్రం విమానాశ్రయం పట్టిన గ్రహణంలా వీరిని వేధిస్తోంది. పాఠశాల భవన నిర్మాణ స్థలం విమానాశ్రయ భూసేకరణలో పోవడంతో వీరికి ఎలాంటి పునరావాస కేంద్రం కల్పించకుండా ఇక్కడి నుండి తరలి వెళ్ళమంటూ అధికారులు తీవ్ర ఒత్తిడి తేవడం గమనార్హం. 36 మంది విద్యార్థులు ఉన్న ఈ పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. ఇప్పటికే ఈ పాఠశాల భవన నూతన నిర్మాణానికి సంబంధించి సుమారు రూ.24 లక్షలు ప్రభుత్వం కేటాయించడం అందరికీ తెలిసిన విషయమే. నిధులు కేటాయింపు జరిగినప్పటికీ తల సేకరణ విషయంలో రెవిన్యూ అధికారులు సైతం కొంత తడబాటు చెందడంపై గ్రామస్తులు సైతం నిరాకరించారు. గెడ్డ వాగులో స్థలాన్ని కేటాయించడంపై భవిష్యత్తులో ముప్పు ఉండడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా భవనం కట్టినట్లయితే భవిష్యత్తులో ఇబ్బందులు కలుగుతాయని ఆలోచనకు గ్రామస్తులు, గ్రామ పెద్దలు సైతం నిరాకరించారు. అప్పటినుంచి స్థల సేకరణ విషయం సందిగ్ధంలో చిక్కుముడిలా మిగిలిపోయింది. గత రెండు రోజుల క్రితం నుంచి పాఠశాలను విడిచి వెళ్లాలంటూ ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తున్నారంటూ పాఠశాల హెచ్ఎం జె.ఈశ్వరమ్మ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి పునరావాసం కల్పించకుండా విద్యార్థులను ఎక్కడికి తీసుకెళ్లాలని, వీరికి ఎలా విద్యాబోధన చెప్పాలంటూ తీవ్ర మదన పడుతున్నారు. దీనిపై అధికారులు ఎలా స్పందిస్తారో, ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచిచూడాలి. లేదంటే గ్రామస్తులంతా కలిసి కలెక్టరేట్ ను ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామంటూ గ్రామంలో పలువురు చెబుతున్నారు.

## స్వచ్ఛ సంక్రాంతికి బాడంగి సన్నద్ధం

# శానిటేషన్ పనులపై ఎంపీడీఓ రామకృష్ణ క్షేత్రస్థాయి తనిఖీ





**బాడంగి, జనవరి 8, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా బాడంగి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో శానిటేషన్ కార్యక్రమాలు చురుగ్గా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం లక్ష్మీపురం మరియు డొంకిని వలస గ్రామపంచాయతీల్లో చేపడుతున్న శానిటేషన్ పనులను ఎంపీడీఓ ఎస్.రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర సిబ్బందితో కలిసి పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు మరింత సమర్థవంతంగా నిర్వహించాలంటూ సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. స్వచ్ఛత కార్యక్రమాలను నిరంతరంగా కొనసాగిస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

# మున్సిపల్ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ శరత్ బాబు



**బొబ్బిలి , జనవరి 08: మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ శాసన సభ్యులు బేబి నాయన ఆదేశాలతో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ రాంబార్కి శరత్ బాబు బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. వీటిలో 12వ వార్డు ఎగువ కూరాకుల వీధి నందు పొందూరు పైడితల్లి ఇంటి నుండి పతివాడ బాలకృష్ణ ఇంటి వరకు సిసి కాలువలు నిర్మాణం, 13 వ వార్డు : మహారాణి పేట నందు కొంగరపు శ్రీను ఇంటి నుండి వేమూరి హేమలత ఇంటి వరకు సిసి కాలువ నిర్మాణం, చేయుటకు మరియు సబ్బి రమణ ఇంటి వద్ద నుండి చొక్కాపు శ్రీను ఇంటి వరకు సిసి కల్వర్ట్‌లు నిర్మాణం చేయుటకు, 20వ వార్డు చీపురుపల్లి వీధి గాంధీ బొమ్మ దగ్గర ముప్పాళ రామకృష్ణ ఇంటి నుండి వాడపల్లి త్రినాథ రావు ఇంటి వరకు పైప్ లైన్లు వేయుటకు, 20వ వార్డు - మెహర్ కాలనీ నందు గెంబలి రమేష్ ఇంటి నుండి కింతలి సూర్యనారాయణ ఇంటి వరకు మరియు పెదిరెడ్ల శారదా ఇంటి నుండి అమరచంద్ర నాయుడు ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేయుటకు, 23 వ వార్డు మల్లమ్మ పేట నందు పార్వతి దేవి టెంపుల్ దగ్గర సిసి రోడ్డు మరియు సిసి కల్వర్ట్నిర్మాణం చేయుటకు, అలాగే 23 వ వార్డు రామన్న దొర వలస నందు కోరలాపు రామారావు ఇంటి నుండి నవ్య జూట్ మిల్ వరకు సిసి రోడ్డు వేయుటకు 15 వి ఆర్థిక సంఘ నిధులు, సాధారణ నిధులు,బుడా నుంచి వచ్చిన నిధులతో బొబ్బిలి పట్టణ అభివృద్ధికి శంఖుస్థాపన చేయడం జరిగిందని చైర్మన్ శరత్ తెలిపారు.ఈ పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మరియు సంబంధిత కాంట్రాక్టర్లు వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి కమీషనర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.కిరణ్ కుమార్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్స్ ఎఎస్ కోటేశ్వరరావు, మరియు గుప్తా,12వ వార్డు మెంబరు సావు శారద, సావు శ్రీహరి, 13వ వార్డు మెంబరు బొట్టా తిరుపతి , బొట్టా శివ, 20వ వార్డు మెంబరు సాల స్వప్న దేవి,సాలా రమేష్, 23వ వార్డు మెంబరు కోర్లాపు రామారావు, వార్డు ఇంచార్జిలు, టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

# సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తెరవాలి

**మెంటాడ, జనవరి08, మేజర్ న్యూస్ :** పది సంవత్సరాలలోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన ఖాతాలను తెరిచే విధంగా సిబ్బంది కృషి చేయాలని విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కె. శ్రీనివాసు అన్నారు.గురువారం స్థానిక సబ్ పోస్ట్ ఆఫీసు ను వార్షిక తనిఖీలో భాగంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ ఆఫీసు పథకాలను ప్రజలకు వివరించి, వినియోగించుకునే విధంగా ప్రచారం చేయాలని కోరారు.సుకన్య మహోత్సవ మేళాను విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ పి.సాయి కృష్ణ, బిపియంలు, ఎబిపియంలు,పాల్గొన్నారు.



## రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ



**బాడంగి, జనవరి 8, మేజర్ న్యూస్ :** మండలంలోని కోడూరు గ్రామంలో రీఉసర్వే పూర్తయిన రైతులకు గురువారం పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోడూరు గ్రామానికి చెందిన రాష్ట్ర కొప్పులవెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు మాట్లాడుతూౌ కూటమి ప్రభుత్వం రైతులకు రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను అందిస్తోందని తెలిపారు.ప్రతి పట్టాదారు పాస్‌పుస్తకంపై క్యూఆర్ కోడ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందదని, దానిని స్కాన్ చేస్తే సంబంధిత భూమి లొకేషన్ వివరాలు వెంటనే తెలుసుకోవచ్చని చెప్పారు. ఆధునిక సాంకేతికతతో భూముల డిజిటలైజేషన్ చేసి భూయజమానుల హక్కులను పరిరక్షస్తున్నామన్నారు. గతంలో మాజీ సీఎం జగన్ ఫొటోతో ఉన్న పట్టాదారు పాస్‌పుస్తకాలను ఇచ్చి రైతులను మోసం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అప్పలనాయుడు, వీఆర్వో అప్పన్న, ఎంపీటీసీ ప్రతినిధి ఎం.రమేష్, ఉపసర్పంచ్ రెడ్డి కృష్ణ, నాయకులు కొల్లి చిన్నంనాయుడు, కొల్లి సత్యారావు, కొల్లి అప్పలనాయుడు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**- ఇన్‌ఛార్జ్ కమిషనర్ అప్పలరాజు**



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 8:మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నివ్వాలని సచివాలయ కార్యదర్శులకు ఇన్ ఛార్జ్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు ఆదేశించారు. బుధవారం నగరంలోని 18 వ నెంబర్ సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. విధులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలు శతశాతం అమలయ్యే విధంగా చూడాలని ఆదేశించారు. కార్యదర్శుల పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని చెప్పారు. ముఖ్యంగా ప్రజల నుండి వచ్చిన వినతులు పరిష్కారమయ్యే దిశగా కృషి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.

## నగర పాలక సంస్థ కమిషనర్‌గా బాలస్వామి?



**విజయనగరం కార్పొరేషన్, జనవరి 8: మేజర్ న్యూస్ :** విజయనగరం నగర పాలక సంస్థ కమిషనర్ గా బి. బాలస్వామి బదిలీపై వస్తారని తెలిసింది. ఈమేరకు అతిత్వరలో ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఆయన అనంతపురం నగర పాలక సంస్థ కమిషనర్ గా పని చేస్తున్నారు. ఇంతవరకు ఇక్కడ కమిషనర్ గా పనిచేసిన పల్లి నల్లనయ్య జీవీఎంసీ అడిషనల్ కమిషనర్ గా బదిలీ అయిన సంగతి తెలిసిందే. మంగళవారం సాయంత్రం అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజుకు ఛార్జ్ అప్పగించి రిలీవ్ అయ్యారు. ఈ నేపథ్యంలో బాలస్వామి ఇక్కడికి బదిలీపై వస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# ముంజేరులో ఐటీ పార్కుకు భూముల పరిశీలన

**- ఆర్‌ఎంజెడ్ సంస్థ ప్రతినిధులతో ఆర్డీవో బృందం పర్యటన**



**భోగాపురం, జనవరి 8: మేజర్ న్యూస్ :** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పరిసర ప్రాంతాలను అభివృద్ధి పదంలో తీసుకెళ్లాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడేలా ఉన్నాయంటూ నిపుణులు అంచనా వేస్తున్నారు. గురువారం ఆర్డీవో కీర్తి ఆర్‌ఎంజెడ్ సంస్థకు చెందిన సభ్యులతో కలిసి ముంజేరు రెవెన్యూ భూములను ఆమె పరిశీలించారు. ఈ ప్రాంతంలో డేటా సెంటర్, ఐటి పార్కుల ఏర్పాటు దిశగా పలు ప్రభుత్వ జిరాయితీ భూములను సైతం తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్న భూములను గుర్తించి రికార్డులు, సాటిలైట్ మ్యాప్ల ద్వారా భూముల స్థితిగత వివరాలతో పాటు తదితర అంశాలను ఆర్‌ఎంజెడ్ సంస్థ సభ్యులకు ఆర్డీవో వివరించారు. అయితే ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములు తక్కువగా ఉండడం, జిరాయితి డి పట్టా భూములు ఎక్కువగా ఉండడంతో రైతులంతా భూములు ఇచ్చేందుకు సుముఖంగా లేరంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా వాణిజ్య వ్యాపారంగ సంస్థలు ఈ పరిశ్రమలు ఏర్పాటు వలన ఈ ప్రాంతంలో ఉపాధి లభిస్తుందని అధికారులు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ రమణమ్మ, మండల సర్వేయర్ శివాజీ, వివిధ శాఖల అధికారులు, విలేజ్ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

# సహకార ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**- వైఎస్ఆర్‌టీయూసీ కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు**



**నెల్లిమర్ల, జనవరి 8, మేజర్ న్యూస్ :** వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల న్యాయమైన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వైఎస్ఆర్ సీపీ కార్మిక విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి దవళ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల, గుర్ల మండలాల వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగులు గుర్లలో నిర్వహిస్తున్న దీక్ష శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. సహకార ఉద్యోగుల చేపడుతున్న ఈ న్యాయమైన ఉద్యమానికి వైఎస్ఆర్ టీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర నాయకత్వానికి నివేదించి, వాటి పరిష్కారానికి తమ వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో సహకార ఉద్యోగులు చేపట్టే ఏ ఉద్యమానికైనా వైఎస్ఆర్ టీయూసీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల, గుర్ల మండలాలకు చెందిన సహకార సంఘాల ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 60 విజయాలు

**- పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ బంగారు రాజు వెల్లడి**





గత వైకాపా ప్రభుత్వ తప్పిదాల వలన రాష్ట్రం చిన్న భిన్నమైందని, కుదేలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి అహర్నిశల శ్రమిస్తూ 18 నెలల కాలవ్యవధిలోనే 60 విజయాలు కూటమి ప్రభుత్వం సాధించిందని మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల తెదేపా నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగారు రాజు అన్నారు. మండలంలోని లంకలపల్లి పాలెం రెవిన్యూ గ్రామంలో పట్టాదార్ పాస్ పుస్తకాల కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ బంగారు రాజు మాట్లాడుతూ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనందన కొత్తగా ఏర్పాటు అయిన ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు సమర్థుడని భావించి తెదేపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తేవడంతో చిన్న భిన్నమైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన చంద్రబాబు నాయుడు తర్వాత ఐదేళ్ల కాలంలో వైకాపా అధికారుల్లోకి వచ్చేక రాష్ట్రం చిన్న భిన్నం అయిందని, పాలన విధ్వంసకరంగా మారడంతో మరలా ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు కే అధికారాన్ని కట్టబెట్టడంతో అధికారులకు వచ్చిన 18 నెలల్లోనే 60 విజయాలను సాధించినట్లు బంగార్రాజు పేర్కొన్నారు.

ఒక పైపు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడమే కాకుండా మరోవైపు అభివృద్ధి కార్యక్రమాల పరుగు పెట్టిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులను తీసుకురావడానికి లోకేష్ విదేశాలకు వెళ్లి మరి అనేక ప్రాజెక్టులను తీసుకువస్తున్నారని, రానున్న కాలంలో యువతకు 20 లక్షల పై బాటనే ఉద్యోగాలు సాధిస్తారు అన్న విశ్వాసాన్ని బంగారు రాజు వ్యక్తం చేశారు. విజన్ ఉన్న నాయకుడు, రాష్ట్ర మణిహారం అయిన నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్ర వెనుకబాటుతనాన్ని చూసి అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో భోగాపురం ఎయిర్పోర్టును చంద్రబాబు నాయుడు తీసుకువస్తే వైకాపా నాయకులు అసత్య ప్రచారాలు చేయడం భావ్యం కాదంటూ బంగార్రాజు విమర్శించారు. గత వైకాపా ప్రభుత్వం భూములు సర్వే పేరుతో సర్వేలను తప్పుడు తడకలుగా నిర్వహించడమే కాకుండా, భూముల పాస్ పుస్తకాలు కూడా జగన్మోహన్ ఫొటోలతో ముద్రించడం ఎంతవరకు సమంజస్మాన్ని ప్రశ్నించారు. రైతుల భూహక్కులను కాపాడుతూనే ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం రైతులకు న్యాయం చేస్తుందని, భూములు సర్వేల దిద్దుబాటులను కూడా సరి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు బంగార్రాజు స్పష్టం చేశారు. లంకలపల్లి పాలెం గ్రామానికి అనుసంధాన రహదారులైన చౌడువాడతోపాటు నక్కన పేట గ్రామాలకు అనుసంధానమైన రహదారులను నిర్మించాలని మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగారు రాజును కోరగా ఇప్పటికే ఆ రహదారులను అంచనాలు వేయడమే కాకుండా అనుమతులు కూడా వచ్చాయని, రూ.4 కోట్ల విలువ చేసే ఈ రహదారులను త్వరలో ప్రారంభించినట్లు బంగార్రాజు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను బంగారు రాజు చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమణ, తెదేపా రాష్ట్ర కార్యదర్శి చిన్నం నాయుడు, మండల తెదేపా అధ్యక్షుడు శంకర్రావు, గ్రామ నాయకులు ఐ టీవీ శ్రీనివాసరావు, సర్పంచ్ ప్రతినిధి రౌతు సాయికుమార్, ఆర్ఎస్ డిటి కళ్యాణి తదితరులు పాల్గొన్నారు

# గ్రంథలయ సంస్థ చైర్మన్ నియామక అధికారిక జీవో విడుదల

– ఉమ్మడి జిల్లాల గ్రంథలయ సంస్థ చైర్మన్ గా డొంకాడ రామకృష్ణ – “డొంకాడ”కు గ్రంథలయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబెట్టిన అధిష్టానం
– జీవో విడుదల చేసిన పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ – త్వరలోనే ప్రమాణ స్వీకారం చేయనున్న డొంకాడ రామకృష్ణ



**గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్ :** గ్రంథలయ సంస్థలకు ప్రభుత్వం చైర్మన్ లను నియమించిన నేపథ్యంలో ఉమ్మడి విజయనగరం పార్వతీపురం మన్యం జిల్లాల గ్రంథలయ సంస్థ చైర్మన్ గా అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డొంకాడ రామకృష్ణ నియామకానికి సంబంధించి పాఠ శాల విద్యాశాఖ నుంచి అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి.ఈ మేరకు ఉమ్మడి విజయనగరం,పార్వతీపు రం మన్యం జిల్లాల గ్రంధాలయ సంస్థ అధ్యక్షులుగా డొంకాడ రామకృష్ణను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ పాఠశా లల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ నుంచి ఉత్తర్వులు వెలువడ్డా యి.పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి నుంచి నియామక ఉత్తర్వులు వెలువడటంతో త్వరలోనే కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులుగా డొంకాడ రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.కురుపాం నియోజక వర్గంతో పాటు జియ్యమ్మవలస మండలంలోతెలుగుదేశం పార్టీ పటిష్టత కోసం తన వంతు కృషి చేశారు.ఈనేపథ్యంలోనే డొంకాడ రామకృష్ణకు ఉమ్మడి విజయనగరం, పార్వతిపురం మన్యం జిల్లాల గ్రంధాల సంస్థ చైర్మన్ పదవి వరించింది.అదే విధముగా అరకు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు డొంకాడ రామకృష్ణకు సముచిత స్థానం దక్కింది.సుదీర్ఘ రాజకీయ అనుభవశీ కలిగిన..అదే విధంగా డొంకాడ రామకృష్ణ పార్టీకి అంది స్తున్న సేవలను గుర్తించిన తెలుగు దేశం పార్టీ అధిష్టానం జిల్లా గ్రంథ లయ సంస్థ చైర్మన్ పదవిని కట్టబె ట్టింది.తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ జియ్యమ్మవలస మండ లంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేయడంతో పాటు పార్టీ కార్యక్రమా లను విజయవంతంగా నిర్వహించ డంలో తనదైన ప్రతిభ కనబరచ డంతో డొంకాడ రామకృష్ణకు జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ పదవి వరించింది.పార్టీ అమలు చేస్తున్న కార్యక్రమాలతో పాటు పార్టీని ముందుకు నడిపించడంలో చురుకైన పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో పార్టీ అధిష్టానం గుర్తించి అరకు పార్లమెం టు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డొంకాడ రామకృష్ణకు జిల్లా ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథల సంస్థ చైర్మన్ పదవిని ఇవ్వాలని అధిష్టానం భావించి పదవిని కట్టబెట్టడంతో డొంకాడ రామకృష్ణపై మరింత బాధ్యత పెరిగింది.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులుగా ఎన్నికైన తోయక జగదీశ్వరి విజయంలో తన శక్తి వంచన లేకుండా కృషి చేశారు.పార్టీకి తాను చేసిన సేవలను గుర్తించి ఎలా గ్రంథలయ సంస్థ చైర్మన్ గా పదవి కట్టబెట్టడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో పాటు, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖమంత్రి నారా లోకేష్, స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి ఈసందర్భంగా డొంకాడ రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

# సంతోషపురంలో పారిశుధ్యం మెరుగుకు చర్యలు





**గరుగుబిల్లి, జనవరి 8, మేజర్ న్యూస్ :** సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ఉండేలా మండల పరిధిలోని సంతోషపురం గ్రామ పంచాయతీలో గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి తవిటినాయుడు(రాంబాబు) ఆధ్వ ర్యంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగు తుంది.ఈమేరకు గ్రామ పంచాయ తీలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతోందని సర్పంచ్ అంబటి రాంబాబు తెలి పారు.అదే విధంగా సర్పంచ్ అంబటి రాంబాబు ఆధ్వర్యంలో పారిశుధ్యం మెరుగు పరిచే పనులు జరుగుతు న్నాయి.గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా కాలువల్లో పూడికలు తొలగించడం తోపాటు గ్రామ శివారున రహదారికి ఇరువైపులా వున్న తుప్పలు,డొంకలు తొలగించడంతో పాటు కాలువల్లో ఎక్కడ మురుగు నీరు నిల్వ ఉండ కుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతోందని గ్రామ పంచాయతీ సర్పంచ్ అంబటి రాంబాబు వెల్లడించారు.గ్రామంలోని ఆయా వీధులలోని పక్కా కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా ఉండేలా పూడికలు తొలగించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందని తెలిపారు.ఈమేరకు గ్రామంలోని ఆయా వీధుల్లోని పక్కా కాలువల్లో పూడికలు తొలగించిన అనంతరం ట్రాక్టర్లతో గ్రామ శివారు తరలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీలో వ్యాధులు ప్రబల కుండా ఉండేందు కు మరియు దోమల నివారణకు గ్రామంలోని ప్రధాన వీధితో పాటు ఆయా వీధుల్లోని కాలువల్లో పూడిక లు తొలగించేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొ న్నారు. గ్రామ పంచాయతీ పరిధిలో పలుచోట్ల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపడుతు న్నామన్నారు.పూడికలు తొలగించి న అనంతరం కాలువల్లో బ్లీచింగ్, ఫినాయిల్ వేయించడం జరుగుతుం దని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ లో మంచినీటి బోరు బావులు, రక్షత మంచినీటి పథకాల సమీపంలో నీరు నిల్వ ఉండకుండా ఉండేలా సమీపం లోని కాలువలోకి మళ్లించడం జరిగిందని సర్పంచ్ అంబటి తవిటినాయు డు (రాంబాబు), కార్యదర్శిలు తెలిపారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే..

– రైతుల భూ హక్కులకు మరింత భద్రత కే.పాస్ పుస్తకాలు పంపిణీ – టిడిపి మండల పార్టీ నాయకులు కంకనాపల్లి అరవింద్



**సీతానగరం జనవరి 8, మేజర్ న్యూస్ :** దేశంలోనే విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వా నికే దక్కుతుందని పెదభోగిల మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ మండల టిడిపి పార్టీ నాయకులు కంకణపల్లి అరవింద్ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజా సంక్షమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు విద్యుత్ చార్జీల నుండి ఉపశమనం కల్పించేందుకు ప్రతి యూనిట్ కు 13 పైసల వంతున చార్జీలు తగ్గించడం జరిగిందని విద్యుత్ ఛార్జీలు తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానికి దక్కుతుందని గత ప్రభుత్వం ప్రజలపై కోట్ల రూపాయలు భారాన్ని మోపి తే ,తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం విద్యుత్ చార్జీల ను తగ్గించడం జరిగిందని రైతులకు సంబంధించిన భూహక్కు లకు మరింత భద్రత కల్పించే దిశగా తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఇందులో భాగంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్త కాలు రైతులకు అందించడం జరుగుతుందని.రైతు భూహక్కులకు పూర్తి భద్రత కల్పిస్తూ రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలు అందించడం రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారని రాష్ట్రంలో ఆర్థిక పరిస్థి తి క్లిష్టంగా ఉన్నప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు నడిపి స్తున్నారని .అదే విధంగా సోలార్ పవర్ వినియోగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడు తుందని అలాగే స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉండి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి ఒక్క అడుగు వేస్తూ ప్రతి రాజకీయ నాయకులకు ఆదర్శంగా ఎమ్మెల్యే బోనల విజయ్ చంద్ర ఉంటున్నారని అన్నారు.

## కోట సీతారాంపురంలో
## ప్రకృతి వ్యవసాయంపైన అవగాహన కార్యక్రమం



**సీతానగరం, జనవరి 8 మేజర్ న్యూస్ :** మండలం కోట సీతారాంపురం గ్రామం లో ప్రకృతి వ్యవసాయం పైన మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ అవినాష్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రెడ్డి అన్నపూర్ణ సమక్షంలో ప్రకృతి వ్యవసాయం వలన ఉపయోగాలు మరియు కాషాయాల, ద్రావణాలు వలన ప్రయోజనాలు తెలియా జేయడమైనది. అందులో భాగంగా కె రామారావుకి రబీ లో సాగుచేయడానికి మైసూర్ మల్లికా దేశీ వరి రకాన్ని ఇవ్వడం జరిగింది . ఈ దేశీ రకం బియ్యం తినడం వలన ఆరోగ్యం బాగుతుందని ఇందులో వివిధ రకాల పోషకాలు ఉంటాయని తెలియజేశారు గ్రామం నేషనల్ మిషన్ ఫర్ నాచురల్ ఫార్మింగ్ లో భాగంగా 2025 సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా తీసుకొన్నారు. గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విస్తరణ చేయుటకు ఒక సదుపాయ కర్తను నియమించి ప్రతి రైతుకు ప్రకృతి వ్యవసాయం విస్తరింప చెయ్యాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ టెక్నికల్ అధికారి కె ప్రకాష్ గ్రామంలో పండిస్తున్న పంటలకు ప్రకృతి వ్యవసాయ వనరులు ఏ విధంగా వాడాలని తెలియజేశారు. ఎం శ్రావణ్ కుమార్ జిల్లా వ్యవసాయ ప్రకృతి ప్రబంధుకులు గ్రామాల్లో 125 రైతులను గుర్తించి వారికి ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు తీసుకెళ్లుటకు ప్రణాళిక చేశామని తెలియజేశారు. అనంతరం అవినాష్ మండల వ్యవసాయ అధికారి ప్రకృతి వ్యవసాయ చేయడం వలన భూమి, పంటల ఆరోగ్యం మరియు మానవుల ఆరోగ్యం బాగుపడుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గ్రీన్ అంబాసిడార్లకు
# పండగపూట పస్తులేనా..?

**తక్షణమే జీతాలు చెల్లించాలి : సిఐటియు డిమాండ్**



**సీతానగరం జనవరి 8 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు నెలల తరబడి జీతాలు లేక తమ కుటుంబాలను పస్తులతో ఉంచడంలో మానసికంగా ఆవేదనకు గురవుతున్నామని, రోజు మాతో పనులు చేయించుకుంటున్న అధికారులకు, ప్రజా ప్రతినిధులు గాని గ్రీన్ అంబాసిడర్ సమస్యలు పట్టకపోవడం అన్యాయం.18 నెలలు వరకు బకాయిలు ఉన్నాయని, క్రిస్మస్ పండగ సందర్భంగా జీతాలు చెల్లిస్తారని,చకోర పక్షల్లా ఆశతో ఎదురు చూసామని, ఒక్క పైసా విడుదల చేయలేదు, ఇలా అయితే మా కుటుంబాలను ఎలానెట్టు కొస్తామని, రోజు పంచాయితీలను తనిఖీ చేస్తున్న జిల్లా స్థాయి అధికారులుసమస్య పరిష్కారానికి కృషి చేయాలని, కనీసం ఈ పండగ పూటైనా సంక్రాంతికి జీతాలు చెల్లించాలని, సీఐటీయూ మండల కార్యదర్శి గవర వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రీన్ అంబాసిడర్లు మండల ఎంపీడీవో గారికి ఏవో గారి ద్వారా వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జలుమూరు గౌరు, సిల్లా పోలీసు, పెంకి తిరుపతి, వెలగల పైడిపు నాయుడు, మండంగి శ్రీరాములు, సింహాచలం తదితర గ్రీన్ అంబాసిడర్‌లు పాల్గొన్నారు.

# చిచ్చరపిడుగు వరుణవి ఆటపాటలకు ముగ్ధులైన మెగాస్టార్

**– జీ తెలుగు సరిగమప లిటిల్ ఛాంప్స్ గ్రాండ్ ఫినాలే ఈ శనివారం రాత్రి 9 గంటలకు!**

**విశాఖపట్నం, జనవరి 08** 2026: బుల్లితెరపై అత్యంత ప్రజాదరణ పొందిన జీ తెలుగు సింగింగ్ రియాలిటీ షో 'సరిగమప లిటిల్ చాంప్ప తుది అంకానికి చేరుకుంది. ఈ మెగా గ్రాండ్ ఫినాలే జనవరి 10 (శనివారం) రాత్రి 9 గంటలకు ప్రసారం కానుంది. ఈ సందర్భంగా విడుదలైన ప్రోమోలో మెగాస్టార్ చిరంజీవి అద్భుత ప్రతిభతో ఆకట్టుకుంటున్న చిన్నారి వరుణవిని కలిసి ఆశీర్వదించారు. షో ఆరంభం నుంచీ తన గాత్రంతోనే కాకుండా బుజ్జిబుజ్జి మాటలతో ఎందరో అభిమానులను సంపాదించుకుంది వరుణవి. తన ముద్దుముద్దు మాటలతో, అద్భుతమైన గాత్రంతో మెగాస్టార్ చిరంజీవిని కూడా ఫిదా చేసింది. ముఖ్యంగా 'ఏం పిల్లో.. నీ ముక్కు మీద కోపం' అంటూ ఈ చిన్నారి పాడిన తీరుకు మెగాస్టార్ ముగ్ధులయ్యారు. వరుణవి ప్రతిభను చూసి ఆశ్చర్యపోయిన ఆయన, ఆమె భవిష్యత్తు బాధ్యతను, అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను తాను అందిస్తానని ఆమె తల్లిదండ్రులకు హామీ ఇచ్చారు. వరుణవి ప్రతిభను



కొనియాడుతూ, ఆశీస్సులు అందజేశారు. ఈ అపురూప కలయికలో సరిగమప లిటిల్ చాంప్స కార్యక్రమాన్ని హెూస్ట్ చేస్తున్న యాంకర్ సుధీర్, జడ్జీలుగా వ్యవహరిస్తున్న దర్శకుడు అనిల్ రావిపూడి, సినీ గేయ రచయిత అనంత్ శ్రీరామ్, వరుణవి తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారి వరుణవి చిరంజీవితో కలిసి చేసిన అల్లరి మిస్ కాకుండా ఈ శనివారం రాత్రి 9 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే సరిగమప లిటిల్ చాంప్స్ గ్రాండ్ ఫినాలేలో చూసేయండి.

## జిల్లా పరిషత్ నిధులతో విద్యార్థులకు త్రాగునీరు



**జలుమూరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలోని జడ్పీహెచ్ఎస్ పాగోడు పాఠశాల విద్యార్థులకు జలుమూరు జడ్పిటిసి మెండ విజయశాంతి చొరవతో 2.50 లక్షల నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు మంచినీటి సదుపాయము కల్పించే నిమిత్తము సుమారుగా 200 అడుగుల పైబడి డ్రింకింగ్ బోరు తీయడం జరిగింది అని ప్రధానోపాధ్యాయులు కోటి బాబు తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులకు త్రాగునీటి సమస్య, ఇతర అవసరాల నిమిత్తము రన్నింగ్ వాటరు పుష్కలంగా లభిస్తుందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఐడెంటిఫికేషన్ కార్డును ఎస్ఎంసి చైర్మన్ మంత్రి వెంకట్ రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నక్క కోటి బాబు, సిఆర్ఎంటి పట్ట వైకుంఠరావు, గ్రామ పెద్దలు చేతుల మీదుగా అన్ని తరగతుల విద్యార్థులకు అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఐడీ కార్డులకు అయ్యే ఖర్చు పిల్లలు అందరు కలెక్షన్స్ చేసుకొని ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మంత్రి అ పున్న,పంగ రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## బలద బాధితునకు సహాయం అందజేసిన

**: ఎమ్మెల్యే ఎంజిఆర్**



**కొత్తూరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన బెహరా శంకరరావు కు ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరైన 80,916 రూపాయల చెక్కును తన క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే మామిడి గోవిందరా వు అందజేశారు. శంకరరావు ఇటీవల మేడపై నుండి జారి పడిపోవడం తో రెండు కాళ్ళు విరిగిపోయాయి. చికిత్స కోసం ఆసుపత్రిలో చేరి ఆపరేషన్ చేయించుకొన్నారు. ఆర్థిక ఇబ్బందుల వలన మందులు తదుపరి వైద్య సహాయం చెయించుకోలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక తెలుగుదేశం నేతలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే పరిస్థిని గమనించి ముఖ్యమంత్రి సహాయానిదికి ప్రతిపాదనలు పంపించగా ముఖ్యమంత్రి కార్యాలయం మంజూరు చేసింది. ఆపద లో ఉన్న వారికి సియం సహానిది ఎంతో ఉపయోగ పడుతుందని దీనిని ప్రజలు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో బాదితుని కుటుంబ సభ్యులతో సహా కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మాతల గాంధీ, మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు అరువోలు దశరథరావు,మాజీ సర్పంచ్ పైల లక్ష్మణరావు , తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జానీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్..



**నరసన్నపేట, జనవరి 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో "జానీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ "ను శు క్రవారం నుండి నిర్వహిస్తున్నట్లు వై ఎం సి ఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు తెలియజేశారు. నరసన్నపేట నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీలలో 25 జట్లు పాల్గొంటున్నాయని, 14వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. స్థానిక వై ఎమ్ సి ఎ కార్యాలయంలో పోటీలు నిర్వహణ డ్రా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎంసిఎ సెక్రటరీ గొద్దు చిట్టిబాబు, ఏసీఏ కోచ్ శ్రీనివాస్, అజయ్, శివాజీ, సాయి, సృజన్ పాల్గొన్నారు. టోర్నమెంట్ విజేతలకు విన్నర్, రన్నర్ కు, టోర్నమెంట్ షీల్డ్, మేమెంటోస్, నగదు బహుమతులు అందజేస్తామని చిట్టిబాబు తెలియజేశారు. జానీ జ్ఞాపకార్థం నిర్వహించే ఈ క్రికెట్ పోటీలలో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో, పాల్గొని తమ సత్తా చాటాలని, విజేతగా నిలిచేందుకు కృషి చేయాలని చిట్టిబాబు ఆకాంక్షించారు.

## డ్రగ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమం




**శ్రీకాకుళం, జనవరి 8, మేజర్‌న్యూస్:** చింతాడ గ్రామంలో జరుగుతున్న కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపులో డ్రగ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీకాకుళం కోర్టు సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ లీగల్ సర్వీసెస్ అథరిటీ .కె హరిబాబు ముఖ్యఅతిథిగా వ్యవహరించగా కళాశాల ప్రిన్సిపాల్ యన్ వీ.వేణుగోపాల్, డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి మరియు చింతాడ గ్రామ పెద్దలు సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యన్ వీ.వేణుగోపాల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు చాలా ప్రమాదకరమైనవి అని విద్యార్థులు మాదక ద్రవ్యాలకు మరియు ఇతర చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులు సరియైన అవగాహన లేక వారి అమూల్యమైన భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి కే హరిబాబు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిసో తెలియకో మాదకద్రవ్యాల బారిన పడితే జీవితం నాశనమవుతుందని తెలిపారు.అంతే గాక విద్యార్థులు న్యాయ సలహాలను ఏ విధంగా తీసుకోవలేనో తెలిపారు. అనంతరం విద్యార్థులు మరియు ముఖ్య అతిథులు అందరూ కలిసి మాదక ద్రవ్యాలకు వ్యతిరేక నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ ను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు కళాశాల ప్రిన్సిపాల్ యన్ వీ.వేణుగోపాల్, డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, చింతాడ గ్రామ పెద్దలు మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యల్ మోహన రావు , యస్ వి డి దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు

## దంత వైద్యంలో మెరిసిన మోహన సాయి



**పాతపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం, శ్రీ సాయి డెంటల్ కాలేజీ లో నేడు ఘనంగా స్నాతకోత్సవం జరిగింది. ప్రిన్సిపాల్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల కేరింతలతో, ఆట పాటలతో ఆనందం అంబరాన్ని తాకింది. డైరెక్టర్లు గంగరాజు,కమల్ విలేఖర్ లు మాట్లాడుతూ క్లిష్టమైన దంతవైద్యం లో మరింత ప్రావీణ్యం సాధించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. నింగి తారలు నేలకు వచ్చినట్లు విద్యుత్ దీపాల అలంకరణ లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.ఇదే వేదికపై పాతపట్నం కు చెందిన తమ్మిరెడ్డి మోహన సాయి దంత వైద్యంలో మంచి నైపుణ్యం చూపించి డిగ్రీ పట్టా అందుకుంది. నా ఈ విజయం నాన్న, అమ్మ తారకేశ్వరరావు,శ్రీదేవిలకు అంకితం అని చెప్పారు. నాకు క్రమ శిక్షణ నేర్పిన నా పాఠశాల విక్టరీ స్కూల్ కి నమస్సులు అని సభా ముఖంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మోహన సాయి ని విక్టరీ స్కూల్ ప్రిన్సిపాల్ శంకర నారాయణ, డైరెక్టర్ అప్పారావు గార్లు అభినందించారు.

## కోడిపందాలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి



**బుచ్చయ్యపేట, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో బంగారుమెట్ట శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్నారని ముందస్తు సమాచారంతో పోలీసులు గురువారం దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరినీ అదుపులోకి తీసుకుని వారి నుండి రూ.2600/- మరియు రెండు కోడిపుంజులని స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ శ్రీనివాస్ తెలిపారు. బుచ్చయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జూదం, కోడిపందాలు లాంటివి నిర్వచిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షంచేది లేదని హెచ్చరించారు.

## నాగులపల్లిలో ఈ పంట నమోదు పరిశీలన



**మునగపాక, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక పిఎసిఎస్ నందు జరుగుతున్న యూరియా పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆశా దేవి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి ఆశా దేవి రైతులతో మాట్లాడుతూ రైతులకు యూరియా అవసరమేరా అందుబాటులో ఉంచడం జరుగుతుందని మరియు రైతులు గడ్డికి యూరియా అవసరమైన మోతాదులో వెయ్యాలి కానీ ఎక్కువగా వేయకూడదు అని సూచించడం జరిగింది. ఈ పంట నమోదు కార్యక్రమాన్ని నాగులపల్లి లో జిల్లా వ్యవసాయ అధికారి ఆసా దేవి తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు వారు మరియు మునగపాక మండల వ్యవసాయ అధికారి జోత్స్నా కుమారి, గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ భాషిత,రైతులు, పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీ విద్యార్థులకు స్పీకర్ అయ్యన్న న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డులు, అసెంబ్లీ క్యాలెండర్లు పంపిణీ..



**నర్సీపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** గత నవంబర్ నెలలో అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన 'మాక్ అసెంబ్లీ'లో ప్రతిభ కనబరిచిన 175 మంది విద్యార్థులను రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ప్రత్యేక కానుకలను వారి పాఠశాలలకు పంపించారు. మేరకు స్పీకర్ కార్యాలయం నుండి గ్రీటింగ్ కార్డులు, అసెంబ్లీ వాల్ క్యాలెండర్లు మరియు టేబుల్ క్యాలెండర్లను విద్యార్థులకు అందజేశారు. తమకు అసెంబ్లీ క్యాలెండర్లు, గ్రీటింగ్ కార్డులు పంపించి ప్రోత్సహించినందుకు గాను విద్యార్థులు మరియు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కు ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## మంగళవరపుపేటలో పాస్ పుస్తకాలు పంపిణీ



**మునగపాక, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో మంగళవరపు పేట గ్రామంలో కాకరపల్లి రెవెన్యూ పరిధిలో గల రైతులు రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను గురువారం కూటమి నాయకుల పంపిణీ చేశారు, కూటమి నాయకులు మొల్లేటి సత్యనారాయణ,పాటిపల్లి యూనిట్ ఇంచార్జ్ ఆడారి జగన్నాథరావు, ఆడారి అబ్బాయి నాయుడు, ఎల్లపు వెంకటి, గొల్లవెల్లి త్రిమూర్తులు, వీఆర్వో నూక సూరి పాల్గొన్నారు, అలాగే పాటపల్లి సచివాలయంలో కూటమి నాయకులు సబ్బి శ్రీనివాసరావు, వీఆర్వో సముద్రం, వీఆర్ఏ రాజు రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు.

## ఏపీ లో ఎస్సి లబ్ధిదారులు తీసుకున్న రుణాలపై వడ్డీ పూర్తిగా మాఫీ



**నర్సీపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** ంఅమరావతి గుంటూరు ఎస్సి మాల కార్పొరేషన్ బోర్డు సమావేశానికి హాజరైన మాల కార్పొరేషన్ చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ మరియు డైరెక్టర్లు కొంద్రు మరిడయ్య (నర్సీపట్నం) సబ్బవరపు గణేష్ (అనకాపల్లి) చెల్లి అశోక్(ముమ్మిడివరం)మద్దా మణి (రాజమండ్రి రూరల్) పురిమర్ల కుమారి (తిరుపతి) కొంకరీ కమలమ్మ (తాడిపత్రి) డైరెక్టర్లు పాల్గొన్నారు. సమావేశంలో చైర్మన్ పెదపూడి విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఎస్సి కార్పొరేషన్ కు సంబంధించిన వ్యాపార సముదాయాలు మరామత్తులకు నిధులు విడుదల చేయడం జరిగింది అని కొన్నిచోట్ల మరమత్తులు జరుగు చున్నాయి అని తెలిపారు. 2014-19 మధ్య ఏపీ లో ఎస్సి లబ్ధిదారులు తీసుకున్న ఎన్ఎస్ ఎఫ్ డి సి..ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి రుణాలపై వడ్డీ పూర్తిగా మాఫీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దానికి షరతులు జీఓ ఇచ్చిన నాటినుండి నాలుగు నెలల్లో అప్పు చెల్లించినవారికి వడ్డీ పూర్తిగా మాఫీ అని ఈ సమావేశంలో తీర్మానించారు అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గునుపూడి లో మూతపడి హాస్టల్ తిరిగి ప్రారంభించాలని కొంద్రు మరిడియా కోరగా ఈ సమావేశంలో చర్చించడం జరిగింది ఈ ఈ సమావేశానికి ఎస్సి కార్పొరేషన్ జనరల్ మేనేజర్ కృష్ణ వేణి . సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎమ్.ఎమ్ నాయక్,సహాయ కార్యదర్శి పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణాదారునిపై పిట్ ఎన్డీపీఎస్ చట్టం ప్రయోగం

### - విశాఖ సెంట్రల్ జైలు రిమాండ్ కు తరలింపు








**చీడికాడ(అనకాపల్లి), జనవరి 8, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా గంజాయి అక్రమ రవాణా నేరాలకు పాల్పడుతున్న నిందితుడిపై పిట్ ఎన్డీపీఎస్ యాక్ట్ (మాదకద్రవ్యాలు మరియు సైకోట్రోపిక్ పదార్థాలలో అక్రమ రవాణా నిరోధక చట్టం) 1988 కింద ఉత్తర్వులు జారీ అయ్యాయని తెలిపారు. అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి పర్యవేక్షణలో, కె.కోటపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు, చీడికాడ ఎస్సై బి.సతీష్, సిబ్బంది కలిసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గోకాడ చెల్లుబాబు (45), తండ్రి: లేట్ కుల్లు బాబు, బైలపూడి గ్రామం, చీడికాడ మండలం, అనకాపల్లి జిల్లా అని, నిందితుడిపై గతంలో చీడికాడ, కశింకోట పోలీస్ స్టేషన్లలో 2015, 2016, 2022, 2023 సంవత్సరాల్లో మొత్తం నాలుగు గంజాయి అక్రమ రవాణా కేసులు నమోదై ఉన్నాయన్నారు. నిందితుడు నిరంతరం అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతుండటంతో, ఎస్పీ సిఫార్సు మేరకు ప్రభుత్వం ఆదేశాల మేరకు నిందితుడిని ఏడాది పాటు నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ జిల్లాలో గంజాయి వ్యాపారం చేసే వారు లేదా రవాణా చేసే వారిపై నిఘా కొనసాగుతుందని, పునరావృత నేరాలకు పాల్పడే వారిపై ఇలాంటి కఠిన చట్టాలను ప్రయోగిస్తామని ఈ సందర్భంగా పోలీసులు నేర చరిత్ర కలిగిన వారిని బహిరంగంగా హెచ్చరించారు.

## మూలపేటలో వైసిపి గ్రామ కమిటీ ఎన్నిక



**మునగపాక, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో మూలపేట గ్రామంలో గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాండ్రేగుల సతీష్, కార్యదర్శిగా బొడ్డెడ ఆదికుమార్, మిగతా వైసిపి సభ్యులను గ్రామ సర్పంచ్ బి సెట్టి గంగ అప్పలనాయుడు ఆధ్వర్యంలో కమిటీని నియమించారు,ఈ సందర్భంగా గంగ అప్పలనాయుడు మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో ఈ కమిటీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి సైనికులు వలే పనిచేయాలని, కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లాలని సూచించారు, ఈకార్యక్రమంలోకాండ్రేగుల నాగేశ్వరరావు, ఆడారి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో వేగంగా ఎదుగుతున్న ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ ఓబెన్ ఎలక్ట్రిక్, జీ టీవీ ఐడియాబాజ్ మొట్టమొదటి విజయగాథ

**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** భారతదేశపు అత్యంత వేగంగా-ఎదుగుతున్న ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ తయారీదారు ఓబెన్ ఎలక్ట్రిక్, జీ టీవీ అంకుర రియాల్టీ షో అయిన ఐడియాబాజ్ పై ఐడియాబాజ్ మొట్టమొదటి విజయగాథగా నిలిచింది. ప్రపంచంలోని అత్యంత కఠినతరమైన పెట్టుబడి-తీవ్రత గల రంగాలలో ఒకటైన ఆటోమోటివ్ పరిశ్రమలో సాహసోపేతమైన దార్శనికతను భారతదేశ వ్యాప్త వ్యాపారంగా మార్చి, స్వదేశీ ఆధారిత, పరిశోధన అభివృద్ధిచే నడపబడే కంపెనీగా ఈ గుర్తింపు జరుపుకోబడుతోంది. ఈ సాధనల వెనుక పట్టుదల మరియు దృఢ సంకల్పం కలిగిన మనిషి యొక్క కథ దాగి ఉంది. పెద్ద ఆలోచనలు మరియు ఉమ్మడి స్వప్నంతో చిన్న గ్యారేజీలో ప్రారంభమైన ఇది భారతదేశంలో అత్యంత వేగంగా ఎదుగుతున్న ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ కంపెనీగా వృద్ధి చెందింది. మహిళా నేతృత్వ వ్యవస్థాపక బృందం అయిన - వ్యవస్థాపకురాలు మరియు సీఈఓ మధుమిత అగ్రవాల్; వ్యవస్థాపకుడు, సీటిఓ మరియు సిఓఓ దినకర్ అగ్రవాల్ మరియు సహ వ్యవస్థాపకుడు మరియు సిపిఓ సాగర్ ఠక్కర్ గారలు, కంపెనీని మొదటి నుండి నిర్మించడానికి గాను తమకు గల ముందస్తు ఔత్సాహికవేత్త సంబంధిత అనుభవం మరియు విద్యుత్ వాహనం మరియు పరిశోధన, అభివృద్ధి యొక్క లోతైన పరిజ్ఞానాన్ని సద్వినియోగపరచుకున్నారు. ప్రపంచం కోసం ఉన్నత-నాణ్యత, భారత్-లో-తయారీ ఎలక్ట్రిక్ మోటార్‌సైకిల్ బ్రాండును నెలకొల్పాలనే తమ దార్శనికతకు నిజంగా కట్టుబడి ఉంటూనే, వారు సాంకేతిక సంక్లిష్టతను ముందుకు తీసుకెళ్ళారు.

## అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచెంగిపుట్టు




**పాడేరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచెంగిపుట్టు మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో రక్తదాన శిబిరాల షెడ్యూల్ ప్రకారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం ముంచెంగిపుట్టు మండలం లోగల ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు సహకారంతో రక్తదాన శిబిరం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరానికి మండలంలో గల వివిధ శాఖల ఉద్యోగులు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేశారు. మండల అధికారులు కే ధర్మారావు ఎంపీడీవో ఎంబి అప్పారావు ఎమ్మార్వో శ్రావణ్ కుమార్ సి ఆర్ పి ఎఫ్ సి ఐ, ఏ టి డబ్ల్యూ జే జగత్ రాయ్ నిర్వహణ బాధ్యతలు చేపట్టగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గం జిల్లా వైస్ చైర్మన్ గంగరాజు, కోశాధికారి సూర్యారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి నాగరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, సంజీవ్, ప్రసాద్ నాయకుడు, లోహితస్, మణి, డాక్టర్ రాఘవేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉద్యోగులు ప్రజలు అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం వల్ల ఒక ప్రాణం నిలబడుతుందని ప్రాణదాతలు అవుతారని అన్నారు. ఈ రక్తదాన శిబిరానికి ఉద్యోగులు స్వచ్ఛందంగా తరలి రావడంతో 53 యూనిట్లు రక్తాన్ని సేకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రూ.40వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన




**పాడేరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు తన పెన్షన్ ప్రతిపాదనను విజయవాడలోని ఏజీ కార్యాలానికి పంపేందుకు ఎంఈఓ (ఎఫ్ ఎస్ సి) 40 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటూ రెడ్ హ్యాండగా ఏసీబీకి చిక్కిన వైనం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే పాడేరు మండలం గొందూరు గ్రామానికి చెందిన పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు పి శ్రీరాములు తన పెన్షన్ ప్రతిపాదనను విజయవాడలోని ఏజీ కార్యాలయానికి పంపేందుకు 40 వేల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చెయ్యగా, అందుకు పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు పి శ్రీరాములు నిరాకరిస్తూ విశాఖపట్నం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)ని సంప్రదించి ఫిర్యాదు చేయడం జరిగింది. తన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పాడేరు మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ మోరి జాన్ 40 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండ్ గా పట్టుబడడంతో తనపై కేసు నమోదు చేసి, అరెస్టు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. అంతేకాక నిందితుని నివాసం మరియు మండల విద్యాశాఖ కార్యాలయంలో కూడా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలపారు. నిందితునికి విశాఖపట్నం కోర్టుకు తరలిస్తున్నట్లు వారు తెలిపారు.

## ఉపాధి పథకం పటిష్టతకు పోరుబాట

### – సిఐటియు నేత నర్సింగరావు పిలుపు



**అరకులోయ, జనవరి 8, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజిఎన్ఆర్ఈజీఎస్)ను పటిష్ట పరిచేందుకు పోరాడుదామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పిలుపునిచ్చారు. మండలంలోని పద్మాపురం మేజర్ పంచాయతీకి చెందిన దుమ్మగుడ గ్రామంలో 60 మంది గిరిజనులకు ఆయన గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్. నర్సింగరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందని విమర్శించారు. ఈ పథకంలో పలు మార్పు చేర్పులు చేసి అమలు చేయాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందన్నారు. ఈ నేపథ్యంలో పథకం పటిష్టతకు పోరుబాట తప్పదని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం వలన ఏజెన్సీలో వెనకబడిన గిరిజనులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈపథకం యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఉపాధి హామీ పథకం చట్టం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పనులు లేక ఆకలితో అలమటిస్తున్న పేదల పథకాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని, భవిష్యత్తులో ఉపాధి పథకం ఉండదని, దీంతో వెనకబడిన గిరిజన ప్రాంతం మరింతగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని ఆయన చెప్పారు. ఈ మేరకు పేదలందరూ ఐక్యంగా ఈ పథకాన్ని పటిష్టం చేసేందుకు కేంద్రంతో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కార్పొరేటర్లు, ధనవంతులకు మేలు చేసే విధంగా కార్మిక చట్టాలలో మార్పులు చేసి పాత చట్టాలు రద్దుచేసి కార్మికులు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందని ఆయన అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలో పేదలకు నష్టం చేసే విధంగా, కార్పొరేటర్లకు లాభం చేకూర్చే విధంగా ఉపాధి హామీ పథకాన్ని రూపొందిస్తున్నారన్నారని సిహెచ్.నర్సింగరావు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లాప్రధానకార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు, సీఐటీయూ మండల కార్యదర్శి జే.భగత్ రామ్, సిపిఎం మండల కార్యదర్శి కిండంగి. రామారావు, పద్మాపురం మేజర్ పంచాయితీ నాయకులు కె.దశరథ్,కె.ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసం ఉ 2026




**నరసన్నపేట, జనవరి 8, మేజర్‌న్యూస్:** జాతీయ రోడ్డు భద్రతా మాసం ఉ 2026లో భాగంగా గత 7 రోజులుగా మడపాం టోల్‌ప్లాజా పరిధిలో రోడ్డు వినియోగదారుల కోసం విస్తృత రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. ఈ సందర్భంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ వినియోగం, అధిక వేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా 8వ రోజు మడపం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతా అవగాహన పాంఫ్లెట్లను పంపిణీ చేశారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని టోల్‌ప్లాజా సిబ్బంది బృందం విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించి, రోడ్డు ప్రమాదాలను తగ్గించి, విలువైన ప్రాణాలను కాపాడాలనే ముఖ్య సందేశాన్ని విద్యార్థులకు చేరవేశారు. "రోడ్డు భద్రత ఉ జీవన భద్రత" అనే నినాదంతో ప్రజల్లో భద్రతా స్పృహను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యమని టోల్‌ప్లాజా మేనేజర్ ఆర్. సతీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టోల్‌ప్లాజా మేనేజర్ సతీష్ బాబు, శ్రీ సాయి మేనేజర్ శ్రీ ఖ. జల చంద్ర రావు మరియు టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.

## తీరు మార్చుకోకపోతే చర్యలు

### – సమస్యలను విన్నవించిన పిల్లలను బెదిరేస్తే సహించేది లేదు – రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్



**దుంబ్రిగుడ, జనవరి 08, మేజర్‌న్యూస్:** గిరిజన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భోజన మెనూ అమలు పరచడంలో యాజమాన్యం తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పదని, మెనూ అమలు తీరుపై సమస్యలు తెలిపిన విద్యార్థులకు యాజమాన్యం బెదిరిస్తే సహించేదిలేదని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యుడు కృష్ణకిరణ్ హెచ్చరించారు. మండలంలో విస్తృత పర్యటన చేసిన ఆయన కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయం, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలల్లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. రోజు వారి మెనూ అమలులో నిత్యావసర సరకుల భద్రత గడుతేతోపాటు రికార్డులను పరిశీలించారు. కేజీబీవీలో విద్యార్థినిలకు కల్పించే భోజన మెనూలో బియ్యం 20కేజీలు వ్యత్యాసం ఉండడం పై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఉల్లిపాయలు, కూరగాయల నాణ్యతను పరిశీలించిన నాణ్యత లేకపోవడంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. టెండర్దారులు సక్రమంగా సరఫరా చేయడం లేదని సిబ్బంది తెలిపగా, టెండర్దారునిపై నివేదిక అందించాలని ప్రత్యేక అధికారి భవానిని ఆదేశించారు. అనంతరం విద్యార్థినిలతో ముఖాముఖితో మమేకమైన ఆయన నాణ్యతమైన విద్య బోధనతోపాటు భోజన మెనూపై రాతపూర్వక 0గా ఆయన తీసుకున్నారు 90శాతం మంది విద్యార్థినిలు భోజన మెనూ అమలు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేయడం గ్రహించిన ఆయన సిబ్బందిపై అసహనం వ్యక్తం చేసి సోకాజు జారీ చేస్తామని హెచ్చరించారు. దుంబ్రిగుడ, కించుమండ గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సందర్శించిన ఆయన నిత్యావసర సరకుల గదితోపాటు, విద్యార్థులతో రాతపూర్వక సమస్యలను తెలుసుకున్నారు భోజన మెనూ అమలులో ప్రధానోపాధ్యాయులు, వార్డెనపై ఉందని, సక్రమంగా అమలు కాని పక్షంలో ఉపేక్షంచబోమని హెచ్చరించారు ఆరు నెలల్లో మన్యం పర్యటన చేస్తానని, అప్పటికి తీరు మార్చుకోకపోతే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సివిల్ సప్లయ్ ఇన్చార్జి డీఎం, డీసీఎం మోహన్, ఏటీడబ్ల్యూవో వెంకటరమణ సీడీపీవో ఎస్తేరురాణి తదితరులు పాల్గొన్నారు.

## వేరుశనగ రైతులకు యాజమాన్య పద్ధతులపై అవగాహన



**కోటబొమ్మాళి, జనవరి 8, మేజర్‌న్యూస్:** నూనె గింజల జాతీయ మిషన్ లో భాగంగా మండలములోని నిమ్మాడ గ్రామంలో, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం రబీ 2025 – 26 సీజన్ లో వేరుశెనగ పంటలో మేలైన యాజమాన్య పద్ధతులపై జిల్లా వ్యవసాయ అధికారి కె. త్రినాథస్వామి, రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వేరుశెనగ పంటలో ఎరువుల యాజమాన్యం ఉ పురుగు, తెగులు యాజమాన్యం గురించి వివరముగా రైతులకు తెలియ పరిచి, రైతుల యొక్క సాగు సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కారం తెలియజేసారు. యూరియా అధికముగా వాడడం వలన కలిగే దుష్ప్రభావాలు మరియు పంట అవశేషాలు కాల్చడం వల్ల నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి సబ్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు కె. జగన్మోహన్ రావు, వ్యవసాయ పరిశోధన కేంద్రం, రాగోలు శాస్త్రవేత్త డాక్టర్ పి. ఉదయ బాబు, శ్రీకాకుళం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీ వై సురేష్ , మండల వ్యవసాయాధికారి శ్రీ ఎస్. గోవింద రావు, వి ఎ ఎ, గ్రామ పెద్దలు ఉ రైతులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన

**: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా - బాధితులకు తక్షణ న్యాయం అందించడమే లక్ష్యం గా పని చేయాలి - గంజాయి, నాటు సారా అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలి**



**నర్సీపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ బుధవారం నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషనను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును ఆయన క్షణ్ణంగా పరిశీలించారు అని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గఫూర్ తెలిపారు. అనంతరం అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల సానుకూలంగా స్పందించాలి. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు నిరుపేదల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించి వారికి భరోసా కల్పించాలి. ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాలను నిరంతరం పర్యవేక్షించాలి. సాంకేతిక లోపాలు ఉన్న కెమెరాలకు వెంటనే మరమ్మతులు చేయించాలి. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. నిరంతర నిఘా ద్వారా ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టాలి. పట్టణంలో విజిబుల్ పోలీసింగ్ను పెంచడం ద్వారా నేరాలను అదుపు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలి. సీసీటీఎన్ఎస్ లో కేసుల వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలి. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. పోలీస్ స్టేషన్ సిబ్బంది క్రమశిక్షణతో, సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ప్రజలతో మర్యాదపూర్వకమైన సంబంధాలు కలిగి ఉండాలని, అత్యవసర సమయాల్లో రెస్పాన్స్ టైం మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీలో నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ గఫూర్, ఎస్సైలు ఉమామహేశ్వరరావు, రమేష్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలు ఇష్టపడి చదవాలి



**- మాజీ ఐఏఎస్ చక్రపాణి**

**మునగపాక, జనవరి 8, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట డావిన్సీ అంతర్జాతీయ పాఠశాలలందు 21వ శతాబ్దపు విద్యా ప్రమాణాలు పై తల్లిదండ్రుల విద్యార్థుల అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రి సుందరయ్య, డైరెక్టర్ జే రమణజి , ప్రిన్సిపల్ శ్రీమతి మీనామిశ్రా, మాజీ ఐఏఎస్ ఆఫీసర్ గౌరవ చక్రపాణి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు . అనంతరం అనకాపల్లి చిల్డ్రన్స్ డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ ఈరోజు విద్యార్థులలో ఒత్తిడి తగ్గించుకొని ఆహారపు అలవాట్లను సక్రమంగా పాటించ గలిగితే మంచి ఆలోచన, విద్యా ప్రమాణాలతో క్రీడా వాతావరణంలో ఉండే పాఠశాలలో చదివితే ఎటువంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంతో పాటు సరైన విద్యను కూడా అభ్యసించవచ్చని సెలవిచ్చారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ కృష్ణాజి మాట్లాడుతూ విద్యార్థులలో అధిక ఒత్తిడి కారణంగా పిల్లలు అనేక ఆలోచనలు చెడుదారులు పడుతున్నారని దీనికి తల్లిదండ్రులు నిరంతర పర్యవేక్షణ పిల్లలపై ఉండాలని పిల్లల మానసిక స్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారిని నోప్పించకుండగా వ్యవహరించాలని సెలవిచ్చారు. మాజీ ఐఏఎస్ చక్రపాణి మాట్లాడుతూ రేపటి తరానికి ఈనాటి 21వ శతాబ్దపు విద్యా ప్రమాణాలు ఎంతగానో ఉపయోగపడతాయని దేశ భవిష్యత్తుకు వీరి ఆలోచనలు చాలా ముఖ్యమని , నేటి విద్యార్థులు రేపటి తరానికి మార్గదర్శికాలని వీరిపై రేపటి తరం ఆధారపడి ఉందని అన్నారు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ కర్రీ సుందరయ్య మాట్లాడుతూ 21వ శతాబ్దపు స్కిల్స్ గత 10 సంవత్సరాల నుంచి ప్రత్యేక శ్రద్ధ వహించి పిల్లలు విద్య మాత్రమే కాకుండా అన్ని రంగాలలో రాణించాలనే ఉద్దేశంతో స్థాపించబడిన ఈ పాఠశాల అదే మార్గాన్ని అనుసరిస్తూ పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటూ ఇటు విద్యార్థుల ప్రగతిని అటు తల్లిదండ్రుల ఆనందాన్ని వారి ఆలోచనలను సాధించగలుగుతూ ముందుకు సాగుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని, విద్యార్థులు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర ,అంతర్రాష్ట్ర స్థాయిలో కూడా అనేక మెడల్స్ సాధించిన ఘనత డావిన్సీ కి మాత్రమే ఉందని గర్వంగా ఉందన్నారు పాఠశాల డైరెక్టర్ రమణాజీ మాట్లాడుతూ నేటి తరంలోపిల్లలు తల్లిదండ్రులతో పెద్దలతో సమాజంతో వ్యవహరించే విధానంలో ఎలా ఉండాలో విద్య ఒకటే మూలం కాదని దానికి సంస్కారం తోడైతే ఉన్నత ఆశయాలతో అత్యున్నత శిఖరాలను పిల్లలు చేరుకోగలరని సెలవిచ్చారు. పాఠశాల ప్రధానాచార్యులు మీనా మిశ్రా మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఈ మధ్యకాలంలో ఒక ముగ్గురు మెడికల్ సీటు కూడా సాధించాలని గత 10 సంవత్సరాలలో చదివిన విద్యార్థులు అత్యున్నత స్థాయిలో వారిని చూడగలుగుతున్నామని ఎటువంటి ఒత్తిడి లేని విద్యా ప్రమాణాలతో నిర్విరామంగా సాగిపోతుందని సెలవిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా సంక్రాంతి వేడుకలను కూడా దిగ్విజయంగా చేశారు.

# అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం

**- జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్కి**



**అనకాపల్లి ప్రతినిధి ,జనవరి 8, మేజర్‌న్యూస్:** అనారోగ్యానికి గురైన పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరం అని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్కి అన్నారు. పేదల ఆరోగ్యానికి పెద్ద పీట అనకాపల్లి జనసేన పార్టీ కార్యాలయం నుండి మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి నియోజకవర్గ, కసింకోట మండలం, అనకాపల్లి జీవీఎంసీ 81 వ వార్డు కలిపి 12 మంది లబ్ధిదారులకు గాను 5,57,390/- రూపాయిల సీఎం సహాయ నిధి చెక్కుల ను జనసేన పార్టీ అనకాపల్లి ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి లబ్ధిదారు కుటుంబం ఇంటి వద్దకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది ఆపరేషన్లు చేయించుకోలేని నిరుపేదలకు, ఖరీదైన వైద్యం పొందలేని రోగులకు కొండంత అండగా, అనారోగ్యంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదలను ఆదుకోవడం కోసమే సీఎం సహాయ నిధి అని అన్నారు. ఈ 18 నెలలకాలంలో అనకాపల్లి నియోజకవర్గంలో వందల మందికి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ సహాయం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి, మరియు ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అందించిన సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే రాంకీ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కసింకోట మండల కూటమి నాయకులు, అనకాపల్లి పట్టణం కూటమి నాయకులు పాల్గొన్నారు.

# భట్లపూడిలో పంచాయతీ కార్యాలయం ప్రారంభం నేడు



**అనకాపల్లి, జనవరి 8, మేజర్‌న్యూస్:** సుమారు 20 ఏళ్లుగా పునాదులకే పరిమితం అయిన భట్లపూడి పంచాయతీ కార్యాలయ భవనం నేడు ప్రారంభానికి సిద్ధం అయ్యింది. గ్రామ ఎంపీటీసీ సభ్యుడు ముమ్మన అప్పలనాయుడు కృషి, పట్టుదల, చొరవతో మండల ఎంపీపీ గొర్లి సూరిబాబు ప్రోత్సాహంతో మండల పరిషత్ నిధులు 39 లక్షల రూపాయలతో పునాదులకే పరిమితం అయిన పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణం కొనసాగించి కేవలం ఆరు నెలల కాలంలో పూర్తి చేశారు. గ్రామ ఎంపీటీసీ అప్పలనాయుడు పట్టుపట్టి, పట్టు విడవని విక్రమార్కుడులా పంతంతో ఎట్టకేలకు భవన నిర్మాణాన్ని పూర్తి చేయించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణతో ప్రారంభానికి సిద్ధం చేశామని, నిధులు మంజూరు చేసి సహకరించిన ఎంపీపీ గొర్లి సూరిబాబుకు ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ



**అనకాపల్లి, జనవరి 8, మేజర్‌న్యూస్:** స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా అనకాపల్లి శ్రీ వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు అనకాపల్లి జీవీఎంసీ మోడల్ ప్రైమరీ పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కె విష్ణుమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో ఈఎన్టీ వైద్య నిపుణులు డాక్టర్ కె విష్ణుమూర్తి, పిల్లల వైద్య నిపుణులు ట్రస్ట్ సభ్యులు డాక్టర్ కే నాగేంద్ర కుమార్ పాల్గొని సుమారు 90 మంది విద్యార్థిని విద్యార్థులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కే విష్ణుమూర్తి మాట్లాడుతూ సంపూర్ణ పోషక ఆహారము తీసుకోవడం వల్ల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వలన అనారోగ్యం గురి కాకుండా ఉంటారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ సన్యాసినాయుడు, కే దేవి నిరోష, కే లలితా, శివశంకర్, డి లావణ్య, ట్రస్ట్ సిబ్బంది బి ఈశ్వర్ రావు, సాయి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బ్లడ్ బ్యాంక్ భవన నిర్మాణానికి శంకుస్థాపన



**అరకులోయ, జనవరి 8, మేజర్‌న్యూస్:** వైద్య విధాన పరిషత్ అరకులోయ ఏరియా ఆసుపత్రి ఆవరణలో నిర్మించ తలపెట్టిన రక్త నిధి నిల్వ కేంద్రం భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం,అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ గురువారం శంకుస్థాపన చేశారు.ప్రభుత్వ అధికారులు, పలు పార్టీల రాజకీయ నాయకులు,వైద్యులు,వైద్య సిబ్బంది సమక్షంలో ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ కలిసి భూమి పూజ నిర్వహించారు.స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి ప్రాంగణంలో సుమారు 95 లక్షల రూపాయల ఖర్చుతో రక్త నిధి నిల్వలు కేంద్రం (బ్లడ్ బ్యాంకు) నూతన భవన నిర్మాణం చేపడుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ అరకులోయ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేయడం నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉపయోగకరమన్నారు. అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరమైనప్పుడు బాధిత కుటుంబ సభ్యులు మైదాన ప్రాంతాలను ఆశ్రయించాల్సి వస్తుందని ఆయన చెప్పారు. భవిష్యత్తులో అటువంటి పరిస్థితులు తలెత్తకుండా ఉండేందుకు ఇక్కడ రక్త నిధి నిల్వ కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషదాయకమని ఆయన పేర్కొన్నారు.పాడేరు,విశాఖపట్నం తదితర వంటి నగరాలకు వెళ్లకుండా అత్యవసర కేసుల ప్రాణాలను కాపాడడానికి స్థానికంగా రక్తం లభ్యమయ్యే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.బ్లడ్ బ్యాంకు భవన నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించి,త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని భవన నిర్మాణ బాధ్యతలు చేపట్టిన వారికి ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగం అన్నారు.రక్త నిధి నిల్వ కేంద్రం భవన నిర్మాణ భూమి పూజ అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్.దినేష్ కుమార్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అరకులోయ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ రాము,వైద్యులు,అధికారులు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొక్కలుతోనే పర్యావరణ పరిరక్షణ

**- మొక్కలు నాటిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు**



**నరసన్నపేట, జనవరి 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని ఎల్విఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో విద్యార్థులు సత్యవరంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి వనజ గురువారం పరిశీలించారు. విద్యార్థుల నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. గ్రామంలో విద్యార్థుల నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలను ప్రతి ఒక్కరూ పరిరక్షించాలని, జీవావరణానికి మొక్కలు ఆవశ్యకతను వివరించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా ప్రస్తుత సమాజానికి అత్యవసరమని, సామాజిక మార్పు, సహజీవనము, శ్రమశక్తి అవసరము, ప్రభుత్వ పథకాలపై అవగాహన, ఆరోగ్యము పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ విద్యార్థి ఎన్ఎస్ఎస్ సేవా గ్రామీణ ప్రజలకు అందిస్తున్నారని ఆమె అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎం. ప్రసాద్ రావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి మోహన్ రావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్

**- ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకున్న పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ - సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే - 15 రోజుల్లో అధికారులు అర్జీలు ను ప్రజలకు వివరించాలన్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు**



**పాతపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో ప్రజా సమస్యలపై పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు "గురువారం నాడు ప్రజల నుండి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు "ప్రజా దర్బార్ " నిర్వహించారు. పాతపట్నం నియోజకవర్గం రాజకీయ చరిత్రలో లేని విధంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ ఈ కార్యక్రమం నిర్వహించడం పట్ల అన్ని వర్గాల ప్రజలు పార్టీలకు అతీతంగా పార్టీ రహితముగా "ప్రజా దర్బారు నిర్వహించడం పట్ల ప్రజల నుండి హర్షాది రేఖలు వచ్చాయి.గత ప్రభుత్వ పాలనలో ప్రజా సమస్యలు గాలికి విడిచిపెట్టడంతో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా ఉన్నాయి. ఈ తరుణంలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కృషి పట్ల పలువురు అభినందించారు.ముఖ్యంగా కార్యాలయంలో "ప్రజా ధర్బారు కు వచ్చిన ఫిర్యాదులలో భూ వివాదాలు రెవెన్యూ లతో పాటు రహదారుల సమస్యలు,విద్యుత్ కోతలు,తాగునీటి సమస్యలు,ప్రధాన సమస్యలే ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి.దీనితోపాటు రేషన్ కార్డులు కావాలని పింఛనులు కావాలని,ఇల్లు స్థలాలు కావాలని,గృహ నిర్మాణాలు చేపట్టాలని,వృద్ధులు వికలాంగులు,వితంతువులు. వ్యక్తిగత ఫిర్యాదులు కూడా వచ్చాయి.గత పాలనలో పాలకులు పాలనపై దృష్టి సాధించక సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వము మారడంతో స్వచ్ఛందంగా ప్రజలు ముందుకు వచ్చి అనేక సమస్యలు సామాజిక సాంఘిక సమస్యలపై స్పందించి ఫిర్యాదులు ఇవ్వడం జరిగింది.ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు "ప్రజా దర్బారు కు హాజరై ఆయా వినతులు,అందుకోవడంతో నాటి జన్మభూమి కార్యక్రమాలు.మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్, మొట్టమొదటిసారిగా,ప్రజల వద్దకు పాలన జ్ఞాపకము వస్తుందని. ప్రజా దర్బారు లో ఆయా రెవిన్యూ,విద్యుత్ శాఖ, ఆరోగ్యశాఖ, ఐటీడీఏ, ఐసిడిఎస్, మండల పరిషత్తు, పంచాయితీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, పలు శాఖల అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ దోమలపై దండయాత్ర..



**నరసన్నపేట, జనవరి 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ దోమలపై సమర శంఖం పూరించింది. ఇటీవల కాలంలో దోమలు విస్తృతంగా వ్యాప్తి చెందడంతో ప్రజల నుండి వస్తున్న విజ్ఞప్తుల మేరకు పాగింగ్ యంత్రంతో పొగ వెదజల్లే కార్యక్రమాన్ని గురువారం పంచాయతీలో చేపడుతున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో పాగింగ్ యంత్రాల పనితీరును సర్పంచ్ బూరల్లి శంకర్, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్, బంకుపల్లి లోకనాథ్ శర్మ, శ్రీధర్, (బుజ్జి), ఈవో ద్రాక్షయిని, పరిశీలించారు. గ్రామపంచాయతీ సిబ్బంది గురువారం సత్యవరంలో పొగ వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో అన్ని వార్డులలో రాత్రి సమయాల్లో పొగ యంత్రంతో పొగ వెదజల్లే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు తెలియజేశారు.

## రైతన్నల సుదీర్ఘ భూ సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే, పి యు సి ఛైర్మన్ కూన



**ఆమదలవలస, జనవరి 8, మేజర్‌న్యూస్:** ఆముదాలవలస మునిసిపాలిటీ పరిధిలోని 21 వార్డు రావికంటిపేట గ్రామ పరిధిలో అచ్చన్నపేట రెవెన్యూ ప్రాంతంలో ఏళ్ల తరబడి రైతన్నలను వేధించిన 22-ూా నిషేధిత జాబితాలోని రాంగ్ ఎంట్రీ భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని ఎమ్మెల్యే, పియుసి ఛైర్మన్ కూన రవికుమార్ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు.ఈ క్లిష్ట సమస్యను సీరియస్‌గా తీసుకుని, సంబంధిత రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. గత వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఈ సమస్యను గాలికి వదిలేసారనీ, రైతన్నల గోసను పట్టించుకోలేని దౌర్భాగ్యమైన స్థితిలో ఉన్న వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురై, భూములపై హక్కులు లేక రైతన్నలు ఎదుర్కొన్న ఇబ్బందులను గ్రహించి ముగింపు పలకాలని నిర్ణయించి నిషేధిత జాబితాలో పొరపాటుగా చేర్చబడిన భూములను పరిశీలింపజేసి, ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పోరాడి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవడంతో రైతన్నల కళ్లలో ఆనందం వెల్లివిరిసిందనీ ఎమ్మెల్యే రవికుమార్ తెలిపారు.

## సేవాదృక్పథం పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం

**- ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ బి. వనజ**



**నరసన్నపేట, జనవరి 8, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం జమ్ము గ్రామంలో జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాన్ని జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ బి.వనజ గురువారం పరిశీలించారు. విద్యార్థులు అందిస్తున్న సేవా కార్యక్రమాలను, పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులలో సేవా దృక్పథన్ని పెంపొందించడమే ఎన్ఎస్ఎస్ లక్ష్యం మని జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ బి వనజ అన్నారు. జ్ఞాన జ్యోతి డిగ్రీ కళాశాల విద్యార్థులు జమ్మూ గ్రామంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. పర్యావరణహితమైన మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని, మొక్కలు సంరక్షణ బాధ్యత కూడా బాధ్యత ఆమె అన్నారు. సామాజిక స్పృహతో విద్యార్థులు నిర్వహిస్తున్న సేవలను, అధ్యాపకుల ప్రోత్సాహాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చింతు కృష్ణారావు, ఎన్ ఎస్ ఎస్ పి ఓ అప్పారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన భారతి లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**నరసన్నపేట, జనవరి 8, మేజర్ న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని విజ్ఞాన భారతి పాఠశాలలో భోగిఉకనుమ పండుగలను పురస్కరించుకుని సంక్రాంతి సంబరాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణతో ఉత్సాహంగా పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత కళకళలాడించారు. పాఠశాల ప్రాంగణంలో రంగవల్లుల పోటీలు, పతంగుల ప్రదర్శనలు, పండుగ అలంకరణలు, సంక్రాంతికి సంబంధించిన పాటల ఆడియో కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం పెద్దలచే భోగి మంటలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అలవాటు చేయడమే ఈ తరహా కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు. పండుగల ద్వారా పిల్లల్లో సామాజిక ఐక్యత, సాంస్కృతిక విలువలు పెంపొందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధకారిణి, కమిటీ సభ్యులు కే.ఎల్.ఎం. మూర్తి గారు, సత్యరాజు మాస్టారు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

**- అవగాహన కల్పించిన డీఎస్పీ ఎం.శ్రావణి**





**అనకాపల్లి, జనవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా అనకాపల్లి పట్టణంలో భారీ అవగాహన కార్యక్రమం, ఆటో ర్యాలీను గురువారం నిర్వహించారు. ?ముఖ్య అతిథిగా హాజరైన అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి ఎన్టీఆర్ స్టేడియం వద్ద వాహనదారులతో ముఖాముఖి మాట్లాడి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని సూచించారు. రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, అతివేగం ప్రమాదకారి అని హెచ్చరించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ట్రాఫిక్ నియమాలను పాటించి సురక్షతంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి." అని డీఎస్పీ ఎం.శ్రావణి అనకాపల్లి అన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) మనోహర్, ట్రాఫిక్ పోలీసులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ వెంకటనారాయణ, జిల్లా రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ ఎస్సై శేఖరం, సిబ్బంది పెద్ద సంఖ్యలో వాహనదారులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు తనిఖీ



**పరవాడ, డిసెంబర్ 8, మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో బాలికల హైస్కూలు, మరియు అంగనవాడి కేంద్రాలు నేడు స్టేట్ ఐ.టీ( ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) పర్సన్ శ్రీనివాస్, డాక్టర్. సాహితీ ప్రియా (ఆర్.బి.ఎస్.కే) మేనేజర్, డా.ఎస్తేరు రాణి( ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.బి ఎస్.కె) దర్శించి ఆర్.బి ఎస్.కె కార్యక్రమం ఎలా జరుగుతున్నది పరిశీలించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో ఎంతమంది పిల్లల్ని ఆరోగ్య పరీక్షలు చేసినది ఎంతమందిని ఆన్లైన్ చేశారనేది పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. జయశ్రీ కరిష్మా, పి. హెచ్.ఎన్. జానకి రామన్, హెల్త్ సూపర్వైజర్స్ ఎమ్మెస్ ప్రసాద్ పి.వి రత్నం, ఎం.ఎల్.హెచ్.పి. తేజస్విని, పాఠశాల సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశలు పాల్గొన్నారు.

# ఇంటి పన్ను వసూలు లక్ష్యలను చేరుకోవాలి





**చోడవరం, జనవరి 8, మేజర్‌న్యూస్:** ఈ ఆర్థిక సంవత్సరంలో చోడవరం పట్టణంలో ఇంటి పనులు వసూలు లక్ష్యలు చేరుకోవాలని ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఆదేశించారు. గురువారం పంచాయితీ సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో పట్టణంలో 68 లక్షల రూపాయలు వసూలు చేయాల్సి ఉండగా సిబ్బంది ఇంతవరకు 33 లక్షల రూపాయలు మాత్రమే వసూలు చేశారని తెలిపారు. ఏడాది మార్చిలోగా ఇంటి పన్ను లు లక్ష్యలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఆయన పట్టణంలో నిర్మతమవుతున్న అన్న క్యాంటీన్ పనులను పరిశీలించారు. సాధ్యమైనంత తొందరగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను కోరారు.

# పరవాడ ఐలా కమిషనర్ గా కే రాజశేఖర్



**పరవాడ, జనవరి 8, మేజర్‌న్యూస్:** గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న స్థానిక ఏపీఐఐసీ ఐలా కమిషనర్ గా కే రాజశేఖర్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం స్థానిక ఏపీఐఐసీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్థానిక ఐల కమిటీ సభ్యులతో సమావేశమై ఐల పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై సూచనలు సలహాలు స్వీకరించారు. రాజశేఖర్ ప్రస్తుతం అచ్యుతాపురం డిజెడ్ఏం గా వ్యవహరిస్తూన్నారు.దీంతో పాటు అదనపు బాధ్యతలు తో అనకాపల్లి, పరవాడ ఐల కమిషనర్ గా వ్యవహరించునున్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ కమిషన్ మెంబర్ ఆకస్మిక తనికి

**- తనిఖీలో బయటపడ్డ అక్రమాలు**





**అనంతగిరి, జనవరి 8, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం శివలింగపురం గిరిజన ఆశ్రమ ( బాలురు)పాఠశాలలో హాస్టల్ ను ఫుడ్ కమిషన్ మెంబరు జక్కంపూడి కృష్ణ కిరణ్ తనిఖీ చేయడం జరిగినది. తనిఖీలో హాస్టల్లో వార్డెన్ సక్రమంగా మెనూ ప్రకారంగా భోజనం పెట్టట్లేదని హాస్టల్ కూడా బయట వ్యక్తులు నడుపుతున్నారని వాళ్లకి ఇష్టానుసారంగా మెనూ అమలు చేస్తున్నారని. గుర్తించడం జరిగింది. అన్నం లో పురుగులు వస్తూన్నాయని కూరలు,గుడ్లు కుళ్ళినవి ఉడకకుండా పెడుతున్నారని . పాలుమార్లు.విద్యార్థులు హెడ్మాస్టర్ కి కంప్లైంట్ చేసిన పట్టించుకోవట్లేదని హాస్టల్లో కన్నా జైల్లో ఉండడం మంచిదని విద్యార్థులు ఫుడ్ కమిషన్ మేంబర్ తో చెప్పడం జరిగింది, తినే ఆహారంలో పురుగులు ఉన్నాయని మరియు నాణ్యత లేదని విద్యార్థులు చెప్పడంతో విషయం తెలుసుకున్న ఫుడ్ కమిషన్ మేంబర్ స్టోర్ రూమ్ ని తనిఖీ చేశారు స్టోర్ రూమ్ లో ఇండెంట్ ప్రకారం ఉండవలసిన బియ్యం బస్తాలు లేకపోవడంతో కాయగూరలు కూడా వాడిపోయి ఉండడంతో హెడ్మాస్టర్ మరియు వార్డెన్ కి ఆరా తీశారు వల్లలో స్పందన లేకపోవడంతో,సంబంధిత అధికారులు డిఎస్ఓ మరియు సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ జిసిసి గూడౌన్ ఇంచార్జ్ కు ఆరా తీశారు, ఇండెంట్ ప్రకారం ఇచ్చిన కూడా సారటేజ్ రావడంతో అక్రమాలు జరుగుతున్నాయని గుర్తించారు. అదే సమయంలో విద్యార్థిల యొక్క తల్లిదండ్రులు రావడంతో, ఫుడ్ కమీషన్ మెంబెర్ అయినా జక్కంపూడి కృష్ణ కిరణ్ తొ విద్యార్థుల యొక్క ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఫుడ్ కమిషన్ మేంబర్ కు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు మరియు ఏటిడబ్ల్యుఓ,సిడిపిఓ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారులు పాల్గొన్నారు..

# సజావుగా సాగిన మండల సర్వసభ్య సమావేశం




**విమాడుగుల, జనవరి 8, మేజర్ న్యూస్:** మండల సర్వసభ సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కొంకె అప్పారావు నేతృత్వంలో ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అధ్యక్షత వహించారు ఆయన ముందుగా సభకు విచ్చేసిన నాయకులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సభను ప్రారంభించారు ముందుగా వ్యవసాయ శాఖ తో ప్రారంభించి పలు శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిస్తూ లోటుపాట్లను సవరించి కోవాలని పలు సలహాలు సూచనలు అందజేశారు వెలుగు అధికారులు ప్రస్తావన వచ్చినప్పుడు పలువురు ప్రజాప్రతినిధులు ఒక్కసారిగా మూకుమ్మడిగా నిలబడి మూతపడిన మార్ట్ లెక్కలు తేల్చాలని వారు వాదించడం కొంత సమయం పట్టింది సదరు ఏ పీ వో సమాధానం ఇస్తూ ఈ నెల చివర్లోగా సంబంధిత అధికారులతో చర్చించి నివేదికను అందజేస్తానని సమాధానం ఇవ్వడంతో సమస్యలు సాధించారు అన్ని శాఖ అధికారులతో సమావేశంలో మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు జడ్పిటిసి కిమిడి రమణమ్మ తహసిల్దార్ కె రమాదేవి వైస్ ఎంపీపీ పొలిమేర విజయలక్ష్మ వైస్ ఎంపీపీ కొత్త పల్లి శ్రీనివాసరావు కోఆపరేటివ్స్ చైర్ పర్సన్స్ ఎంపీటీసీలు సర్పంచులు పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి సందర్భంగా కార్యక్రమాలు



**అనకాపల్లి ప్రతినిధి, జనవరి 08, మేజర్‌న్యూస్:** జనవరి 12 న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ యువజన ఉత్సవాన్ని ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యువజన సర్వీసులు శాఖ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం రమ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యనారాయణ రావు హాజరై వ్యాసరచన, పెయింటింగ్, వ్యక్తిగత ప్రసంగల పోటీలలో గెలిపొందిన విజేతలకు బహుమతులు అందించారు, మరియు రాష్ట్ర స్థాయి హై జంప్ పోటీలలో ప్రధమ బహుమతి పొందిన రోలుగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంత్సరం చదువుతున్న బి.జనని ని శాలువాతో సత్కరించి ప్రశంస పత్రం బహుకరించారు.ఈ సందర్భంగా డి అర్యో మాట్లాడుతూ వివేకానందుడు అందరికీ స్ఫూర్తిదాయకు డని మరియు వివేకం, విజ్ఞానం నిరంతర శ్రమతో విజయానికి బాటలు వెసుకోవాలని విద్యార్థులకు సూచన చేసారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఎం. వినోద్ బాబు విద్యార్థులను ఉద్దేశించి యువత అవకాశాలను అందిపుచ్చుకోవా లని సూచించారు. ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యువజన సర్వీసులు శాఖ ముఖ్యకార్య నిర్వహణ అధికారి ఎం.రమ్య మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉండాలని సమాజ నిర్మాణశీ మరియు పర్యావర్ణ పరిరక్షణ కొరకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వివిధ కళాశాల ఉపాధ్యాయులు, విధ్యార్థులు, తల్లితండ్రులు, సెట్విస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ స్టార్ట్ కిడ్స్ వీరే...




**నరసన్నపేట, జనవరి 8, మేజర్‌న్యూస్:** ఈదులవలస ఏపీ మోడల్ పాఠశాలలో స్టార్ కిడ్స్ గా ఎంపిక కాబడిన విద్యార్థులకు స్టార్ కిడ్ బాడ్జ ను ప్రిన్సిపల్ పైడి ప్రవీణ గురువారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల్లో పరిశుభ్రతను పెంచేందుకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ముస్తాబు" కార్యక్రమంలో భాగంగా డిసెంబర్ నెలలో శుభ్రత పాటించిన విద్యార్థులకు తరగతి వారీగా స్టార్ కిడ్స్ గా ఎంపిక చేశారు. తరగతి ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు బ్యాడ్జిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేవుడు తోడుండగా ఎవరు అనాధలు కారు



**ఆమదాలవలస, జనవరి 8, మేజర్‌న్యూస్:** దేవుడు అనేవాడు అందరికీ తోడు ఉండడంతో సమాజంలో ఎవరు అనాధలు కారని సత్యసాయి సేవా సంస్థల విద్యా జ్యోతి ఇంచార్జి ఎం.జనార్ధనరావు కన్వీనర్ సి.హెచ్.సూర్యారావు అన్నారు. సత్య సేవ సమితి ఆమదాలవలస జోన్ పరిధి వేనంపేట, అక్కులపేట సమితి ఆధ్వర్యంలో కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం వద్ద గురువారం పేద బాలికలకు సంక్రాంతి పండగ సందర్భం గా నూతన వస్త్రాలు కాస్మోటిక్స్ వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కన్వీనర్ ఎం.రవీంద్ర బాబు మాట్లాడుతూ.. జోన్ లో అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తున్న వేనమ్మ పేట సమితి సభ్యులను అభినందించారు. జిల్లా సత్య సాయి సేవా సంస్థల మెడికల్ ఇంచార్జి డా.పి. తాతయ్యలు పిల్లల లో నైతిక విలువలు ప్రాధాన్యత వివరించారు. ఈ సందర్భంగా సత్య సేవా సమితి వారిని పాఠశాల ప్రిన్సిపల్ పి. శిరీష 18 వేల రూపాయల వ్యయం తో 30 మంది పిల్లలుకు ఇతోధిక సేవలు అందించినందుకు సత్య సేవ సమితి వారిని అభినందించారు. ఈ కార్యక్రమం లో సమితి కో ఆర్డినేటర్ వెంకటరావు యూత్ ప్రతినిధులు జాడ నవీన్ దామోదర పట్నాయక్ కె. రాజు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్రాంతికి ప్రత్యేక బస్సులు

**శ్రీకాకుళం, జనవరి 8, మేజర్‌న్యూస్:** సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఏపీఎస్ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారి సి.హెచ్. అప్పలనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 9 నుంచి 12వ తేదీ వరకు విజయవాడ నుంచి శ్రీకాకుళం, టెక్కలి, పలాసలకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యంతో 25 ప్రత్యేక బస్సులను నడుపుతున్నామని, రైళ్లలో విశాఖ చేరుకునే వారి కోసం అక్కడి నుంచి జిల్లాలోని వివిధ ప్రాంతాలకు అదనపు సర్వీసులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ ప్రత్యేక బస్సుల్లో ఎటువంటి అదనపు చార్జీలు వసూలు చేయకుండా సాధారణ ధరలకే ప్రయాణించే అవకాశం కల్పించామని ఆయన స్పష్టం చేశారు. ప్రయాణికుల కోసం బస్టాండ్లలో 24 గంటల పారిశుద్ధ్యం, సురక్షిత తాగునీరు, తల్లుల కోసం ప్రత్యేక పాలిచ్చే గదులను ఏర్పాటు చేశామని, ఈ సౌకర్యాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి



**అరకులోయ, జనవరి 8, మేజర్‌న్యూస్:** భవిష్యత్తులో శారధ నికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం అన్నారు. శారద నికేతన్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ ఎక్సపోను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. అరకు లోయ మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న శరభ గుడ గ్రామ పరిధిలో గల శారద నికేతన్ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియంలో జరిగిన సైన్స్ ఎక్సపో కార్యక్రమంలో శారద ట్రస్ట్ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా స్కూల్ లో సైన్స్ ఎక్సపో ను ప్రారంభించి విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రాజెక్టు వర్క్ లను పర్యవేక్షించి అతి పిన్న వయస్సులో విద్యార్థులు తయారు చేసిన ఈ ప్రాజెక్టులు తిలకించిన ఆయన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూ విద్యార్థుల సైన్స్ ఎక్స్పో చాలా అద్భుతంగా నిర్వహించారన్నారు. విద్యార్థులు తయారుచేసిన ప్రతి ప్రదర్శనలు,సైంటిఫిక్ మెథడ్స్,పలు రకాల ప్రాజెక్టులు ప్రదర్శించిన విద్యార్థులను ఆయన కొనియాడారు. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని, సమాజానికి ఉపయోగపడే కొత్త విషయాలను తయారు చేయాలని ఆకాంక్షస్తూ విద్యార్థులను ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి మండలం జెడ్పిటిసి దీసరి. గంగరాజు,పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ పద్దతిలో నువ్వులు సాగు పై అవగాహన

## – గొట్టిపల్లి లో శాస్త్రవేత్తల శాస్త్రీయ సదస్సు







**కొత్తూరు, జనవరి 8, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం గొట్టిపల్లి లో నూనె గింజలు ఉత్పత్తి పై సర్పంచ్ అధ్యక్షతన శాస్త్రీయ పద్దతి లో శాస్త్రవేత్తల సమక్షంలో లో రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమసవేశానికి మండల పరిషత్ నేత దేశం నాయకులు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల్లో సేంద్రియ పద్ధతి లో వ్యవసాయం చేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. నువ్వులు పంట శాస్త్రీయ యాజమాన్య పద్దతి లో సాగుచేయడం, జీడీ, మామిడి గూర్చి పూవు, పిందెలు బాగా రావడానికి పాలు సూచనలు చేశారు. శాస్త్రవేత్త వెంకటరావు, అసిస్టెంట్ డైరక్టర్ రాజగోపాల్ వ్యవసాయాధికారి రేణుక ఏవో సుమంత్,రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమం లో నువ్వులు విత్తనాలు, కలుపు తీసే యంత్రాలు, స్ప్రే మిషన్లు తులసీ వర ప్రసాదరావు చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లు కోయిలాపు శ్రీనివాసరావు, సవర ఫాల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ కమిషన్ సభ్యుడికి మాజీ ఎమ్మెల్యే సత్కారం



**అరకులోయ, జనవరి 8, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కృష్ణ కిరణ్ ను మాజీ ఎమ్మెల్యే,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చెట్టి.పాల్గుణ మర్యాదపూర్వకంగా గురువారం కలిశారు.డుంబ్రిగుడ మండల కేంద్రంలో గురువారం పర్యటించిన ఆయనతో భేటీ అయి పుష్పగుచ్ఛం అందజేసి దుస్సాలువ కప్పి సత్కరించారు.ఈ సందర్భంగా గిరిజన ప్రాంతంలో సాధారణ ఆహార భద్రత,పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నాణ్యత, హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహార నాణ్యత సౌకర్యాలు తదితర ముఖ్య అంశాలపై చర్చించుకున్నారు. అంతకుముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కృష్ణకిరణ్ అరకులోయ మండలంలో పర్యటించి పలు తనిఖీలు నిర్వహించారు.సుంకరమెట్ట, ఎండపల్లివలస గిరిజన సహకార సంస్థ నిత్యవసర వస్తువుల విక్రయశాలలు, స్థానిక క్రీడా పాఠశాల, రవ్వలగూడ గిరిజన సంక్షమ శాఖ ఆశ్రమోన్నత బాలుర పాఠశాల, స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల,ఎండపల్లి వలస ఏపీ ఆర్ గురుకుల బాలికల పాఠశాలలను, పద్మాపురం అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.పాఠశాలలలో మధ్యాహ్న భోజనం పథకం అమలవుతున్న తీరుతన్నులను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. సన్మాన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు డుంబ్రిగుడ మండల సూపర్ ఎంపీపీ బాక. సింహాచలం,డుంబ్రిగుడ మండల వైస్ ఎంపీపీ శెట్టి.ఆనందరావు,గుంటసీమ, రంగేలిసింగ్ ఎంపీటీసీ కూడా. పాపారావు,డుంబ్రిగుడ మండల మాజీ జెడ్పిటిసి మండ్య గురు.శ్రీరాములు, బిగుంటగన్నెల గ్రామ పంచాయతీ నాయకుడు తడబారికి .త్రినాథ్,పోతంగి పంచాయతీ సూపర్ ఎంపీటీసి మండ్య గురు. సింహాద్రి, వైసిపి పార్టీ నాయకుడు దురియా. దాసుబాబు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాబీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా నాగమణి



**నక్కపల్లి, జనవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా బీజేపీ మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలుగా నక్కపల్లి మండలశీ డి.ఎల్.పురం గ్రామానికీగురువారం చెందిన ముద్దాల నాగమణి నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఓఎన్ మణి నియామక ఉత్తర్వులు అందజేశారు. నాయకులు షేక్ ఇబ్రహీం బాషా, బొడ్డేడ నాగేశ్వరరావు, ఘట్టం నానాజీ, సుబ్బారావు తదితరులు నాగమణిని అభినందించారు. నాగమణి మట్లాడుతూ పార్టీ ప్రతిష్ఠకు నా వంతు కృషి చేస్తానని తేలిపారు.

## జిందాల్ భూములను సాగుచేసిన రైతులు



**శృంగవరపుకోట, జనవరి 8, మేజర్‌న్యూస్:** జిందాల్ నిర్వాసిత రైతులు న్యాయస్థానం తీర్పుతో వారి భూములను గురువారం సాగు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జిందాల్ పరిశ్రమ ఏర్పాటు కాకపోవడం తో నాటి నుండి జిందాల్కు ఇచ్చిన పొలాల్లో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని జిందాల్ సంస్థకు భూములు కేటాయించినప్పటికీ, రైతులు మొదటి నుండి తమ పొలాల్లో సాగును ఎప్పుడూ ఆపలేదని. అయితే, గత జూన్ నెల నుండి పోలీసులు పొలాల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడం, ఆంక్షలు విధించడంతో సాగు చేయడం రైతులకు సవాలుగా మారిందని తమ సాగు హక్కును కాపాడాలని నిర్వాసితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, తీర్పు రైతులకు అనుకూలంగా వచ్చిందని. దీంతో పోలీసుల అడ్డంకులు తొలగిపోయాయని. ఇప్పుడు ఎటువంటి ఆందోళన లేకుండా పూర్తి స్వేచ్ఛతో, సంతోషంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో తమకు పూర్తి భరోసా లభించిందని రైతులు తెలిపారు.

## కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన గంటా



**ఆనందపురం, జనవరి 8, మేజర్‌న్యూస్:** భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆనందపురం కేజీబీవీ స్కూల్ ను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, భోజనం నాణ్యతను పరిశీలించారు. ఇదే రోజు విద్యార్థినులు ఫేర్ వెల్ ఏర్పాటు చేసుకోవడంతో తనిఖీల అనంతరం అందులో పాల్గొని బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థినులు భవిష్యత్ లక్ష్యలను నిర్దేశించుకుని వాటిని చేరుకోవడానికి కష్టపడి చదువుకోవాలని తెలిపారు. పుట్టిన ఊరికి.. తల్లిదండ్రులకు. చదువుకున్న విద్యా సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కేజీబీవీలో సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగమణి, ఎస్.ఎం.సి. చైర్మన్ కోరుకొండ శివాజీ, కూటమి ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాట్రాజు అప్పారావు, బి ఆర్.బి. నాయుడు, గండ్రెడ్డి సోమినాయుడు, లొడగల వెంకట్రావు, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రయల్ రన్ విజయవంతం పై లోకేష్ కు సునీల్ అభినందన



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** భోగాపురం ఎయిర్ పోర్టులో ట్రయల్ రన్ విజయవంతంగా నిర్వహించి చరిత్ర సృష్టించారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ను టిడిపి ఉత్తర భారత విభాగం అధ్యక్షులు సునీల్ బాలాసరియా అభినందించారు. రాష్ట్ర పురోగతికి భోగాపురం అంతర్జాతీయ విమానం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. షెడ్యూల్ ప్రకారం నిర్మాణం పూర్తి చేసి చరిత్ర సృష్టించాలని లోకేష్ ను కోరారు.

# యువత మంచి ప్రవర్తనతో ఎదగాలి



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 8, మేజర్‌న్యూస్:** యువత మంచి ప్రవర్తనతో ఉన్నతస్థానాలకు ఎదగాలని ముఖ్యంగా దుర్వసనాలకు దూరంగా ఉండాలని గీతం ప్రో-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న నేరాలకు కారణం యువత తప్పు మార్గంలో ప్రయాణించడం, దుర్వసనాలకు బానిస కావడం ప్రధాన అంశంగా ఉందన్నారు. యువత దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మంచి సాంకేతిక నిపుణులుగా, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో కేంద్ర సామాజిక న్యాయ సాధికారిక విభాగం డిప్యూటీ డైరక్టర్ డాక్టర్ ఎమ్.సునీల్ కుమార్, జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆర్.ప్రసాద్, నషాముక్త్ భారత్ అభియాన్ రాష్ట్ర నిపుణుడు డాక్టర్ కె.కె.ఎల్.ప్రసాద్, వి.ఎస్.ప్రకాశరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. యువత ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవరచుకుని, జీవితంలో ఎదగాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్‌లు, గీతం కేంపస్ లైఫ్ సహాయ డీన్ అరుణ్‌కార్తిక్, గీతం సెక్యూరిటి డైరక్టర్ కె.మధు, గీతం యాంటీ డ్రగ్స్ ఆఫీసర్ ఆర్.శివాజి, ఎన్‌సిసి కేడిట్స్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక ఉత్సవం యూతోరియా - 2కె 26



**విశాఖ ఎడ్యుకేషన్, జనవరి 8, మేజర్‌న్యూస్:** గొన్నా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ఉత్సవం యూతోరియా - 2కె 26 రెండు రోజుల సాంకేతిక, ఫిబ్రవరి 6,7 తేదీల్లో నిర్వహించనున్న జిఐఐటిఎస్ కార్యదర్శి జి. హేమచంద్ నాయుడు తెలిపారు. ఈసందర్భంగా యూతోరియా - 2కె26 గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రెండు రోజులు పాటు నిర్వహించే ఈ ఫెస్ట్ లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ట్రెజర్ హంట్, పోటీని ఇష్టపడ్డారు, షార్ట్ ఫిల్మ్, వ్యర్థాల నుండి ఉత్తమమైనది, ఫ్లాష్ మాబ్, స్టాండప్ కామెడీ, సాంప్రదాయ ర్యాంప్ వాక్, గేమింగ్ జోన్, ఉచిత ఫైర్ బిజిఎంఐ లు ఉంటాయన్నారు. సాంకేతిక సంఘటనలు ప్రాజెక్ట్ ఎక్స్పో, పోస్టర్ ప్రదర్శన, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్, స్టార్టప్ ఐడియాలు, ఆటో క్యాడ్, వర్క్షాప్, సాంకేతిక క్విజ్, క్రీడలు క్రికెట్, వాలీబాల్, చదరంగం, బ్యాడ్మింటన్, త్రోబాల్, క్యారమ్ పోటీలు ఉంటాయన్నారు. యువతలో సాంకేతిక నైపుణ్యం తోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగా మన దేశ సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా ఈ ఫెస్ట్ కీలకంగా విద్యార్థులకు అందుబాటులో తెచ్చామన్నారు. ప్రతి ఏడాది యువతలో అనందోత్సాహాల పండుగ నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ కళాశాలల విద్యార్థులు తమ ఎంట్రీలు పంపించుకునేందుకు గోడపత్రికలో సమాచారం ఉంచామన్నారు. ఈ ఫెస్ట్ లో చీఫ్ పాట్రన్ గా జి. పూజిత హనీషా జిఐ ఐ టిఎస్ చైర్ పర్సన్ ట్రెజరర్ జిఐఐ టిఎస్ జి. పూర్ణ, ప్రిన్సిపల్ జిఐ ఐ టిఎస్ డాక్టర్ పి. ఎస్.ఎన్ మూర్తి, వ్యవహరిస్తారని, అలాగే కన్వీనర్ సిఎస్ఈ విభాగం నుంచి ఎస్. లక్ష్మణరావు, కో కన్వీనర్గా వై. సురేష్ హెచ్ఓడీ ఎంఈహెచ్ విభాగం, బి. విజయలక్ష్మి హెడ్ ఈసి విభాగం, విద్యార్థి సమన్వయ కర్తలు కె. మహేష్ టి. విజయ్. జి. జశ్వంత్ కె. రాజు, గణేష్ లను 9692351618, 8885906115 ను సంప్రదించవచ్చన్నారు.

# ఏయూ అథ్లెటిక్స్ పురుషులు, మహిళల జట్టు ఎంపిక



**విశాఖఎడ్యుకేషన్, జనవరి 8, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం పురుషులు, మహిళలు, అథ్లెటిక్స్ యూనివర్సిటి జట్టు ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా ఏయూ పురుషులు, మహిళల జట్టు అథ్లెటిక్స్ క్రీడాకారులను ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యూకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అభినందించారు. ఈసందర్భంగా తెలియజేస్తూ అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటి అథ్లెటిక్స్ మీట్ ఈ నెల జనవరి 12 నుంచి 16 వరకు మంగళూరులోని మూడభిద్రిలోని అల్వాస్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ రాజీవ్ గాంధీ హెల్త్ యూనివర్శిటి సంయుక్తంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి తెలియజేస్తూ యూనివర్సిటీ జట్టు కు సిహెచ్ సురేష్, డి బాలు, కె. కౌశిక్, ఎం. హరీష్, ఎండి ఎస్ యు. ఐ.అక్రమ్, షి. ఉదయ్ కుమార్, పి. పావన్ కుమార్, ఎంఎన్ సాయి వర్ష, పి. త్రీసమ్మ ఎంపికయినట్లు తెలిపారు. సెంట్ జోషప్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ జట్టు కోచ్ కమ్ మేనేజర్ గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉదారత చాటుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి..

### వైసీపీ కార్యాలయ హౌస్ కీపింగ్ సిబ్బందికి రూ. 11వేలు ఆర్థిక సాయం



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా వైసీపీ పార్టీ కార్యాలయ హౌస్ కీపింగ్ సిబ్బందికి పండుగ ఖర్చులకు గానూ 11,000 /- లు అందజేసి మాజీ ఎమ్మెల్యే, దక్షణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తన ఉదారత మరోసారి చాటుకున్నారు. దక్షణ పార్టీ కార్యాలయంలో గురువారం ఉదయం జిల్లా పార్టీ కార్యాలయంలో పనిచేస్తున్న కుమార్, స్వర్ణలత లకు సొంత నిధులతో సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి మాట్లాడుతూ తెలుగు రాష్ట్ర ప్రజలు పెద్ద పండగ అయినా సంక్రాంతి అందరి ఇంట వెలుగులు నింపాలని ఆకాంక్షంచారు. పార్టీ కార్యాలయంలో వైసిపి కుటుంబంలో భాగస్వాములైన హౌస్ కీపింగ్ సిబ్బంది అందిస్తున్న సేవలు కూడా ఎంతో కీలకమన్నారు. పార్టీ శ్రేణులకు, కార్యాలయానికి అవసరమైన వసతులు కల్పిస్తూ శుభ్రం చేసే కార్మికులు మంచి చెడ్డలు చూడటం తమ బాధ్యత అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కేకే రాజు అధ్యక్షతన విశాఖలో సంక్రాంతి సంబరాలు ప్రతి వైసిపి కుటుంబ సభ్యుడుతో పాటు మనకోసం పనిచేసే సిబ్బంది కూడా సంతోషంగా ఆనందంగా జరుపుకోవాలన్నదే తమ ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లండ రమణ, అరుగుల రాజు చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# జాతర శిల్పారామంలో అఖిల భారత చేనేత మేళా ప్రారంభించిన గంటా



**మధురవాడ, జనవరి 08, మేజర్‌న్యూస్:** మధురవాడ జాతర శిల్పారామంలో ఆంధ్రప్రదేశ్ శిల్పారామం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అఖిల భారత చేనేత వస్త్ర ప్రదర్శన-2026 గురువారం సాయంత్రం ఘనంగా ప్రారంభించారు. భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు ముందుగా రిబ్బన్ కత్తిరించి, జ్యోతి ప్రజ్వలన చేసి మేళాను ప్రారంభించారు. క్రాఫ్ట్ మేళా ప్రారంభించిన అనంతరం మేళా ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ చేనేత కళాకారులకు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా తమ ఉత్పత్తులను విక్రయించుకునే అవకాశం కల్పించడమే ఈ మేళా ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ క్రాఫ్ట్ బజార్ 8 నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఉదయం 11:00 నుండి రాత్రి 9:00 వరకు అందుబాటులో ఉంటారని అన్నారు. భారత ప్రభుత్వం చేనేత అభివృద్ధి కమీషనర్ సౌజన్యంతో దేశంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చి చేనేత వస్త్రాలు విక్రయించుకునే అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేతివృత్తుల వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన కళాకారులతో సుమారు 100 స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శిల్పారామం పరిపాలన అధికారి రమేష్ రెడ్డి, 6వ అధ్యక్షులు గరే గురునాథ్, కార్పొరేటర్ నొడగల అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్లు దాసరి శ్రీనివాస్, నాగోతి సూర్యప్రకాష్, కానూరి అచ్యుతరావు, నమ్మి రమణ, మన్యాల సోంబాబు, ప్రమీల రాణి, షేక్ జహనారా, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో పాఠశాలల అక్రమ అడ్మిషన్స్‌పై ఏఐఎస్ఎఫ్ ఆందోళన




**విశాఖ సిటీ, జనవరి 08, మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ రోజు జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్ గారికి వినతిపత్రం సమర్పించబడింది. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు, జిల్లా అధ్యక్షులు పి. శేఖర్, నాయకులు గణేష్, నూతన్, జయరామ్ పాల్గొన్నారు. విశాఖపట్నం పరిధిలోని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు 2026-27 విద్యా సంవత్సరానికి ప్రభుత్వం అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభక ముందే విద్యార్థులను కాంక్షత్మకంగా అడ్మిషన్స్ తీసుకుంటున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు పేర్కొన్నారు. పాఠశాలలు హోర్డింగ్లు, మెరిట్ పరీక్షలు, స్థానిక మాధ్యమాల ద్వారా తల్లిదండ్రులను మభ్యపెట్టి అధిక ఫీజుల అడ్మిషన్స్ చేస్తున్నారు. ఇది పూర్తిగా విద్యాశాఖ నిబంధనలకు విరుద్ధమని, ఇలాంటి పాఠశాల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అలాగే, ఫౌండేషన్ మరియు ఒలింపియాడ్ కోర్సుల పేర్లలో రాత్రి 7 వరకు పాఠశాలల్లో విద్యార్థులను ఉంచి శారీరక వ్యాయామం లేకుండా ఒత్తిడికి గురి చేస్తున్నారని, అనుమతులు లేకుండా కమర్షియల్ భవనాల్లో తరగతులు మరియు హాస్టల్స్ నిర్వహిస్తున్నారని ఏఐఎస్ఎఫ్ తెలిపింది. ఈ సమస్యపై జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎన్. ప్రేమ్ కుమార్ స్పందిస్తూ, అన్ని పాఠశాలలకు నిబంధనలు పాటించమని ఆదేశాలు జారీ చేస్తామని, లాక్కుపడిన పాఠశాలలపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఏఐఎస్ఎఫ్, చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు సిద్ధమవుతామని ప్రకటించింది.

# హత్య కేసులో పురోగతి సాధించాం

**• ప్రియుడు మోజు లో భర్త ను కడతేర్చిన భార్య రమ్య • మిస్సింగ్ కేసును హత్య కేసుగా మార్చి అందరికి అరదండలు వేశాము**

## - నార్త్ ఏసీపీ అప్పలరాజు



**మధురవాడ, జనవరి 8, మేజర్‌న్యూస్:** మధురవాడ పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రియుడు మోజులో భర్త ను హత్య చేసిన భార్య ఘటన జిల్లా లో కలకలం రేపుతుంది. పోలీసుల ధర్యాప్తులో హత్య కేసుగా తేల్చారు.నార్త్ ఏసీపీ అప్పలరాజు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. మృతుడు భార్యే ప్రియుడు మోజులో పడి హత్య చేయించినట్లు ఏసీపీ తెలిపారు. నెల రోజుల క్రితం మిస్సింగ్ కేసుగా నమోదై ఎన్నో మలుపులు తిరిగిన మర్డర్ కేసుగా మారిందన్నారు. గత నెల డిసెంబర్ 9వ తేదీన కనిపించకుండా పోయిన మధురవాడ బక్కన్నపాలెంకు చెందిన అల్లాడ నాగరాజు శవమై తేలాడు.డిసెంబర్ 9న తన భర్త కనిపించడం లేదని పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది భార్య రమ్య.. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు.ఇక, నెల రోజుల తర్వాత మిస్సింగ్ అయినా నాగరాజు మృతదేహం లభ్యం అయ్యింది. తిమ్మాపురం రోడ్డు వద్ద కుళ్లిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించము కేసు దర్యాప్తులో భాగంగా మొదటి నుండి మేము భార్య రమ్య పాత్రపై అనుమానం వ్యక్తం చేసి తమదైనా శైలిలో విచారించగా అసలు గుట్టు బయట పడింది. గత కొన్ని రోజుల నుంచి వసంత రావుతో అక్రమ సంబంధం పెట్టుకుని భర్తను అడ్డు తొలగించాలనుకుంది. ఇక, ప్రియుడు వసంత రావుతో పాటు అతడి స్నేహితులు బాలకృష్ణ, పండులా సాయంతో నాగరాజును హత్య చేయించింది. మళ్లీ ఏమి ఎరుగనట్టు పోలీసులకు తన భర్త కనిపించడ లేదని ఫిర్యాదు చేసింది. దీంతో మృతుడు భార్య ఆమె ప్రియుడితో పాటు మిగతా ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించడం తో అసలు డొంక కదిలింది. 50 వేలు సఫారీ ఇచ్చి హత్య చేసినట్లు చెప్పారు. వీరి పై బిఎన్ఎస్ చట్టాలు పై కేసు నమోదు చేసి నలుగురు ముద్దాయి లను డిమాండ్ కి తరలించం.. కేసులో పురోగతి సాధించిన పీఎంపాలెం సీఐ బాలక్రిష్ణ, ఎస్సై రాము సిబ్బంది కి సీపీ అభినందనలు తెలిపినట్లు నార్త్ ఏసీపీ అప్పలరాజు తెలిపారు.



# పారిశుద్ధ్యం కార్మికురాలితో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం పై పుస్తక ఆవిష్కరణ



**విశాఖపట్నం, జనవరి 8, మేజర్‌న్యూస్:** భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము జీవితం ఆధారంగా రచించిన పుస్తకాన్ని ఆంధ్రా విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ప్రాంగణంలో రోడ్లు శుభ్రం చేసే మహిళా పారిశుద్ధ్య కార్మికురాలు లక్ష్మమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించడం విశేషంగా నిలిచింది. ఈ అరుదైన, అర్థవంతమైన కార్యక్రమం సామాజిక సమానత్వం, శ్రమ గౌరవం, సమావేశతకు ప్రతీకగా మారింది. అగ్ని సరస్సులో వికసించిన కమలం ద్రౌపది ముర్ము అనే శీర్షికతో ఈ పుస్తకాన్ని విశ్వహిందీ పరిషత్ అధ్యక్షులు, మాజీ ఎంపీ, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్ రచించారు.కష్టసాధ్య పరిస్థితుల నుంచి దేశ అత్యున్నత రాజ్యాంగ పదవిని అధిరోహించిన ద్రౌపది ముర్ము జీవన ప్రయాణాన్ని ఈ శీర్షిక రూపకాత్మకంగా ప్రతిబింబిస్తుంది. పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం ఆంధ్రా విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉదయం వేళ ఒక చెట్టు కింద నిర్వహించబడటం విశేషం. సంప్రదాయాలకు భిన్నంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికురాలితో పుస్తకాన్ని ఆవిష్కరింపజేయడం ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరి శ్రమకు గౌరవం ఇవ్వాలన్న సందేశాన్ని రచయిత స్పష్టంగా చాటారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ లక్ష్మి ప్రసాద్ మాట్లాడుతూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జీవితం మహిళలకు, గిరిజనులకు, అణగారిన వర్గాలకు గొప్ప ప్రేరణ అని అన్నారు. పారిశుద్ధ్య కార్మికురాలిని పుస్తక ఆవిష్కరణకు ఆహ్వానించడం ఉద్దేశపూర్వక నిర్ణయమని, అది ద్రౌపది ముర్ము ప్రతినిధ్యం వహించే వినయం, పట్టుదల, శ్రమ పట్ల గౌరవం వంటి విలువలకు అద్దం పడుతుందని తెలిపారు. "అత్యంత కఠిన పరిస్థితుల నుంచే మహోన్నతమైన వ్యక్తిత్వాలు రూపుదిద్దుకుంటాయి. ద్రౌపది ముర్ము జీవితం కేవలం రాజకీయ ప్రయాణం కాదు,అది మానవీయ విలువల ప్రతిరూపం,అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పుస్తకాన్ని వేములపల్లి విద్యాసాగర్‌కు అందజేశారు.కార్యక్రమానికి హాజరైన వారు ఇది హృదయాన్ని తాకే, ఆలోచింపజేసే వేడుకగా అభివర్ణించారు. సాదాసీదా విధానంలో నిర్వహించిన ఈ పుస్తక ఆవిష్కరణ, నిజమైన ప్రజాస్వామ్యం అనేది సాధారణ కార్మికుల గౌరవాన్ని గుర్తించడంలోనే ప్రారంభమవుతుందన్న బలమైన సామాజిక సందేశాన్ని అందించిందని వారు వ్యాఖ్యానించారు.

# సాయిబాబా వారి నిత్య అన్న ప్రసాదం



**అక్కయ్యపాలెం, జనవరి 8, మేజర్‌న్యూస్:** రైల్వే న్యూకాలనీ, లో శ్రీ షిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో గురువారం భక్తిశ్రద్ధలతో అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. గురువారం నాడు 78వ రోజుగా మాల ధరించిన 27 మంది స్వాములకు శ్రీ సాయిబాబా వారి అన్న ప్రసాదం (బిక్ష) సమర్పించారు. అలాగే అదే రోజున మొత్తం 405 మందికి శ్రీ సాయిబాబా వారి నిత్య అన్న ప్రసాదం అందజేశారు. ఈ అన్నదాన కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోందని మందిర నిర్వాహకులు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.